ఓం

శ్రీః

# భాస్కరశతకమ్

( తెలుగు మూలము :: మారద వెంకయ్య )

అస్మాకం పిత్రోః

కథాశేషయోః జోగాంబాసుబ్బరాయయోః

స్మృత్యర్థమితి

గ్రంథో ఽయం సమర్పితః.

శా.శ. శోభకృత్, ఆశ్వయుజ, బహుళ తృతీయా.

31-10-2023


అనువాదకః

మార్కండేయప్రసాదః

( ఆంధ్రరైల్వే విశ్రాంతాధికారీ)

101, ప్రైమ్ ఎంక్లేవ్,

ఆలకాపురీ -భాగ్యనగరమ్ - 500035

చరవాణీ :: 9440260163


మార్కండేయ ప్రసాద్ - 2023

ఓం

శ్రీః

# భాస్కరశతకమ్

( తెలుగు మూలము :: మారద వెంకయ్య )

మా తల్లిదండ్రులు,

కీర్తిశేషులైన జోగమ్మ, సుబ్బారావువారలకు

స్మృత్యర్థంగా

ఈ గ్రంథం సమర్పితం.

శా.శ. శోభకృత్, ఆశ్వయుజ, బహుళ తృతీయ.

31-10-2023


అనువాదకుడు

మార్కండేయప్రసాద్

( ఆంధ్ర బ్యాంక్ విశ్రాంతాధికారి)

101, ప్రైమ్ ఎంక్లేవ్,

ఆలకాపురి -భాగ్యనగరం - 500035

చరవాణీ :: 9440260163


మార్కండేయ ప్రసాద్ - 2023

## విజ్ఞాపనమ్

ఆంధ్రభాషాయాం బహుభిః కవిభిః రచితాని కావ్యాని శతకసంజ్ఞయా విద్యంతే ఇతి సర్వేషాం విదితమేవ. తేషు శతకేషు ప్రాధాన్యేన ప్రసిద్ధేషు ఇదం భాస్కరశతకం ఏకతమమితి చ తావదేవ విదితం.

అస్య శతకస్య కవిః మారద వెంకయ్యనామా ఇతి పూర్వోక్తిః.నతు అస్మిన్ కావ్యే తథా లిఖితం న దృశ్యతే.

ఆంధ్రశతకసామాన్యలక్షణతయా అస్మిన్ శతకే పద్యాని చ మకుటశబ్దేన అంకితాని సంతి. 'భాస్కరా!' ఇతి సంబోధనపదం అత్ర మకుటం. 'భాస్కర!' ఇతి సంస్కృతభాషాయాం భవతి. అయం భాస్కరశబ్దః సూర్యదేవబోధకో నాస్తి ఇతి చ, కవే ర్గురో ర్నామ్నః సూచకో భవితు మర్హతీతి ద్విత్రైః గ్రంథస్థై రాధారై రహం భావయామి. 'మద్గురుమూర్తి భాస్కరా!' ఇత్యాదినా.

దాశరథిశతకం, కాళహస్తీశ్వరశతకం, ఇత్యాదిశతకానాం వా అన్యశతకానాం వా అపేక్షయా, అస్మిన్ శతకే తు భాషా న తావత్ ప్రౌఢా. వక్తవ్యం చేత్, కించిదవరా ఏవ. యద్యపి, అస్య ప్రాచుర్యం సర్వవిదితం. ఇదం శతకం ఆంధ్రదేశే తావదాబాల ప్రసిద్ధం నామ, అస్మిన్ కానిచిదపి పద్యాని బహూనాం జనానాం, విద్యావతాం చ అవిద్యావతాం చ, కంఠపాఠప్రాయాని సంతి. అచిరపూర్వపర్యంతం ఇమాని పద్యాని పాఠశాలాసు విద్యార్థినాం పాఠ్యాని అభవన్నేవ. నీతిబోధనప్రధానమిదం శతకమ్. సర్వేషు చ పద్యేషు చ పూర్వార్ధే ఉక్తస్య విషయస్య ఉత్తరార్ధే ఏకం దృష్టాంతం వా సమర్థనం వా విద్యతే. ఇదమేవ అస్య శతకస్య ప్రసిద్ధతాయాః ముఖ్యం కారణం. (ఏతాని దృష్టాంతాని అసంగతాని ఇతి కశ్చన కవిః ఇమాని పద్యాని సంస్కృత్య రచితవానితి కుత్రచిదహం అపఠమ్.)

వేమనపద్యానాం అనువాదస్య పశ్చాత్, అహం ఇమాని భాస్కరశతకకావ్య పద్యాని అనువక్తుం ఉత్సుకో ఽభవమ్. యద్యపి, కార్యాంతరావరోధాత్ మ కృతవాన్. అధునా లబ్ధావకాశో భూత్వా అనువాదం అకరవమ్. మూలగ్రంథ విషయం న త్యజన్, క్వచిత్ కించిత్ విస్తారయన్, యథాశక్తి అనువాదం నిరవహమ్.

స్త్రియం ప్రతి వా, కులాని ప్రతి వా ఉక్తాని విషయాని కవేర్వా తస్య కాలస్య సమాజస్య వా దృష్ట్యా ఏవ ఇతి అవగంతవ్యం.

గుణదోషవిజ్ఞాః ఆంధ్రవిద్వజ్జనాః అముం గ్రంథం ఆద్రియంతే ఇతి మమ విశ్వాసః.

**మార్కణ్డేయ ప్రసాదః.** **భాగ్యనగర్యాం,**

**శోభకృత్-ఆశ్వయుజ-బహుళతృతీయాయాం. 31.10.2023.**

# మనవి

ఆంధ్రభాషలో శతకాలు అనే పేరుతో పెక్కురు కవులు పెక్కు కావ్యాలను వ్రాసిన సంగతి అందరకూ తెలిసిన విషయమే. అలాంటి శతకగ్రంథాలలో ప్రసిద్ధమైనవాటిలో ఈ భాస్కరశతకం ఒకటని కూడ తెలిసినదే. ఈ శతకాన్ని మారద వెంకయ్య అనే ఆయన వ్రాసాడని పెద్దల మాట. అలా ఈ పుస్తకంలో మాత్రం కవి ఎక్కడా చెప్పలేదు.

తెలుగు శతకాలకు ఉండే సామాన్యలక్షణాన్నిబట్టి ఈ శతకంలో కూడ అన్ని పద్యాల చివర ' భాస్కరా!' అనే సంబోధనపదం మకుటంగా ఉంటుంది.అది సంస్కృతంలోనికి వచ్చినప్పుడు 'భాస్కర!' అని ఔతుంది. ఈ భాస్కరా అన్న మాట సూర్యదేవునికి సంబంధించినది కాదని, ఈ కవియొక్క గురువు పేరును సూచిస్తుంది అని, పుస్తకంలోని ఒకటి రెండు ఆధారాలనుబట్టి నేను అనుకొన్నాను. 'మద్గురుమూర్తి భాస్కరా!' ఇత్యాది పదాలవలన.

దాశరథిశతకం, కాళహస్తీశ్వరశతకం, ఇత్యాదిశతకాలనుబట్టి గాని, ఇతరశతకాలనుబట్టిగాని చూచినప్పుడు, ఈ శతకంలోని భాష ఏమంత ప్రౌఢంగా కనరాదు. చెప్పాలంటే, కొంచెం తక్కువ మట్టానికి ఉంటుందనే అనాలి. ఐనా, ఈ శతకానికి ఎంతో ప్రాచుర్యం ఉంది. ఈ శతకం ఎంత ఆబాలప్రసిద్ధమంటే, దీనిలోని పద్యాలు కొన్నైనా నోటికి వచ్చినవాళ్ళు , చదువుకొనినవారిలోను చదువుకొనని వారిలోను కూడ,ఎందరో ఉన్నారు.

**మార్కండేయ ప్రసాద్ - 2023**

కొద్దికాలం క్రిందటివరకు కూడ,ఈ భాస్కర శతకంలోని పద్యాలు పాఠశాలలో కొన్ని తరగతుల విద్యార్థులకు పాఠాలుగా ఉండినవే. ఈ శతకం నీతిబోధనప్రధానం. దాదాపు దీనిలోని అన్ని పద్యాలలోను, ముందు ఒక విషయం చెప్పి, తరువాత దానికి ఒక దృష్టాంతమో సమర్థనమో చెప్పాడు కవి. ఈ శతకానికి వచ్చిన ఆదరణకు ఈ విషయవిశేషం ప్రధానకారణం అని చెప్పవచ్చు.(ఈ దృష్టాంతాలు అసంగతంగా ఉన్నాయని, ఒక కవి ఈ పద్యాలను సరిచేసి వ్రాసాడని నేను ఎక్కడో చదివాను.)

వేమనపద్యాలను అనువదించిన తరువాత ఈ శతకపద్యాలను అనువదించుదామని ఉత్సాహపడ్డానుగాని, వేరు పనులవలన ఆది అప్పుడు కుదరలేదు. ఇప్పుడు కొంత అవకాశం కలిగి, అనువాదాన్ని ముగించాను. మూలగ్రంథవిషయం వదలకుండ, అక్కడక్కడ కొంచెం విశదీకరిస్తూ, చేతనైనంతలో ఈ అనువాదాన్ని చేసాను.

స్త్రీలనుగురించిగాని కులాలలుగురించిగాని చెప్పిన మాటలు కవి దృష్టితోగాని అతడి నాటి సమాజం దృష్టితోగాని అని గమనించాలి.

గుణదోషవిదులైన ఆంధ్రవిద్వజ్జనులు ఈ గ్రంథాన్ని ఆదరిస్తారని నా నమ్మిక.

**మార్కణ్డేయ ప్రసాద్.** **భాగ్యనగరము.**

**శోభకృత్-ఆశ్వయుజ-బహుళ తృతీయ. 31.10.2023.**

## శ్రీః

## భాస్కరశతకమ్

1. శ్రీ గల భాగ్యశాలి కడఁ జేరగ వత్తురు తారు దారె దూ
రాగమనప్రయాసమున కాదట నోర్చియు నైన నిల్వ ను
ద్యోగము చేసి, రత్ననిలయుండని కాదె సమస్తవాహినుల్
సాగరుఁ జేరుటెల్ల మునిసన్నుత మద్గురుమూర్తి భాస్కరా!

శా: శ్రీమంతం గుణినం జనాః సుమనసం సంసేవితుం దూరతోఽ
ప్యాయాంతి స్వయమేవ , సోఢబహుదూరాయానగాఢశ్రమాః ,
తీర్త్వాఽనల్పపథం చిరాయ సరితో రత్నాకరత్వా న్నకిం
పాథోధిం స్వయమేవ యాంతి సుమతే! హే మద్గురో! భాస్కర!

టీక:

భాస్కర! = భాస్కరా! ( ఈ మాటను ప్రతి పద్యం టీకకు ముందు చేర్చుకోవాలి.)

శ్రీమంతం, గుణినం, సు-మనసం, సంసేవితుం = సంపన్నుడు, గుణశాలి, మంచి మనసుగలవాడు, ఐన వాడిని సేవించటానికి,

దూరతః, అపి, సోఢ-బహు-దూర-ఆయాన-గాఢ-శ్రమాః = ఎంతో దూరంనుండి రావటం అనే పెను వేసటను సైచి ( = సైచబడిన వేసట గలవారు) ,

సుమనాః అనే మాటకు దేవత అనే అర్థంకూడ ఉంది, అది వేరు.

జనాః, స్వయం, ఏవ, ఆయాంతి = జనం తమకు తామే వస్తారు.

సరితః, స్వయం, ఏవ, న-అల్ప-పథం,తీర్త్వా= నదులు, తమకుతామే, పొడవైన మార్గాన్ని కడచి,

చిరాయ, పాథోధిం, యాంతి = ఎప్పటికో సముద్రాన్ని చేరుతాయి.

రత్నాకరత్వాత్, నను! = (అవి అలా వచ్చి సముద్రుడిని చేరేది,) సముద్రుడికి ఉన్న రత్నాకరత్వంవలన  కాదా!

ఈ శతకం అంతట, ఇలాగే ముందు ఒక విషయాన్ని చెప్పి, దానికి సమర్థనగా మరొక విషయాన్ని చెపుతాడు కవి. అలా చెప్పిన విషయాలలో ఒకటి సామాన్యము మరొకటి విశేషము ఐతే, అది అర్థాంతరన్యాసం అనే అలంకారం ఔతుంది. రెండూ సామాన్యాలుగాని, రెండూ విశేషాలుగాని ఐతే, దృష్టాంతం అనే అలంకారం ఔతుంది. ఈ శతకానికి వన్నె వాసి తెచ్చినది ఈ దృష్టాంతవిషయమే.)

2. అంగన నమ్మరాదు, తన యంకెకు రాని మహాబలాఢ్యు వే
భంగుల మాయలొడ్డి చెరుపం దలపెట్టు, వివేకి యైన సా
రంగధరుస్ బదంబులు గరంబులు గోయగ<sup></sup> జేసెఁ దొల్లి చి
త్రాంగి యనేకముల్ నుడువరాని కుయుక్తులు పన్ని భాస్కరా!

శా: స్త్రీణాం విశ్వసనీయతా న;  పురుషం స్వేచ్ఛాప్రతీపం, మహా
సత్త్వం చ క్షపయం త్యనేకకుటిలోపాయైః  స్త్రియో నిర్దయాః
చిత్రాంగీ స్మరమోహితా కరపదచ్ఛేదం కుయుక్త్యా వ్యధాత్

సా సారంగధరస్య నిర్మలహృదః క్రుద్ధా నకిం భాస్కర!

టీక:

స్త్రీణాం, విశ్వసనీయతా, న = స్త్రీలకు నమ్మదగ్గతనం లేదు ( = నమ్మ గూడదు)

స్త్రియః,నిర్దయాః = స్త్రీలు, దయమాలి(నవాళ్ళె),

స్వ-ఇచ్ఛా-ప్రతీపం,పురుషం, మహా-సత్త్వం,చ = తమ కోరికలకు అనుకూలించని పురుషుడిని, ఎంత గొప్పవాడినైనా, మంచివాడినైనా సరే,

న-ఏక-కుటిల-ఉపాయైః,క్షపయంతి = పెక్కు దొంగ పన్నాగాలతో నాశనం చేస్తారు.

స్మర-మోహితా, క్రుద్ధా, సా , చిత్రాంగీ, కు-యుక్త్యా = కామంతో భ్రమించి, కోపగించిన ఆ చిత్రాంగి అనే ఆమె, దొంగ పన్నుగడతో,

నిర్మల-హృదః, సారంగధరస్య, కర-పద-చ్ఛేదం,వ్యధాత్ = నిర్మలమనస్కుడైన సారంగధరుడికి, కాళ్ళు చేతులను నరకించింది.( =నరకటాన్ని కలిగించింది.)

ఈ చిత్రాంగీసారంగధరుల కథ ఒక పుక్కిటి పురాణం. దేనినో తెచ్చి దేనికో కలిపి ఇంకేమో కల్పించుకొనే పాతకాలపు అమాయికులు (లేదా,మాయికులో), ఈ పిచ్చి కథను రాజరాజనరేంద్రుడికి అంటగట్టారు. ఈ కథను పట్టుకొని పట్టున్న నాటకాలు వ్రాసిన మహానుభావులు , నిజంగానే మహానుభావులు, ఉన్నారు.

3. అక్కరపాటు వచ్చు సమయంబునఁ జుట్టము లొక్కరొక్కరిస్
మక్కువ నుద్ధరించుటలు మైత్రికిఁ జూడగ యుక్తమే సుమీ,
యొక్కట నీటిలో మెరక, నోడల బండ్లును బండ్ల నోడలుస్

దక్కన వచ్చుచుండుట నిదానముగాదె తలంప భాస్కరా!

శా: సాహాయ్యావసరే పరస్పరకృతాలంబా జనా బాంధవాః
అన్యోన్యం చ సముద్ధరంతి జగతి స్నేహోచితై ర్వర్తనైః,
నౌకానాం ఖలు వాహనాని శకటాన్యేవ స్థలే, కించ, తా-
న్యుహ్యంతే శకటాని కిం న సలిలే నౌభిః స్వయం భాస్కర!

టీక:

జగతి, బాంధవాః, జనాః, సాహాయ్య-అవసరే = లోకంలో,బంధువులైన వాళ్ళు,
సాయం  కావలసినప్పుడు,

స్నేహ-ఉచితైః, వర్తనైః, పరస్పర-కృత-ఆలంబాః = ప్రేమలకు తగ్గ నడవడులతో,
ఒకరికి ఒకరు ఊతను ఇచ్చుకొని,

అన్యోన్యం,చ,సముద్ధరంతి = ఒకరిని మరొకరు పైకి తెచ్చుకొంటారు.

స్థలే, నౌకానాం, వాహనాని, శకటాని, ఏవ, ఖలు = నేలమీద, నావలకు
వాహనాలు బండ్లే కదా!

కించ = మరియు,

సలిలే, తాని,శకటాని, స్వయం,నౌకాభిః, ఉహ్యంతే,కిం న! = నీటిలో, ఆ బండ్లు,
సాక్షాత్తూ ఆ నౌకలచేతనే మోయబడుతాయి గదా!

4. అడిగినయట్టి యాచకుల యాశలెరుంగక లోభవర్తియై
కడపిన, ధర్మదేవత యొకానొకయప్పుడు నీదు వాని కె

యొ్యడల, యదెట్లు,పాలు తమకిచ్చునె యెచ్చటనైన  లేగలస్
గుడువగ నీనిచోˆ గెరలి గోవులు దన్నునుగాక భాస్కరా!

శా: వ్యర్థాశాస్ ధనవాస్ విసర్జయతి చే దర్థా నదత్వా ఽర్థినో,
ధర్మ స్తస్య కదాపి కించిదపివా దిత్సుర్న లుబ్ధాత్మనః
గోవత్సాస్ న పయో గవాం ప్రథమతో యే పాయయంత్యల్పశ
స్తేభ్యః స్వల్పమపీప్సితం దదతి నో గావః పయో భాస్కర!

టీక:

ధనవాస్,అర్థినః = ధనవంతుడు, యాచకులను

అర్థాస్,అ-దత్వా, వ్యర్థ-ఆశాస్,విసర్జయతి,చేత్ = (కోరిన) వస్తువులను ఇవ్వకుండా వారి ఆసలను వమ్ముచేసి పంపినట్లైతే,

తస్య.లుబ్ధాత్మనః = ఆ పిసినిగొట్టువాడికి ( ధనవంతుడికి),

ధర్మః, కదాపి,కిం చిత్ ,అపి వా, దిత్సుః, న = ధర్మదేవత ఎప్పుడూ కొంచెం కూడ ఇవ్వదలచదు.

యే,గయాం,పయః,ప్రథమతః,అల్పశః,గో-వత్సాస్, న,పాయయంతి,తేభ్యః = ఎవరైతే ఆవుల పాలను ముందు కొద్దిగా ఆవుదూడలకు త్రాగించరో, వాళ్ళకు

ఈప్సితం,పయః,స్వల్పం,అపి,గావః,న,దదతి = వాళ్ళు కోరుకొన్న పాలను కొంచెం కూడ,ఆవులు ఇవ్వవు.

5. అతిగుణహీనలోభికిఁ బదార్థము గల్గిన లేకయుండినన్
మితముగఁగాని, కల్మి గల మీదట నైన భుజింపడింపుగా,
సతమని నమ్ము దేహమును సంపద, నేరులు నిండి పారినన్
గతుకగఁ జూచుఁ గుక్క తన కట్టడి మీరక యెందు భాస్కరా!

శా: సర్వార్థేషు చ సత్స్వసత్సు చ జనో లోభీ న భుంక్తే బహు,
స్వల్పం కేవలమత్తి, దేహధనయో ర్నిత్యత్వచింతాం వహన్,
నద్యాం భూరిజలప్రవాహభరతః కూలంకషాయామపి
శ్వాత్యల్పం జలముచ్ఛినష్టి హి లఘోః స్వీయాద్గుణా ద్భాస్కర!

టీక:

సర్వ-అర్థేషు,సత్సు,అ-సత్సు,చ = కావలసిన అన్ని వస్తువులూఉన్నాగాని లేకపోయినాగాని ( సతి సప్తమి),

దేహ-ధనయోః, నిత్యత్వ-చింతాం,వహన్, లోభీ = శరీరము, సంపద అనే వాటి పట్ల, అవి శాశ్వతాలు అనే బుద్ధిని పెట్టుకొన్న పిసినారివాడు

బహు,న,భుంక్తే, కేవలం, స్వల్పం,అత్తి = ఎక్కువగా/బాగా తినడు. కొంచెం మాత్రమే తింటాడు.

భూరి-జల-ప్రవాహ-భరతః = పెల్లైన నీటి ప్రవాహం వలన

నద్యాం,కూలంకషాయాం,అపి(సతి సప్తమి)=నది ఒడ్డులొరసి పారుతున్నాగాని

శ్వా, స్వీయాత్,లఘోః,గుణాత్ = కుక్క, తన సహజమైన అల్పపు

గుణంవలన,అల్పం, జలం, ఉచ్ఛినష్టి = కొంచెం నీటిని గతుకుతుంది.

6.        అదను దలంచు కూర్చి ప్రజ నాదరమొప్ప విభుండు కోరినన్
          గదిసి పదార్థ మిత్తు రటు కానక వేగమె కొట్టి తెండనన్
        మొదటికి మోసమౌఁ, బొదుగు మూలముఁ గోసినఁ బాలు గల్గునే
          పిదికినఁగాక భూమిఁ బశుబృందము నెవ్వరికైన భాస్కరా!

శా:       లోకేభ్యో ధనమాదదాతు నృపతి ర్ధర్మేణ తచ్ఛక్తితో,
          నాదేయం తు బలాత్, భవిష్యతి తతో మూలస్య నాశం ధ్రువం,
          దుగ్ధ్వా గాం లభతే పయః సముచితే కాలే ప్రయత్నాత్ , నచే-
          దూధశ్ఛేదనతః సమూలహరణం హానం నకిం భాస్కర!

టీక :

నృపతిః,లోకేభ్యః,ధర్మేణ,తత్-శక్తితః,ధనం,ఆదదాతు = రాజు, ప్రజలనుండి ధర్మం ప్రకారం,వాళ్ళ శక్తిని బట్టి ధనాన్ని తీసుకోవాలి.

బలాత్,తు,న,ఆదేయం = బలవంతంగా మాత్రం తీసుకోరాదు.

తతః,ధ్రువం,మూలస్య,నాశః,భవిష్యతి = దానివలన, తప్పక మొదటికే మోసం కలుగుతుంది.

సముచితే,కాలే,ప్రయత్నాత్,గాం,దుగ్ధ్వా,పయః,లభతే = తగిన వేళలో ప్రయత్నం చేసి ఆవును పిదికి పాలను పొందుతాడు.

న చేత్, ఊధః-ఛేదనతః,స-మూల-హరణం,హానం,న కిం ? = కాదంటే,

పొదుగును కోసివేయటంవలన, మొదటికే మోసం తెచ్చే నష్టం కదా!

7. అనఘునకైనఁ జేకురు ననర్థునిఁ గూడి చరించినంతలో
మన మెరియంగ నప్పు డవమానము కీడు ధరిత్రియందు నే
యనువున నైనఁ దప్పవు యథార్థము తానది యెట్టులన్నచో
నినుమునుగూర్చి యగ్ని నలయింపదె సమ్మెట పెట్టు భాస్కరా!

శా: నీచైః సంగతిమేతిచేత్ సుగుణవాన్ మాన్యో ఽప్యనర్హై ర్జనైః,
చిత్తక్షోభకరావమాన ముపరి ప్రాప్నోతి హానిం ధ్రువం,
దేవస్యాపి హుతాశనస్య మహతః సర్వార్చితస్య స్వయం
తీవ్రం ముద్గరతాడనం పర మయఃసంసర్గతో భాస్కర!

టీక:

సుగుణవాన్,మాన్యః,అపి = మంచి గుణాలు కలవాడూ, ఆదరింపదగ్గవాడూ ఐనప్పటికి,

అ-అర్హైః,నీచైః,జనైః,సంగతిమ్,ఏతి,చేత్ =తగనివాళ్ళు,అల్పులు, ఐన జనులతో కలసినట్లైతే ( = కలయికను పొందినచో),

చిత్త-క్షోభ-కర-అవమానం, ఉపరి,హానిం,ధ్రువం,ప్రాప్నోతి = మనసుకు వ్యథ కలిగించే అవమానాన్నీ, పై పెచ్చు ఆపదను కూడ తప్పక పొందుతాడు.

సర్వ-అర్చితస్య,మహతః,దేవస్య,హుతాశనస్య,అపి = అందరిచేత పూజించబడ్డ గొప్ప దేవుడైన అగ్నికి కూడ,

పరం,అయః-సంసర్గతః,తీవ్రం,ముద్గర-తాడనం = కేవలం ఇనుముతో కూడి ఉండటంవలన, గట్టి సమ్మెట దెబ్బ.

8. అలఘుగుణప్రసిద్ధుడగునట్టి ఘనుం డొక డిష్టుడై తనున్
వలచి యొకించు కేమిడిన వానికి మిక్కిలి మేలు జేయుగా,
తెలిసి కుచేలు డొక్క కొణిదెం డటుకుల్ దనకిచ్చినన్ మహా
ఫలదుడు కృష్ణు డత్యధికభాగ్యము లాతని కీడె భాస్కరా!

శా: దీనః కో ऽపి కిమప్యుపాహరతిచేత్ ప్రేమ్ణా గుణాఢ్యస్య, సః
ప్రీతః ప్రత్యుపకారవత్ శతగుణం నూనం కరోతి ప్రియం,
భక్తాత్ కేవలముష్టిమాత్రపృథుకాన్ లబ్ధ్వా కుచేలాత్ పురా
కృష్ణ స్తస్య దదౌ ప్రకృష్టఫలదో భూరిశ్రియో భాస్కర!

టీక:

గుణ-ఆఢ్యస్య, కః,అపి,దీనః,ప్రేమ్ణా,కిం అపి, ఉపాహరతి,చేత్ = గుణాలతో గొపవాడైనవాడికి, ఎవడైన బీదవాడు ప్రేమతో దేనినైనా తెచ్చి ఇచ్చినట్లైతే,
సః,ప్రీతః,ప్రత్యుపకారవత్,శత-గుణం,ప్రియం,నూనం,కరోతి = అతడు సంతోషపడి(నవాడై), ప్రత్యుపకారం చేసినట్లు, నూరు రెట్ల మేలు తప్పక చేస్తాడు.

పురా,భక్తాత్,కుచేలాత్,కేవల-ముష్టి-మాత్ర-పృథుకాన్,లబ్ధ్వా = పూర్వం, భక్తుడైన కుచేలుడినండి కేవలం పిడికెడు అడుకులు మాత్రమే తీసుకొని,

ప్రకృష్ట-ఫల-దః,కృష్ణః, తస్య, భూరి-శ్రియః,దదౌ = ఉత్తమమైన ఫలితాన్ని ఇచ్చే కృష్ణుడు, ఆ కుచేలుడికి గొప్ప సంపదలను ఇచ్చాడు.

భాగవతంలోని కృష్ణకుచేలుల కథ అందరకు తెలిసినదే.

9. అవనివిభుండు నేరుపరియై చరియించినఁ గొల్చువార లె
ట్లవగుణు లైన నేమి పనులన్నియుఁ జేకురు వారిచేతనే,
ప్రవిమలనీతిశాలి యగు రాముని కార్యము మర్కటంబులే
తవిలి యొనర్పవే జలధి దాటి సురారులఁ ద్రుంచి భాస్కరా!

శా: కార్యార్థం సమయార్థమా చరతి చేత్ దక్షో వివేకీ ప్రభుః,
సామాన్యై రపి సేవకైః కిమగుణైః? సిద్ధ్యంతి కార్యాణి తైః.
రామస్య ప్లవగాః పరం నయవిదః కార్యాణి చక్రుర్న కిం
తీర్త్వాబ్ధిం ప్రణిహత్య రాక్షసకులం దర్పోద్ధతం భాస్కర!

టీక:

ప్రభుః,దక్షః,వివేకీ,కార్య-అర్థం,సమయ-అర్థం,ఆచరతి,చేత్ = రాజు, నేర్పరీ వివేకీ ఐ ఉండి, పనికోసం సమయానికి తగ్గట్లు చేస్తే గనుక,

సేవకైః,సామాన్యైః,అ-గుణైః,అపి,కిం? = సేవకులు సాధారణులూ గుణహీనులూ ఐతే మాత్రం ఏం?

తైః,కార్యాణి,సిద్ధ్యంతి = వాళ్ళతో పనులు జరుగుతాయి.

పరం,ప్లవగాః = కేవలం కోతులే,

అబ్ధిం,తీర్త్వా, దర్ప-ఉద్ధతం,రాక్షస-కులం,హత్వా = సముద్రాన్ని దాటి, పొగరుతో మిడిసిపడే రాక్షసుల వంశాన్ని చంపి,

నయ-విదః,రామస్య,కార్యాణి,చక్రుః,న,కిం? = నీతిని ఎరిగిన రాముడి పనులను చేయలేదా?

10. ఆదర మింత లేక నరు డాత్మబలోన్నతి మంచివారికిన్
భేదము జేయుటన్ దనదు పేర్మికిఁ గీడగు మూలమె, ట్లమ
ర్యాద హిరణ్యపూర్వకశిపన్ దనుజుండు గుణాఢ్యుడైన ప్ర
హ్లాదున కెగ్గు సేసి ప్రళయంబునుఁ బొందడె మున్ను భాస్కరా!

శా: సాధూనా మకృతాగసాం బలమదా న్నిష్కారణం దుర్ధియా
హానిం కర్తు మపేక్షతే యది ఖల,స్తేన స్వయం నశ్యతి.
ప్రహ్లాదం స్వసుతం నిహంతు మసకృత్ యత్నాన్ బహూ నాగ్రహాత్
కృత్వా, దైత్యపతి ర్హిరణ్యకశిపు ర్నష్టః స్వయం భాస్కర!

టీక:

ఖలః,బల-మదాత్,నిష్కారణం,దుః-ధియా = చెడ్డవాడు, తన బలంతో వచ్చిన మదంవలన,ఏ కారణం లేకుండ, పాడు బుద్ధితో,

అ-కృత-ఆగసాం, సాధూనాం,హానిం,కర్తుం,అపేక్షతే,యది = ఏ తప్పు చేయని మంచివాళ్ళకు కీడు చేయాలని కోరుకొంటే గనుక,

తేన,స్వయం,నశ్యతి = దానివలన తానే నశిస్తాడు.

దైత్య-పతిః,హిరణ్యకశిపుః = దైత్యరాజైన హిరణ్యకశిపుడు,

స్వ-సుతం,ప్రహ్లాదం,నిహంతుం = తన కొడుకైన ప్రహ్లాదుడిని చంపటానికి,

ఆగ్రహాత్,అసకృత్, బహూన్,యత్నాన్,కృత్వా,స్వయం,నష్టః = పట్టుదలతో ఎన్నో సార్లు పెక్కు ప్రయత్నాలను చేసి,తానే నశించాడు.

( ఆగ్రహం=పట్టుదల/పంతం. మనం కోపం అనే అర్థంలో వాడుతాము.)

11. ఆరయ నెంత నేరుపరి యై చరియించిన వాని దాపునన్
గౌరవ మొప్పఁ గూర్చు నుపకారి మనుష్యుడు లేక మేలు చే
కూర దదెట్లు, హత్తుగడ గూడునె చూడఁ బదారు వన్నె బం
గారములోననైన వెలిగారము గూడకయున్న భాస్కరా!

శా: ఆస్తాం నామ జనః స్వయం చ నిపుణ, స్తస్యాస్తి సిద్ధిః కథం ,
కార్యాణా,ముపకారిణా యది కృతం సాహాయ్య మీష న్నచేత్?,
స్వచ్ఛం హేమ విభూషణస్య రచనే నార్హం దృఢం వా భవేత్,
టంకం కించిదుపేత్య మండనకృతే యోగ్యం భవే ద్భాస్కర!

టీక:

జనః,స్వయం,చ,నిపుణః,ఆస్తాం,వా = ఒక మనుష్యుడు, తానే నేర్పరి ఐ ఉండవచ్చు గాక!

ఉపకారిణా,కృతం, ఈషత్, సాహాయ్యం , ,న,చేత్ = మేలుచేసేవాడు కూర్చిన సుంత సాయం లేకపోతే గనుక,

తస్య,కార్యాణాం,సిద్ధిః,కథం,అస్తి ? = ఆ నేర్పరికి పనుల సిద్ధి ఎలా కలుగుతుంది?

స్వచ్ఛం,హేమ = అచ్చు మేలిమి బంగారం

విభూషణస్య రచనే,అర్థం,న,దృఢం, వా,భవేత్ = నగలను చేయటంలో పనికిరాదు, గట్టిగానూ ఉండదు.

కించిత్,టంకం,ఉపేత్య,మండంకృతే,యోగ్యం,భవేత్ = కొంచెం టంకంతో కలిసి, నగలు చేయటానికి పనికివచ్చేదౌతుంది.

**( ఎక్కడో ఒకచోట, ' ఆరయ నీవి నేరుపరి యై ....,' అని చూచినట్లు గుర్తు. దానికి ఈ క్రింది అనువాదం సరిపోతుంది.**

**శా: ఆస్తాం నామ ధనీ ఘృణీ వితరణీ లోకో, జనానాం కృతే**
**సంధాతా ఘటకో గుణీ చ నతు చేత్ తస్యాంతికే, కిం ఫలం?**
**స్వచ్ఛం హేమ విభూషణస్య రచనే నార్థం దృఢం వా భవేత్,**
**టంకం కించిదుపేత్య మండనకృతే యోగ్యం భవే ద్భాస్కర!**

టీక:

ధనీ,ఘృణి,వితరణీ,లోకః,ఆస్తాం నామ =ధనవంతుడు, దయ గలవాడు, దానం చేసే వాడు ఐన మనిషి ఉంటే ఉండ వచ్చుగాక.

జనానాం కృతే,తస్య,అంతికే =జనంకోసం, అతడి దగ్గర,

,సంధాతా, ఘటకః, గుణి,చ,నతు చేత్ = జనాలను అతడితో కలిపేవాడు, పని సాధించేవాడు ఐన గుణవంతుడు ఒకడు లేకపోతేగనుక,

కిం,ఫలం? = ఫలితం ఏముంటుంది?

స్వచ్ఛం,హేమ్ = అచ్చు మేలిమి బంగారం

విభూషణస్య రచనే,అర్హం,న,దృఢం, వా,భవేత్ = నగలను చేయటంలో పనికిరాదు, గట్టిగానూ ఉండదు.

కించిత్,టంకం,ఉపేత్య,మండంకృతే,యోగ్యం,భవేత్ = కొంచెం టంకంతో కలిసి, నగలు చేయటానికి పనికివచ్చేదౌతుంది. )

12. ఈ క్షితి నర్థకాంక్ష మది నెప్పుడు బాయక లోకులెల్ల సం
రక్షకుడైన సత్ప్రభుని రాకలఁ గోరుదు రెందుఁ జంద్రికా
పేక్షఁ జెలంగి చంద్రుడుదయించు విధంబునకై చకోరపుం
బక్షులు చూడవే యెదు రపారముదంబును బూని భాస్కరా!

శా: లోకే రక్షణదక్షరాజకరుణాలోకార్థముత్కంఠితాః
దీనా అర్థిజనా సదా స్వసుఖకృద్రాజేహయైవాసతే
ఉత్కంఠా దివిచైవమేవ నిరతం రాజోదయాపేక్షయా
వర్తంతే ఖలు చాతకాః సుఖకరజ్యోత్స్నాశయా భాస్కర!

టీక:

లోకే,దీనాః,అర్థి-జనాః,సదా = లోకంలో, దీనులైన యాచకులు, ఎల్లప్పుడు,

రక్షణ-దక్ష-రాజ-కరుణా-ఆలోక-అర్థం,ఉత్కంఠితాః = కాపాడగల రాజుయొక్క దయగల చూపులకోసం ఉత్సుకులై,

స్వ-సుఖ-కృత్-రాజ-ఈహయా,ఏవ,ఆసతే = తమకు సుఖాన్ని కలిగించే రాజుమీది (కావాలనే/రావాలనే) ఆసతోనే ఉంటారు.

దివి,చ,ఏవం,ఏవ,చాతకాః = ఆకాశంలో కూడ ఇలాగే చాతకపక్షులు,

సుఖ-కర-జ్యోత్స్నా-ఆశయా, రాజ-ఉదయ-అపేక్షయా = తమకు హాయిని కలిగించే వెన్నెలమీది ఆసతో, చంద్రోదయం మీది కోరికతో

ఉత్కంఠాః,వర్తంతే,ఖలు = ఉత్కంఠాలై ఉంటాయి గదా!

చకోరపక్షులకు చంద్రకిరణాలలోని అమృతమే ఆహారం అని కవిసమయం.)

13. ఈ జగమందు దా మనుజు డెంత మహాత్ముడె యైన దైవమా
తేజముఁ దప్పఁ జూచునెడఁ ద్రిమ్మరి కోల్పడు , నెట్లనన్, మహా
రాజకుమారుడైన రఘురాముడు కాల్నడఁ గాయలాకులున్
భోజనమై తగన్ వనికిఁ బోయి చరింపడె మున్ను భాస్కరా!

శా: ఆస్తాం నామ మహాన్ బలీ గుణయుతో లోకో జగత్సన్నుతః,
దైవం చేద్వ్యతిరిక్త మీష దభవత్, క్లేశాన్ బహూన్ యాతి సః,
రామో రాజసుతో ఽపి పాదచరణో ఽరణ్యే సదారానుజో
భుంజానః ఫలపత్రమూల మచరత్, దైవా న్నకిం భాస్కర!

టీక:

లోకః = మనిషి,

మహాన్,బలీ,గుణ-యుతః,జగత్-సన్నుతః,ఆస్తాం,నామ = పెద్ద బలవంతుడు,

సద్గుణాలు గలవాడు, లోకం మెచ్చినవాడు, కావచ్చుగాక.

దైవం, ఈషత్,వ్యతిరిక్తం,అభవత్,చేత్ = దైవం కొంచెం వ్యతిరేకం ఐతేగనుక,

సః,క్లేశాన్,బహూన్,యాతి = అతడు ఎన్నో కష్టాలు పడతాడు. ( = కష్టాలను పొందును)

రామః,రాజ-సుతః,అపి = రాముడు, రాజపుత్రుడై కూడ,

స-దార-అనుజః = భార్యతోను తమ్ముడితోను కలసి ( ఉన్నవాడై),

అరణ్యే,ఫల-పత్ర-మూలం,భుంజానః,పాదచరణః,అచరత్ = అడవిలో కాయలు,ఆకులు,దుంపలు తింటూ, కాలినడకన తిరిగాడు.

దైవాత్,న,కిం? = దైవంవలన కాదూ!

14. ఉరుకరుణాయుతుండు సమయోచిత మాత్మ(దలంచి యుగ్రవా
క్పరుషత( జూపినన్ఫలము గల్గుట తథ్యము గాదె, యంబుదం
బురిమిన యంతనే కురియకుండునె వర్షము లోకరక్షణ
స్థిరతరపౌరుషంబున నశేషజనంబులెరుంగ భాస్కరా!

శా: శాంతాత్మా సదయః కదాచన వచఃపారుష్య మాలంబతే;
తత్కాలోచితమేవ తస్య, నియతం తస్య ప్రసాదో భవేత్;
అబ్దో గర్జతునామ దారుణరవై రుచ్చైః, స్తదన్వేవ సః
ప్రాణిత్రాణకరీం దదాతి మహతీం వృష్టిం స్వయం భాస్కర!

టీక:

శాంత-ఆత్మా,స-దయః.కదాచన,వచః-పారుష్యం,ఆలంబతే = ప్రశాంతమైన మనసు గలవాడు, దయ గలవాడు, ఎప్పుడైన ఒకసారి, మాటలలో కఠినత్వాన్ని పూనుతాడు.

తత్, తస్య,కాల-ఉచితం,ఏవ = ఆ కఠినత్వం, అతడికి ఆ సమయానికి తగినది మాత్రమే ఐ ఉంటుంది.

నియతం,తస్య,ప్రసాదః,భవేత్ = తప్పక అతడికి ప్రసన్నత్వం కలుగుతుంది.

అబ్దః,దారుణ-రవైః,ఉచ్చైః,గర్జతు నామ = మేఘము  దారుణమైన శబ్దాలతో పెద్ద పెట్టున ఉరుమవచ్చు గాక!

తత్-అను, ఏవ,సః, ప్రాణి-త్రాణకరీం,మహతీం,వృష్టిం,స్వయం,దదాతి = ఆ వెంటనే, ఆ మేఘము, జీవులను కాపాడే  పెను వానను కూడ తానే ఇస్తుంది.

15. ఉరుగుణవంతుడొండు దన కొండపకారము సేయునప్పుడున్
బరహితమే యొనర్చు నొకపట్టున నైనను గీడు సేయగా
నెరుగడు నిక్కమే కద, యదెట్లనఁ, గవ్వము బట్టి యెంతయున్
దరువగఁ జొచ్చినన్ బెరుగు దాలిమి నీయదె వెన్న భాస్కరా!

శా: అన్యేషా మపకారిణామపి, గుణై రాఢ్యః క్షమావాన్ జనః
యావచ్ఛక్తి సదా కరోత్యుపకృతిం నైవాపకారం పునః
అశ్రాంతం దధి మంథదండమథితం  నామాపి, దత్తే మృదు
స్వాదిష్ఠం నవనీతమేవ, నితరాం మంథత్ప్రియం, భాస్కర!

టీక:

గుణైః,ఆఢ్యః,క్షమావాన్,జనః = గుణాలతో గొప్పవాడు, క్షమించే లక్షణం ఉన్నవాడు ఐన మనిషి,

అపకారిణాం,అన్యేషాం,అపి = తనకు అపకారం చేసే ఇతరులకుకూడ,

సదా,యావత్-శక్తి,ఉపకృతిం,కరోతి.పునః,అపకారం,న ఏవ,కరోతి = ఎప్పుడూ చేతనైనత ఉపకారాన్ని చేస్తాడు. మరి, అపకారాన్ని మాత్రం చేయనే చేయడు.

దధి, అశ్రాంతం,దండ-మథితం నామ ,అపి = పెరుగు, అదే పనిగా కవ్వంతో చిలుకబడ్డదైనప్పటికి,

నితరాం,మంథత్-ప్రియం, మృదు,స్వాదిష్ఠం,నవనీతం,ఏవ దత్తే = చిలికే వాళ్ళు కోరుకొన్నది, మెత్తనిది, మిక్కిలి రుచిగలది ఐన వెన్ననే ఇస్తుంది.

16. ఉరుబలశాలి నంచుఁ దను నొల్లని యన్యపతివ్రతాంగనా
సురతముఁ గోరునేని కడ సుమ్మది భూతికిఁ, బ్రాణహాని యౌ,
శిరములు గూల రాఘవునిచే దశకంఠుడు ద్రుంగిపోవడే
యెరుగక సీత కాసపడి యిష్టుల భృత్యులఁ గూడి భాస్కరా!

శా: ఆశ్రిత్యాత్మబలం మదాత్ పరసతీం సాధ్వీం బలా న్నేచ్ఛతు,
శ్రీ ర్వంశశ్చ తతో వినశ్యతితరాం, ప్రాణాపదాయాతి చ,
మూర్ఖత్వా దభిలష్య రామదయితాం సీతాం దశాస్యో బలీ

సర్వై రప్యనుజైః సుతై రనుచరైః కిం నో హతో భాస్కర!

టీక:

ఆత్మ-బలం,ఆశ్రిత్య,మదాత్ = తన బలాన్ని ఊతచేసుకొని, పొగరుతో,

సాధ్వీం,పర-సతీం,బలాత్,న,ఇచ్ఛతు = పతివ్రత ఐన పరస్త్రీని బలవంతంగా కోరగూడదు.

తతః,శ్రీః,వంశః,చ, వినస్యతితరాం = దానివలన, సంపద, వంశం కూడ నశిస్తాయి.

ప్రాణ-ఆపత్,ఆయాతి,చ = ప్రాణాలకు ఆపద కూడ వస్తుంది.

బలీ,దశాస్యః ,మూర్ఖత్వాత్ = బలవంతుడైన రావణుడు, మూర్ఖత్వంతో,

రామ-దయితాం,సీతాం,అభిలష్య = రాముడి భార్య ఐన సీతను కోరి,

అనుజైః,సుతైః,అనుచరైః,సర్వైః,అపి,హతః,కిం న? = తమ్ముళ్ళు,కొడుకులు, అనుచరులు, అందరతోపాటు చంపబడ లేదా?

17. ఊరక వచ్చుఁ బాటు పడకుండిన నైన ఫలం బదృష్ట మే
పారఁగఁ గల్గువానికిఁ బ్రయాసము నొందిన దేవదానవుల్
వారటు లుండగా నడుమ వచ్చిన శౌరికిఁ గల్గెఁగాదె శ్రం
గారపుఁబ్రోవు లక్ష్మియునుఁ గౌస్తుభరత్నము రెండు భాస్కరా!

శా: భాగ్యం యస్య మహత్ జనస్య , లభతే సోఽర్థాన్ వినైవ శ్రమం,
కాలేన స్వయమేవ తస్య వివిధాః అర్థాః సమాయాంతి తం,

పాథోధా వసురైః సురై శ్చ మథితే, శ్రాంతేషు తేషు స్థితే-

ష్వాగంతుః శ్రియమాప కౌస్తుభమపి ద్వంద్వం హరి ర్భాస్కర!

టీక:

యస్య,జనస్యంభాగ్యం,మహత్,సః = ఏ మనిషికైతే అదృష్టం గొప్పదో, అతడు,

శ్రమం,వినా,ఏవ,అర్థాన్,లభతే = కష్టం లేకుండనే కావలసినవాటిని

పొందుతాడు.

తస్య,వివిధాః,అర్థాః,కాలేన,స్వయం,ఏవ,తం,సమాయాంతి = అతడికి

కావలసిన రకరకాల వస్తువులు (ప్రయోజనాలు) సమయానికి వాటికవే

అతడిని చేరుతాయి.

అసురైః,సురైః,చ,పాథోధౌ,మథితే = దానవులచేత, దేవతలచేత పాలకడలి

చిలుకబడగా ( సతి సప్తమి)

తేషు,శ్రాంతేషు,స్థితేషు = వాళ్ళు అలసి ఉండగా ( సతి సప్తమి)

ఆగంతుః,హరిః,శ్రియం,కౌస్తుభం,ద్వంద్వం.అపి,ఆప = మధ్యలో  క్రొత్తగా

వచ్చిన విష్ణువు, లక్ష్మీదేవిని కౌస్తుభాన్ని, రెండిటినీ అందుకొన్నాడు.

(దేవదానవుల క్షీరసాగరమథనంలో విష్ణువు నిజానికి చాల పనే చేసాడు.)

18. ఊరక సజ్జనుం డొదిగి యుండినసైన దురాత్మకుండు ని

ష్కారణ మోర్వలేక యపకారము చేయుట వాని విద్యగా,

చీరలు నూరు టంకములు సేసెడివైనను౯ బెట్టె నుండగా౯

జేరి చినింగిపో౯ గొరుకు చిమ్మట కేమి ఫలంబు భాస్కరా!

శా:	తూష్ణీం తిష్ఠతి సజ్జనే నిజవశే, నిర్హేతుకం మత్సరో
హాని స్తస్య చికీర్షతి ప్రతికలం స్వీయస్వభావాత్ ఖలః,
భూయోమూల్యవతః  పటాన్ సురుచిరాన్ పేటీషు గుప్తాన్,వృథా
దష్ట్వా నాశకరీ  ఫలం వ్రజతి కిం భృంగారికా భాస్కర!

టీక:

సజ్జనే,నిజవశే,తూష్ణీం,తిష్ఠతి = మంచివాడు  తనపాటికి తాను ఊరకే ఉండగా (సతి సప్తమి),

మత్సరః,ఖలః,స్వీయ-స్వభావాత్  = కుళ్ళువాడైన చెడ్డవాడు, తన స్వభావంవలన,

నిర్హేతుకం,ప్రతికలం,తస్య,హానిం,చికీర్షతి = కారణం  లేకుండనే, ప్రతి క్షణమూ వాడికి కీడు చేయగోరుతాడు.

భూయః-మూల్యవతః,సురుచిరాన్,పేటీషు,గుప్తాన్,పటాన్ = పెద్ద వెలగలవి, ఎంతో అందమైనవి, పెట్టెలలో దాచబడ్డవి,ఐన వస్త్రాలను,

వృథా.దష్ట్వా,నాశకరీ,భృంగారికా,కిం,ఫలం,ప్రాప్యతి ? = ఊరకే కొరకి పాడుచేసే చిమట, ఏమి ఫలితాన్ని పొందుతుంది?

19.	ఎట్టుగఁ బాటుపడ్డ నొక యించుక ప్రాప్తము లేక వస్తువుల్
బట్టుపడంగ నేరవు నిబద్ధి, సురావళిఁ గూడి రాక్షసుల్
గట్టుఁ బెకల్చి పాల్కడలిఁ గవ్వము సేసి మథించి, రంతయున్

వెట్టియ కాక యే మనుభవించిరి వారమృతంబు భాస్కరా!

శా: యేషాం భాగ్యవిహీనతా చిరకృత స్తేషాం వృథైవ శ్రమః,
క్లేశేనాపి భవేత్ఫలం న మహతా సోఢేన సర్వైః సహ
మంథానం పరికల్ప్య మందరగిరిం దేవైః సహాహర్నిశం
క్షీరాబ్ధి ర్మథితో వృథైవ దితిజైః, ర్నాప్తా సుధా భాస్కర!

టీక:

యేషాం,భాగ్య-విహీనతా, తేషాం,చిర-కృతః,శ్రమః,వృథా,ఏవ = ఎవరికి అదృష్టం తక్కువో వాళ్ళ చిరకాలశ్రమ ( = చేయబడ్డ శ్రమ) కూడ వ్యర్థమే ఔతుంది.

సర్వైః,సహ,సోఢేన,మహతా,క్లేశేన,అపి,ఫలం,న,భవేత్ = అందరితో పాటు కలసి తట్టుకొన్న( =తట్టుకోబడ్డ) గొప్ప కష్టంవలన కూడ ఫలితం కలుగదు.

దితిజైః,దేవైః,సహ = దానవులచేత, దేవతలతోపాటుగా

మందర-గిరిం,మంథానం,పరికల్ప్య,క్షీర-అబ్ధిః,అహః-నిశం,వృథా,ఏవ, మథితః = మందరపర్వతాన్ని కవ్వంగా చేసి, పాల కడలి రేయింబవళ్ళు వ్యర్థంగానే చిలుకబడ్డది. ( చిలకటం వ్యర్థమే ఐనది.)

సుధా,న,ఆప్తా = ఆ దైత్యులచేత అమృతం పొందబడలేదు. (వాళ్ళకు అమృతం అందలేదు.)

20. ఎడపక దుర్జనుం డొరుల కెంతయుఁ గీడొనరించుఁగాని యె
య్యెడలను మేలు సేయ డొక యించుక యైననుఁ జీడపుర్వు దాఁ

జెడఁదిను నింతె కాని పుడిసెండు జలంబిడి పెంపనేర్చునే
పొడవగుచున్న పుష్పఫల భూరుహ మొక్కటి యైన భాస్కరా!

శా: అన్యేషా మపకారమేవ బహుధా కర్తుం క్షమో దుర్జనః,
నాస్త్యేవాస్య పరోపకారపటుతా శీతత్వమగ్నే రివ,
జగ్ధ్వా నాశయతి క్రిమి ర్బహు తరూ, నీషత్తు దత్వా జలం
శక్తో నైకమపి ప్రసూనఫలదం త్రాతుం తరుం భాస్కర!

టీక: దుర్జనః,అన్యేషాం,బహుధా,అపకారం,కర్తుం,ఏవ,క్షమః = చెడ్డవాడు, ఇతరులకు రకరకాలుగా కీడు చేయటానికి మాత్రమే సమర్థుడు.

అగ్నేః,శీతత్వం,ఇవ = అగ్నికి చల్లదనం (ఉండనే ఉండని) అట్లు,

పర-ఉపకారపటుతా,అస్య, న,అస్తి,ఏవ = ఇతరులకు మేలు చేసే శక్తి వాడికి ఉండనే ఉండదు.

క్రిమిః,బహు-తరూన్,జగ్ధ్వా, నాశయతి = పురుగు, ఎన్నో చెట్లను తిని పాడు చేస్తుంది.

ఈషత్,జలం,దత్వా,తు = కొద్దిగా నీళ్ళు ఇచ్చి మాత్రం,

ప్రసూన-ఫల-దం, తరుం, ఏకం, అపి, త్రాతుం, శక్తః,న = పూలు పండ్లు ఇచ్చే చెట్టును ఒక్క దానిని కాపాడటనికి సమర్థం కాదు.

21. ఎడ్డె మనుష్యు డేమెరుగు నెన్ని దినంబులు గూడి యుండినన్
దొడ్డ గుణాఢ్యునందుఁ గల తోరపు వర్తనలెల్లఁ బ్రజ్ఞ నే

ర్వడ్డ వివేకి రీతి , రుచిపాకము నాలుక గా కెరుంగునే
తెడ్డది కూరలోఁ గలయఁ ద్రిమ్మరుచుండినసైన భాస్కరా

శా: మూఢో వేత్తి న వర్తనాని గుణినాం వర్షాణ్యుషిత్వాపి తైః,
జానాతి క్షణమాత్రసంగవశతః ప్రజ్ఞావివేకాధికః
ప్రారంభాత్ పచనస్య శాకనిచయే బంభ్రమ్యమాణా భృశం
దర్వీ శాకరసాన్ న వేత్తి, రసనా వేత్తి క్షణాత్ భాస్కర!

టీక:

గుణినాం,వర్తనాని = గుణవంతుల ప్రవర్తనలను,

తైః,వర్షాణి,ఉషిత్వా,అపి,మూఢః,వేత్తి,న = వాళ్ళతో ఏళ్ళపాటు ఉండికూడ, మూఢుడు తెలుసుకోలేడు.

ప్రజ్ఞా-వివేక-అధికః,క్షణ-మాత్ర-సంగ-వశతః,జానాతి = ప్రజ్ఞ, వివేకము బాగా ఉన్నవాడు, క్షణకాలం పాటు కలసి ఉన్నంతనే తెలుసుకొంటాడు.

పచనస్య,ప్రారంభాత్,శాక-నిచయే,బంభ్రమ్యమాణా,అపి, దర్వీ = వంట మొదలైనప్పటినుండి కూరలలో అదేపనిగా తెగ తిరుగుతూ ఉన్నదైనా, తెడ్డు,

శాక-రసాన్,న వేత్తి = తెడ్డు, కూరల రుచిని తెలుసుకోలేదు.

రసనా, క్షణాత్,వేత్తి = నాలుక, క్షణంలో తెలుసుకొంటుంది.

22. ఎప్పు డదృష్టతామహిమ యించుక పాటిలునప్పు డింపు సొం
పొప్పుచు నుండుఁగాక, యది యొప్పని పిమ్మట రూపు మాయుఁగా,

నిప్పున నంటి యున్న యతినిర్మలినాగ్నిగురుప్రకాశముల్
దప్పిన యట్టి బొగ్గునకుఁ దా నలు పెంతయుఁ బుట్టు భాస్కరా!

శా: భాగ్యంనామ కిమప్యనూహ్యగమనం యావన్మహద్వర్తతే
తావద్భాతితరాం జనస్య మహిమా, తస్మిన్ గతే నశ్యతి,
అంగారే ద్యుతి రుష్ణతా చ శిఖిన, స్తస్మిన్ వియుక్తే ఉగ్నినా
కృష్ణత్వం పరిశిష్యతే నచ విభా నాప్యుష్ణతా భాస్కర!

టీక:

న-ఊహ్య-గమనం,కిం అపి, భాగ్యం నామ, యావత్,మహత్,వర్తతే,తావత్ = ఊహించరాని పోకడ గలది, ఇట్లట్లని చెప్పరానిది, ఐన అదృష్టం అనేది ఎంతవరకు గొప్పదిగా ఉంటుందో అంతవరకు,

జనస్య,మహిమా, భాతితరామ్ = మనిషియొక్క గొప్పదనం తెగ వెలిగిపోతూ ఉంటుంది.

తస్మిన్ (భాగ్యే), గతే, (మహిమా) నశ్యతి = ఆ అదృష్టం పోతే, ఆ మహిమ నశించిపోతుంది ( తస్మిన్ గతే - సతి సప్తమి).

అంగారే, ద్యుతిః,ఉష్ణతా,చ,శిఖినః = నిప్పు కణికలో కాంతి,వేడి అనేవి అగ్నివలన ఉంటాయి.

అగ్నినా,వియుక్తే,తస్మిన్,అంగారే = అగ్నినుండి విడిపోయిన ఆ బొగ్గులో, విభా, న చ,ఉష్ణతా, న చ. కృష్ణత్వం,పరిశిష్యతే = కాంతీ ఉండదు, వేడీ ఉండదు. నల్లదనం మిగులుతుంది.

23. ఏ గతిఁ బాటుపడ్డఁ గలదే భువి నల్పునకుస్ సమగ్రతా
భోగము భాగ్యరేఖ గల పుణ్యునకుం బలె, భూరిసత్త్వ సం
యోగమదేభకుంభయుగళోత్థితమాంసము నక్కకూన కే
లాగు ఘటించు , సింగము దలంచినఁ జేకురుగాని భాస్కరా!

శా: ఉచ్చైర్భాగ్యవతః సమగ్రవిభవో భోగో మనస్తోషదో
నిర్భాగ్యేణ న లభ్యతే బహువిధై ర్భూరిప్రయాసై రపి,
మత్తానేకపకుంభయుగ్మపిశితం భోక్తుం యథాకామితం
పంచాస్యో లభతే, సృగాలశిశునా లభ్యం కథం భాస్కర!

టీక:

సమగ్ర-విభవః,మనః-తోష-దః, ఉచ్చైః,భాగ్యవతః,భోగః = పూర్తి సంపదలు ఉన్నది, మనస్సుకు సంతోషాన్ని ఇచ్చేది, ఐన, గొప్ప భాగ్యశాలియొక్క భోగము ( = సుఖానుభవము)

బహు-విధైః,భూరి-ప్రయాసైః,అపి = రకరకాలైన పెద్ద పెద్ద పాటులు పడటంద్వారానైనా,

నిర్భాగ్యేణ,లభ్యతే,న = అదృష్టహీనునకు దొరకదు ( = ..హీనునిచేత పొందబడదు).

మత్త-అనేకప-కుంభ-యుగ్మ-పిశితం = మదించిన ఏనుగుల కుంభస్థలాల జంటలలోని మాంసాన్ని ,

యథా-కామితం,భోక్తుం, పంచాస్యః,లభతే = కావలసినట్లు తినటానికి, సింహం పొందుతుంది. ( = సింహంచేత పొందబడుతుంది)

సృగాల-శిశునా,కథం,లభ్యం? = నక్క పిల్లకు ఎలా దొరకుతుంది? ( ..పిల్లచేత ఎలా పొందబడును?)

24. ఏడ ననర్హుడుండు నట కేగు ననర్హుడు, నర్హుడున్నచోఁ
జూడగనొల్ల డెట్లన, నశుద్ధగుణస్థితి నీగ పూయముం
గూడిన పుంటిపై నిలువఁగోరినయట్టులు నిల్వనేర్చునే
సూడిదఁ బెట్టు నెన్నుసటి చొక్కపుఁ గస్తురి మీద భాస్కరా!

శా: తుచ్ఛో గచ్ఛతి తత్ర యత్ర చ జన స్తుచ్ఛః స్వతుల్యో గుణైః ,
మాన్యో యత్ర గుణాధికో వసతి స స్థాతుం న తత్రేచ్ఛతి,
నో తిష్ఠ త్యలికాంచితే మృగమదే గంధోజ్జ్వలే మక్షికా,
దుర్గంధే ఖలు తిష్ఠతి స్రుతమలే పూయవ్రణే భాస్కర!

టీక:

గుణైః,స్వ-తుల్యః,తుచ్ఛః,జనః,యత్ర,చ = గుణాలతో తనకు సమానుడైన అల్పుడు ఎక్కడకూడ ఉంటాడో,

తత్ర,తుచ్ఛః,గచ్ఛతి = అక్కడకు అల్పుడు పోతాడు.

గుణ-అధికః,మాన్యః,యత్ర,వసతి = గుణాలతో గొప్పవాడైన పూజ్యుడు ఎక్కడ ఉంటాడో,

తత్ర,స్థాతుం,సః,న,ఇచ్ఛతి = అక్కడ నిలవటానికి వాడు ఇచ్ఛగించడు.

మక్షికా, స్రుత-మలే,దుర్గంధే,పూయ-వ్రణే,తిష్ఠతి,ఖలు = ఈగ, మురికి కారిన, పాడు కంపు కొట్టే, చీముపట్టిన పుండు మీద ఉంటుంది గదా!

అలిక-అంచితే, గంధ-ఉజ్జ్వలే,మృగమదే,తు, నో,తిష్ఠతి = నోసట తీర్చిన, మంచి వాసనతో గుమగుమలాడె కస్తూరి మీద మాత్రం ఉండదు.

25. ఏల సమస్తవిద్యల నొకించుక భాగ్యము గల్గినస్
జాలు ననేకమార్గముల సన్నుతి కెక్క, నదెట్లొకో యనస్,
రాలకు నేడ విద్యలు, తిరంబుగ దేవర రూపు జేసినస్
వ్రాలి నమస్కరించి ప్రసవంబులు బెట్టరె మీద భాస్కరా!

శా: భాగ్యం కించిదలం , సమస్తజనతాపూజ్యత్వ సంప్రాప్తయే,
కిం జాత్యా కిము విద్యయా కిము ధియా కిం తేజసా కిం శ్రియా
తేజఃశ్రీశ్రుతజాతిధీవిరహితా పృత్కీర్ణదేవాకృతిః
లోకానాం లభతే శిలా ప్రణమనం పుష్పార్చనం భాస్కర!

టీక:

సమస్త-జనతా-పూజ్యత్వ-సంప్రాప్తయే = జనమందరిచేత ఆదరణీయతను పొందటంకోసం,

కించిత్,భాగ్యం,అలం = కొద్దిగా అదృష్టం చాలు.

జాత్యా,కిం?విద్యయా,కిము?ధియా కిము?తేజసా కిం? శ్రియా కిం? =

పుట్టుకతో ఏమి అని? చదువుతో ఏమి పని? తెలివితో ఏమి పని?

గొప్పదనంతో ఏమి పని? సంపదతో ఏమి పని?

తేజః,శ్రీ,శ్రుత-జాతి-ధీ-విరహితా,అపి శిలా= గొప్పదనం, సంపద,గొప్ప జన్మ, తెలివి,సంపద – ఇవేవీ లేని రాయి కూడ,

ఉత్కీర్ణ-దేవ-ఆకృతిః = (తనమిద) చెక్కబడిన దేవతారూపంకలదై,

లోకానాం, ప్రణమనం,పుష్ప-అర్చనం,లభతే = ప్రజల నమస్కారాన్ని,పూల పూజను అందుకొంటుంది.

26. ఒక్కడె చాలు నిశ్చలబలోన్నతు డెంతటి కార్యమైనఁ దా
జక్క నొనర్పఁ, గౌరవు లసంఖ్యులు పట్టిన ధేనుకోటులన్
జిక్కగనీక తత్రబలసేన ననేకశిలీముఖంబులన్
మొక్కపడంగఁ జేసి తుద ముట్టడె యొక్క కిరీటి భాస్కరా!

శా: ఏకో ఽలం ఖలు యావతో ఽపి మహతః కార్యస్య సంసిద్ధయే,
ధృష్టాత్మా ప్రబలః కృతీ చ, బహుధా రోధిష్వనేకేష్వపి
గోత్రాణాయ కురూన్ విరాటనగరే సర్వాన్ గృహీత్వాన్ గవాం
గాణ్డీవీ శితసాయకై ర్వ్యజితవా నేకో రణే భాస్కర!

టీక:

యావతః,మహతః,కార్యస్య,సంసిద్ధయే,అపి = ఎంత పెద్ద పనియొక్క సిద్ధికైనా,

అనేకేషు,బహుధా,రోధిషు,అపి = పెక్కురు పెక్కురకాలగా అడ్డుపడ్డప్పటికి,

ధృష్ట-ఆత్మా,ప్రబలః,కృతీ,చ,ఏకః,అలం,ఖలు = దిట్టమైన మనసుగలవాడు, కడు శక్తిమంతుడు, నేర్పరి ఐనవాడు ఒక్కడు చాలుగదా!

విరాటనగరే, గవాం,గృహీత్వాన్,కురూన్,సర్వాన్ = = విరాటనగరంలో, ఆవులను పట్టుకొన్న కౌరవులనందరను,

గో-త్రాణాయ ,అర్జునః,ఏకః,రణే, శిత-సాయకైః,విజితవాన్ = ఆవులను రక్షించటానికి, అర్జునుడు ఒక్కడే యుద్ధంలో వాడిబాణాలతో గెలిచాడు. ఆవులను మళ్ళించినవాడే అర్జునుడు అని కదా సామెత!

27. కట్టడ దప్పి తాము చెడుకార్యము జేయుచునుండిరేని దో
బుట్టినవారినైన విడిపోవుట కార్యము, దౌర్మదాంధ్యముం
దొట్టిన రావణాసురునితో నెడబాసి విభీషణాఖ్యుడా
పట్టున రాముఁ జేరి చిరపట్టముఁ గట్టుకొనండె భాస్కరా!

శా: నిర్మర్యాదమకార్యకృ న్మతిమతా భ్రాతాపి సంత్యజ్యతామ్,
తస్మాత్సుష్ఠు సుఖం, విపత్తిలు నచేత్ తత్సంగతో జాయతే
రామం ప్రాప్య విభీషణో దశముఖం త్యక్త్వా ఉగ్రజం దుర్మదం,
రాజాభూత్, సమరే దశాస్యసహితా అన్యే హతా భాస్కర!

టీక:

నిః-మర్మర్యాదమ్,అ-కార్య-కృత్,భ్రాతా,అపి,మతిమతా,సంత్యజ్యతామ్ = పద్ధతిలేకుండ, చేయరానిపనిని చేసేవాడు సోదరుడైనా సరే, వాడిని

తెలిపైనవాడు వదలివేయాలి ( = ...చేత వదలబడవలెను)

తస్మాత్,సుష్ఠు,సుఖం = దానివలన మేలైన సుఖం కలుగుతుంది.

న,చేత్,తత్-సంగతః,విపత్,జాయతే,ఖలు = లేదంటే, వాడితో ఉండటంవలన అపాయం కలుగుతుంది సుమా!

దుర్మదం,అగ్రజం,దశముఖం,త్యక్త్వా,రామ,ప్రాప్య = తగని పొగరుగల తన అన్న ఐన రావణుడిని వదలిపెట్టి,రాముడిని చేరి,

విభీషణః,రాజా,అభూత్ = విభీషణుడు రాజైనాడు.

దశాస్య-సహితాః,అన్యే,సమరే,హతాః = రావణుడితో కలసి ఉన్న ఇతరులు, యుద్ధంలో చంపబడ్డారు. (దశాస్యసహితాః=దశాస్యేన సహితాః)

28. కట్టడ యైనయట్టి నిజకర్మము చుట్టుచు వచ్చి యే గతిం
బెట్టునొ పెట్టి నట్లనుభవింపక తీరదు, కాళ్ళు మీదుగాఁ
గిట్టక వ్రేలుడంచుఁ దలక్రిందుగఁ గట్టిరె యెవ్వరైన నా
చెట్టుల గబ్బిలంబులను, జేసిన కర్మముగాక భాస్కరా!

శా: యద్యద్వా నిజకర్మసంభవఫలం తత్తత్సదా జీవిభి-
ర్భోగ్యం కీదృశమ, ప్యసంశయమిదం , నైవాన్యథా మోచనం,
లంబంతే ఖలు భూరుహేషు జతుకా ఊర్ధ్వాంఘ్రయో ఽ ధోముఖాః
స్వీయాత్ కర్మఫలా న్నచేత్, కిమహితై ర్బద్ధా స్తథా భాస్కర!

టీక:

నిజ-కర్మ-సంభవ-ఫలం,కీదృశం,అపి, యత్,యత్,వా,తత్,తత్,సదా,
జీవిభిః,భోగ్యం = తమ కర్మవలన వచ్చిన ఫలితం ఎలాంటిదైనప్పటికి, ఏయే
ఫలం ఉన్నదో ఆయా ఫలం, జీవులచేత అనుభవింపదగ్గది.
అన్యధా, మోచనం,న,ఏవ = మరొకరకంగా విడుదలే ఉండదు.
ఇదం,అ-సంశయం = ఇది అనుమానం లేని మాట.
జతుకాః,భూరుహేషు=గబ్బిలాలు చెట్లమీద,
ఊర్ధ్వ-అంఘ్రయః,అధః-ముఖాః, లంబంతేఖలు = కాళ్ళు పైకి, తల క్రిందకు
పెట్టుకొని వేలాడుతాయి గదా!
(యేషాం అంఘ్రయః ఊర్ధ్వం తే , ఊర్ధ్వాంఘ్రయః = వేటికి కాళ్ళు పైకో, అవి
ఊర్ధ్వాంఘ్రులు - బహువ్రీహి.
యేషాం ముఖాని అధః ,తే అధోముఖాః = వేటికి ముఖాలు క్రిందకో అవి
అధోముఖాలు - బహువ్రీహి.)
స్వీయాత్,కర్మ-ఫలాత్,న చేత్ = తమ దైన కర్మఫలంవలన కాకపోతే,
అ-హితైః,తథా,బద్ధాః,కిం? = గిట్టనివాళ్ళ చేత అలా కట్టివేయబ్డాయా ఏమి?
( అ-హితాః = హితులు కానివాళ్ళు, శత్రువులు)

29. కట్టడ లేని కాలమునఁ గాదు శుభం బొరు లెంతవారు జే
పట్టినసైన మర్త్యునకు భాగ్యము రాదను టెల్లఁ గల్ల గా
దెట్టని పల్కినస్, దశరథేశవసిష్ఠులు రామమూర్తికిస్
బట్టముఁ గట్టఁ గోరి రది వాయకఁ జేకురె నోటు భాస్కరా!

శా: కీదృగ్వాపి మహాన్ చికీర్షతు శుభం కస్యాపి యత్కించిద,
ప్యాప్నోత్యేవ న నామ తత్ స, సదయం దైవేన దృష్టో న చేత్,
రామస్య త్వభిషేచనం దశరథః ప్రైచ్ఛత్ వసిష్ఠ స్తథా,
కిం తత్ సిద్ధమభూ త్తదా? నియతితో భగ్నం నకిం భాస్కర!

టీక:

కస్య,అపి, కీదృక్, మహాన్,వా,అపి = ఎవడికైనా, ఎలాంటి గొప్పవాడైనా గాని,
యత్ కించిత్ ,అపి,శుభం, చికీర్షతు= ఏ కొంచెమో మేలు చేయగోరవచ్చు గాక!
దైవేన,స-దయం,దృష్టః,న చేత్, సః,తత్,ప్రాప్నోతి నామ,ఏవ = దైవం దయతో
చూడకపోతేగనుక, వాడు దానిని పొందనే పొందడన్నమాట.
( = దైవం చేత దయతో చూడబడకపోతే )
రామస్య,తు,దశరథః,తథా,వసిష్ఠః, అభిషేచనం,ప్రైచ్ఛత్ = రాముడికేమో,
దశరథుడు, అలాగే వసిష్ఠుడు - పట్టాభిషేచనాన్ని కోరుకొన్నాడు/రు.
తదా,తత్,సిద్ధం,అభూత్,కిం? నియతితః,భగ్నం, కిం న ? = అప్పుడు అది (ఆ
అభిషేచనం ) సిద్ధించిందా ఏమి? దైవంవలన చెడిపోలేదా?

30. కానకఁ జేరఁ బోల దతికర్ముడు నమ్మిక లెన్ని చేసినన్
దా నది నమ్మి వానికడ డాయగఁ బోయిన హాని వచ్చు న
చ్చో నది యెట్లనన్, కొరకుఁ జూపుచు నొడ్డిన బోను మేలు గాఁ
బోనని కాన కాసపడి పోవుచుఁ గూలదె కొక్కు భాస్కరా!

శా: నైకా నప్యసతో జనస్య శపథాస్ విశ్వస్య గచ్ఛేన్న తం,
గత్వా తస్య సకాశ మేతి విపదం, నాపక్రమో విద్యతే,
అంతఃపంజరభక్ష్యభక్షణధియా లోలో గతో మూషికః
ప్రాణాపాయముపై తి దుఃస్థలసుఖభ్రాంత్యాః ఫలం భాస్కర!

టీక:

అ-సతః,జనస్య,శపథాస్,న-ఏకాస్,అపి= చెడ్డవాడు ఎన్ని ఒట్లు పెట్టుకొన్నా గాని (= ఒట్లను ఎన్నిటినైనాగాని),

విశ్వస్య,తం,న,గచ్ఛేత్ = నమ్మి వాడి దగ్గరకు వెళ్ళగూడదు.

తస్య ,సకాశం,గత్వా, విపదం,ఏతి = వాడి దగ్గరకు (అలా) పోయి, ఆపదను పొందుతాడు.

అపక్రమః,న,విద్యతే = తప్పుకోవటం అనేది ఉండదు.

అంతః-పంజర-బద్ధ-భక్ష్య-భక్షణ-ధియా,లోలః,గతః,మూషికః = బోనులోని తినే వస్తువును తినే ఉద్దేశంతో ఆశపడి వెళ్ళిన ఎలుక,

దుః-స్థల-సుఖ-భ్రాంత్యా,ప్రాణ-అపాయం,ఉపైతి = చెడు స్థానంలో సుఖంకోసం భ్రాంతి పడి, ప్రాణాపాయాన్ని పొందుతుంది.

31. కాని ప్రయోజనంబు సమకట్టదు తా భువి నెంత విద్య వా
డైనను, దొడ్డరాజుకొడుకైన నదెట్లు, మహేశు పట్టి, వి
ద్యానిధి, సర్వవిద్యలకుఁ దానె గురుండు వినాయకు డట్టి వా-

డేనుగు రీతి  నుండియు న దేమిటి కాడడు పెండ్లి భాస్కరా!

శా: విద్యావానపి రాజసూను రపివా భూరిప్రమాణో ఽపి వా

తత్ ప్రాప్తుం న పటుః ప్రయత్న శతకై, ర్యత్తస్య నో భాగ్యతః,

విద్యానాం ప్రథమో గురుః,స్వయమహో !సాక్షాత్ భవస్యాత్మజో,

హస్తీవాస్తి, స  దారకర్మరహితో విఘ్నేశ్వరో భాస్కర!

టీక:

విద్యావాన్,అపి,రాజసూనుః,అపి వా = చదువు గలవాడు గావచ్చు కాక,

రాజపుత్రుడు గావచ్చు గాక,

భూరి-ప్రమాణః,అపి వా = ఎంతో ఒడ్డు పొడవు ఉన్నవాడు గావచ్చు గాక!

భాగ్యతః,తస్య,యత్,నో,తత్,ప్రాప్తుం= అదృష్టాన్ని బట్టి వానికి ఏది లేదో దానిని

పొందటానికి,

ప్రయత్న-శతకైః,పటుః,న  = నూరులకొద్ది ప్రయత్నాలతోనైన శక్తుడు కాడు.

విద్యానాం,స్వయం,ప్రథమః,గురుః = విద్యలకు తానే తొలిగురువు.

అహో! సాక్షాత్,భవస్య,ఆత్మజః = ఆశ్చర్యం! సాక్షాత్తు శివుని కొడుకు!

హస్తీ,ఇవ,అస్తి =  ఏనుగులాగ ఉంటాడు.

సః,విఘ్నేశ్వరః,దారకర్మ-రహితః = అంతటి ఆ వినాయకుడు, పెండ్లి  లేకుండ

ఉన్నాడు.

32. కామితవస్తుసంపదలు గల్గు ఫలంబొరు లాస పడ్డచో

నేమియుఁ బెట్టడేని సిరి యేటికి నిష్ఫల మున్నఁ బోయినన్,
భ్రామిక పడ్డ లోకులకుఁ బండగ నేమది యెండిపోవగా
నేమి ఫలంబు, చేదు విడ దెన్నటికైన ముసిండి భాస్కరా!

శా: అర్థిభ్యో న దదాతిచేత్, ఫలమివ స్వాప్తశ్రియాం విత్తవాన్,
కింవా ప్రైధితయా ప్యదానగుణిన స్తస్య శ్రియా నష్టయా?
యస్య స్యాత్ కటు కాకమర్దకతరో ర్జాతం ఫలం సర్వదా
తస్మిన్ కిం సఫలే ఫలం?కిమఫలే కస్యాపివా?భాస్కర!

టీక:

విత్తవాన్, స్వ-ఆప్త-శ్రియాం, ఫలం,ఇవ =ధనవంతుడు, తనచేత పొందబడ్డ సంపదలకు ఫలితం అన్నట్లుగా,

అర్థిభ్యః,దదాతి న,చేత్ = అడిగినవాళ్ళకు ఈయకపోతే గనుక,

అ-దాన-గుణినః,తస్య,శ్రియా,ప్రైధితయా,కిం? నష్టయా,కిం? = దానగుణం లేని వాని సంపద బాగా పెరిగితే ఏమి? నశిస్తే ఏమి?

యస్య,కాకమర్దక-తరోః,జాతం,ఫలం,సర్వదా,కటు,తస్మిన్= ఏ ముసిడి చెట్టుకైతే పుట్టిన పండు ఎప్పుడూ చేదుగా ఉంటుందో,ఆ ముసిడిచెట్టు ( సతి సప్తమి)

సఫలే,కస్య,అపి,వా,కిం,ఫలం? విఫలే,కస్య,అపి,వా,కిం,ఫలం?= పండ్లతో ఉంటే ఏవడికి మాత్రం ఏం లాభం?పండ్లతో లేకుంటే ఎవడికి మాత్రం ఏంలాభం?

33. కారణమైన కర్మములు కాక దిగంబడ వెన్ని గొందులన్
దూరిన నెంతవారలకుఁ, దొల్లి బరీక్షితు శాపభీతుడై
వారధి నొప్పు నుప్పరిగపైఁ బదిలంబుగ డాగి యుండియున్
గ్రూరభుజంగదంతహతిఁ గూలడె లోకులెరుంగ భాస్కరా!

శా: భోక్తవ్యం విహితం యదస్తి విధినా, భోగ్యం ధ్రువం తజ్జనైః,
యావద్భిశ్చ మహద్భి రుత్కటబలై ర్గుప్తై శ్చ దుర్గస్థలే
గుప్తః శాపభయేన సౌధశిరసి స్థిత్వా పరీక్షిత్, జనే-
ష్వగ్రే సత్సు చ తక్షకేణ ఫణినా దష్టో హతో భాస్కర!

టీక:

జనైః,భోక్తవ్యం,యత్,విధినా,విహితం,అస్తి,తత్ = జనులచేత అనుభవించబడవలసినది అని ఏదైతే దైవం చేత నియమింపబడి ఉంటుందో,అది,

ఉత్కట-బలైః,యావద్భిః,మహద్భిః,చ = పెల్లు బలం గల ఎంత గొప్పవారైనా,

దుర్గ-స్థలే,గుప్తైః,చ = పోరాని చోటుల దాగిఉన్నవారైనా,

జనైః,ధ్రువం,భోగ్యం = జనులు తప్పక అనుభవించవలసినదే (=అది వారిచేత అనుభవింపబడ వలసినదే).

శాప-భయేన,సౌధ-శిరసి.గుప్తః,స్థిత్వా,పరీక్షిత్ = శాపభయంతో మేడ పై కొనన దాగుకొనిఉండి, పరీక్షిత్తు,

అగ్రే,జనేషు,సత్సు,తక్షకేన,ఫణినా,దష్టః,హతః = ఎదురుగా జనం ఉండగానే,తక్షకుడనే పాముచేత కరవబడి చంపబడ్డాడు.

34. కులమున నక్కడక్కడ నకుంఠితధార్మికు డొక్కడొక్కడే
కలిగెడుఁగాక, పెందరచు గల్గగ నేరరు, చెట్టుచెట్టునస్
గలుగగ నేర్చునే గొడుగుకామలు చూడగ నాడనాడ నిం
పలరగ నొక్కటొక్కటి నయంబునఁ జేకురుఁగాక భాస్కరా!

శా: జాయంతే విరళాః కులే మహతి చా, ప్యేకో உత్ర తత్రైక ఇ-
త్యంత్యంతస్థిరధర్మమార్గచరణా లోకాః, న సర్వత్ర తే;
ప్రాప్యం దారు తరౌ తరౌ చ నహి తత్ యచ్ఛత్రదండోచితం
ద్వేత్రాణాం విపినే క్వచి ద్వటపినాం సంజాయతే భాస్కర!

టీక:

అత్యంత-స్థిర-ధర్మ-మార్గ-చరణాః = కడు నిలుకడ ఉన్న ధర్మాచరణం గలవాళ్ళు,

మహతి,కులే,చ,అత్ర,ఏకః,తత్ర,ఏకః,ఇతి,విరళః,జాయంతే = గొప్ప వంశంలోనైనా, ఇక్కడ ఒకడు అక్కడ ఒకడు అని, అరుదుగా పుట్టుతారు.

తే,సర్వత్ర,న = వాళ్ళు ( ఆ ధర్మమార్గంలో స్థిరంగా నడచే వాళ్ళు), అంతటా ఉండరు.

యత్,ఛత్ర-దండ-ఉచితం,తత్,దారు = గొడుగు కామకు తగిన కర్ర,

విపినే,తరౌ,తరౌ,చ, జాయతే, నహి = అడవిలో ప్రతి చెట్టునా పుట్టదు గదా!
క్వచిత్,ద్విత్రాణాం, విటపినాం, తత్,జాయతే = ఎక్కడన్న ఒకటి రెండు చెట్లకు అది ( ఆ గొడుగు కర్ర) పుట్టుతుంది.

35. క్రూరమనస్కులౌ పతులఁ గొల్చి వసించిన మంచివారికిన్
వారి గుణంబె పట్టి చెడు వర్తన వాటిలు, మాధురీజలో
దారలు గౌతమీముఖమహానదు లంబుధిఁ గూడినంతనే
క్షారముఁ జెందవే మొదలి కట్టడ లన్నియుఁ దప్పి భాస్కరా!

శా: దౌష్ట్యం యాంతి గుణాః సతామపి సదా క్రూరప్రభోః సేవినాం,
తేషాం వర్తనమప్యసత్ పరిణమత్యస్యైవ రాజ్ఞో యథా;
గౌతమ్యాదిమహాసరిత్సు మధురం నీరం స్వభావాత్, పున-,
స్తాసాం వారిధిసంగమాత్ భవతి తత్ క్షారం న కిం భాస్కర!

టీక:

సదా,క్రూర-ప్రభోః,సేవినాం,సతాం,గుణాః,అపి, దౌష్ట్యం,యాంతి= ఎప్పుడూ క్రూరరాజును సేవించే మంచివాళ్ళ లక్షణాలు కూడ,చెడుతనాన్ని పొందుతాయి.
తేషాం,వర్తనం,అపి,తస్య,రాజ్ఞః,యథా,ఏవ,పరిణమతి = వాళ్ళ ప్రవర్తనంకూడ, ఆ రాజుయొక్క ప్రవర్తనలాగానే మారుతుంది.
గౌతమీ-ఆది-మహత్-సరిత్సు,నీరం,స్వభావాత్.మధురం = గోదావరి మొదలైన పెద్ద నదులలోని నీరు, స్వభావాన్నిబట్టి తీయనిది.

పునః,తాసాం,వారిధి-సంగమాత్,తత్,క్షారం,భవతి నకిం? = మరి, వాటి సముద్రసంగమంవలన, ఆ నీరు ఉప్పుగా కావటం లేదా!

36. గిట్టుట కేడఁ గట్టడ లిఖించునొ యచ్చటగాని యొండుచోఁ
బుట్టదు చావు, జానువుల పున్కల నూడిచి కాశిఁ జావఁ గాల్
గట్టిన శూద్రకుస్ భ్రమలఁ గప్పుచుఁ దద్విధి గుర్రమౌచు నా
పట్టున గొంచు మర్రికడఁ బ్రాణము వాపెఁ గదయ్య భాస్కరా!

శా: దైవం యస్య జనస్య శాస్తి మరణం యస్మిన్ ప్రదేశే, స్థలే
తస్మిన్నేవ మృతిం స యాతి, నతుఖ,ల్వన్యత్ర కుత్రాపి వా
కాశ్యా మిచ్ఛతి శూద్రకే నిజమృతిం  ఛిన్నాత్మజానౌ, విధిః
నీత్వాం తం తురగాకృతి ర్వనవటే మృత్యుం వ్యధాత్ భాస్కర!

టీక:

యస్య,జనస్య,మరణం,యస్మిన్,ప్రదేశే,దైవం,శాస్తి =ఏ మనిషికి చావును ఏ ప్రదేశంలో దైవం నియమిస్తుందో,

తస్మిన్,స్థలే,ఏవ,సః,మృతిం,యాతి = ఆ స్థలంలోనే అతడు చావును పొందుతాడు.

అన్యత్ర,కుత్ర,అపి,వా,న,ఖలు = మరొక చోట ఎక్కడో కాదు సుమా!

శూద్రకే,నిజ-మృతిం,కాశ్యాం,ఇచ్ఛతి, ఛిన్న-ఆత్మ-జానౌ = శూద్రకుడు, తన చావును కాశిలో కోరుకొని,తన మోకాళ్ళను తెగవేసుకొని ఉండగా(సతిసప్తమి)

తురగ-ఆకృతిః,విధిః,తం,నీత్వా,వన-వటే,మృత్యుం,వ్యధాత్ = గుర్రం రూపంలో ఉన్న విధి అతడిని తీసుకొనిపోయి, అడవిలో మర్రిచెట్టుక్రింద చావును కలిగించింది.

శూద్రకుడు అనే రాజు కాశిలోనే చస్తానని పట్టుబట్టి, కాశికి పోయి, మరెక్కడకూ పోవటానికి వీలు లేకుండా మోకాలి చిప్పలను నరకుకొని ఉన్నాడట! ఆ దినాలలోనే కాశీరాజు దగ్గరకు ఒక అశ్వవణిజుడు తెచ్చిన ఒక మకురు గుర్రం గుర్రం ఎవరికీ లొంగలేదట. దానిని వశం చేసుకొనేవారు తన కొలువులో లేకపోవటంతో ఆ రాజు అవమానపడ్డట్లు తలచాడట! శూద్రకుడి అశ్వహృదయపాండిత్యాన్నిగురించి ఎవరో కాశీరాజుకు చెప్పారట! రాజు శూద్రకుడిని పిలచి ఆ గుర్రాన్ని వినయించుమని చెప్పాడట! తోటి రాజు మాట త్రోసివేయలేక కుంటికాళ్ళతోనే శూద్రకుడు ఆ గుర్రాన్ని ఎక్కాడట. అది దురుసుగా పరుగు అందుకొని, ఎంత నియమించినా ఆగకుండా ఒక అడవిలోనికి ఉరికి అక్కడ ఒక పెద్ద మర్రిచెట్టును ఢీకొట్టిందట. దానితో శూద్రకుడు ఆ చెట్టుక్రిందనే చనిపోయాడట. ఈ కథ ఎక్కడిదో నాకు తెలియదు. ఒక పాత ముద్రణలో వివరణగా వ్రాసినదానిని ఇక్కడ ఇచ్చాను.

37. ఘనబలసత్త్వమచ్చుపడ గల్గినవానికి హాని లేనిచోఁ
దన దగు సత్త్వమే చెరుచుఁ దన్ను, నదెట్లన నీరు లావుగాఁ
గను వసియించినన్ జెరువుగట్టకు నత్తము చాలకున్నచో
గనుమలు పెట్టి నట్ట నది గండి తెగంబడకున్నె భాస్కరా!

శా: అన్యేభ్యో యది నాస్తు నామ బలినో లోకస్య కేభ్యో ఽపి వా,
స్వీయాదేవ బలాత్ భవిష్యతి విపత్ ప్రాయేణ తస్య ధ్రువం,
ఉత్కూలాంబుకదుష్ప్రవేశతరణః పూర్ణ స్తటాకః, స్వయం
నిర్నీరో భవతి స్వనీరబలనిర్భిన్నే తటే భాస్కర!

టీక:

బలినః,లోకస్య = బలవంతుడైన వానికి,

అన్యేభ్యః,కేభ్యః,అపి వా,యది,విపత్,న,అస్తు,నామ = ఇతరులు

ఎవరివలననైనా కీడు లేకపోతే ఒకవేళ లేకపోవచ్చు గాక!

ప్రాయేణ,తస్య, స్వీయాత్,బలాత్,ఏవ,ధ్రువం,విపత్,భవిష్యతి = తరచుగా

వాడికి తన సొంత వలంవలననే తప్పక కీడు కలుగుతుంది.

ఉత్కూల-అంబుక-దుష్ప్ర వేశ-తరణః = ఒడ్డులను రాచుకొంటున్న నీటితో,

లోపలకు దిగటమూ దాటటమూ కష్టమై ఉన్న

పూర్ణః,తటాకః = నిండు చెరువు,

స్వ-నీర-బల-నిర్భిన్నే,తటే = తన నీటి ధాటికి కట్ట తెగగా ( సతి సప్తమి)

స్వయం, నిః-నీరః,భవతి = తనకు తానే నీరు లేనిదిగా ఔతుంది.

( ఉత్కూల-అంబుకః, దుష్ప్ర వేశ-తరణః,నిర్నీరః - మూడూ బహువ్రీహులు)

38. ఘను డగు నట్టివాడు నిజకార్యసముద్ధరణార్థమై మహిం
బనివడి యల్పమానవుని౯ బ్రార్థన చేయుట తప్పుగాదుగా,

యనఘుతఁ గృష్ణజన్మమున నా వసుదేవుడు మీదటెత్తుగాఁ
గనుగొని గాలిగాని కడ కాళ్ళకు మ్రొక్కడె నాడు భాస్కరా!

శా: నిశ్చిత్యావసరార్థ ఇత్యనునయన్నల్పే ఽపి లోకే భృశం
కార్యార్థీ మతిమాన్ క్వచిత్తు వినయం సందర్శయేత్కిం తతః?
హస్తాభ్యాం వసుదేవ ఏవ జగృహే పాదౌ ఖరస్య స్వయం
మా రావీరితి కృష్ణజన్మసమయే సంప్రార్థయన్ భాస్కర!

టీక:

కార్య-అర్థీ,మతిమాన్ = తన పని సాధించుకోగోరే బుద్ధిమంతుడు,
అవసర-అర్థః,ఇతి ,నిశ్చిత్య = సమయానికి తగ్గది అని నిశ్చయించుకొని,
క్వచిత్,తు,అల్పే,లోకే,అపి,అనునయన్,వినయం,సందర్శయేత్ =
ఒక్కొక్కచోట, అల్పుడైనవాని పట్ల కూడ, అణకువను చూపాలి.
తతః,కిం? = దానివలన ఏమౌతుంది? ( = అది తప్పు కాదు)
కృష్ణ-జన్మ-సమయే,స్వయం,వసుదేవః,ఏవ = కృష్ణుడు పుట్టిన వేళ,
సాక్షాత్తు వసుదేవుడే,
'మా రావీః ' ఇతి, సంప్రార్థయన్ = ' కూయవద్దు' అని, బతిమాలుతూ,
హస్తాభ్యాం, ఖరస్య, పాదౌ, జగృహే = రెండు చేతులతో గాడిద రెండు కాళ్ళూ
పట్టుకొన్నాడు.
మూలంలో గాడిద అనటానికి ' గాలిగాడు' అని ఒక చక్కటి మాట అన్నాడు
కవి. నాకు తెలిసి గురుతు ఉన్నంతలో, ఈ మాటను మరొకచోట నేను

చూడలేదు.

కృష్ణుడు పుట్టినప్పుడు, ఎవరికి తెలియకుండా వసుదేవుడు ఆ శిశువును తానున్న చెరసాలనుండి వ్రేపల్లె చేర్చిరావటానికి అనువుగా, పశుపక్షులు తప్ప అందరూ విష్ణుమాయవలన నిద్రావస్థలో ఉన్నారట. వసుదేవుడు శిశువుతో చెరనుండి బయటకు వస్తున్నప్పుడు, ఒక గాడిద ( గాడిద రూపంలోని రాక్షసుడో) జంతువు గాబట్టి నిద్రలో పడకుండ మేలుకొని ఉండి, అరవబోయిందనీ, అది అరిస్తే ఎవరైనా లేస్తారేమో అని భయపడి వసుదేవుడు దాని కాళ్ళు పట్టుకొని దానిని 'అరవవద్దు.' అని వేడుకొన్నాడని ఒక కథ చెప్పుకొంటారు జనం.

ఇది భాగవతంలో లేదుగాని, దీనినిబట్టే లోకంలో, 'వసుదేవుడంతటి వాడు గాడిదకాళ్ళు పట్టుకొన్నాడు.' అనే సామెత పుట్టింది.

39. ఘనుడొకవేళఁ గీడ్పడినఁ గ్రమ్మర నాతని లేమి వాపగాఁ
గనుగొన నొక్క సత్ప్రభువు గాక నరాధము లోపరెందరున్,
బెను చెరు వెండినట్టి తరిఁ బెల్లున మేఘుడుకాక నీటితోఁ
దనుపఁ దుషారముల్ శతశతంబులు జాలునటయ్య భాస్కరా!

శా: ఆఢ్యో దీనదశాం జనో యది గతః కేనాపివా హేతునా
తస్మాదాఢ్యతరో ఘనో హరతి తద్దైన్యం న నైకే ౨ధమాః
ఆసారైః పర మబ్ద ఏవ విపులం శుష్కం తటాకం పునః

**శక్తః పూరయితుం, తుషారశతకైః కిం శక్యతే భాస్కర!**

**టీక:**

**ఆఢ్యః,జనః,యది,కేన,హేతునా,అపి,వా,దీన-దశాం,గతః = సంపన్నుడైన వాడు, ఏదో ఒక కారణంతో బీద దశను పొందితే కనుక,**

**తస్మాత్,ఆఢ్యతరః,ఘనః,తత్-దైన్యం,హరతి = అతడికంటె సంపన్నతరుడైన గొప్పవాడు అతడి లేమిని పోగొట్టుతాడు.**

**న-ఏకే,అధమాః,న = పెక్కురు అల్పులు కాదు ( లేమిని పోగొట్టేది) .**

**శుష్కం,విపులం,తటాకం,పునః,పూరయితుం =ఎండిన పెద్ద చెరువును మరల నింపటానికి**

**ఆసారైః,పరం,అబ్దః,ఏవ,శక్తః = జడివానలతో కేవలం మేఘుడే సమర్థుడు.**

**తుషార-శతకైః,శక్యతే,కిం = నూరులకొద్దీ మంచునీటి చుక్కలతో శక్యమౌతుందా ? ( తుమున్ మీద తృతీయతో శక్ఌ ధాతువు కర్మణి)**

**40.** **చంద్రకళావతంసు కృప చాలనినాడు మహాత్ముడైనఁ దా**
**సాంద్రవిభూతిఁ బాసి యొక జాతివిహీనునిఁ గొల్చియుంట యో**
**గీంద్రనుతాంఘ్రిపద్మ మతిహీనత నొందుట కాదుగా, హరి**
**శ్చంద్రుడు వీరబాహుని నిజంబుగఁ గొల్వడె నాడు భాస్కరా!**

**శా:** **నిస్తేజాః భగవత్కృపాపగమనా న్నీచం మహాన్ సేవతే;**
**హైన్యం నామ న తేన తస్య మహత, స్తత్కాలయోగ్యం హి తత్,**

విశ్వామిత్రమునీంద్రతంత్రవివశో భ్రష్టః స్వరాజ్యాత్, హరి-

శ్చంద్రో ఽసేవత వీరబాహు మవరం సంవత్సరం భాస్కరః

టీక:

భగవత్-కృపా-అపగమనాత్,నిః-తేజాః,మహాన్ = దేవుని దయ తప్పటంవలన నిస్తేజుడైన గొప్పవాడు,

నీచం,సేవతే = అల్పుడిని సేవిస్తాడు.

తేన,తస్య,మహతః, హైన్యం నామ,న = దానివలన (ఆ సేవించటంవలన) ఆ గొప్పవాడికి తక్కువదనం అంటూ ఏమీ కాదు.

తత్,తత్-కాల-యోగ్యం,హి = అది, ఆ సమయానికి తగ్గది కదా మరి!

విశ్వామిత్ర-మునీంద్ర-తంత్ర-వివశః,హరిశ్చంద్రః = విస్వామిత్రమహర్షి పన్నుగడకు లోబడి అశక్తుడైన హరిశ్చంద్రుడు,

స్వ-రాజ్యాత్,భ్రష్టః,అవరం,వీరబాహుం,సంవత్సరం,అసేవత = తన రాచరికంనుండి భ్రష్టుడై, తనకంటె తక్కువవాడైన వీరబాహువును ఏడాది పాటు కొలిచాడు.

41. చక్కఁ దలంపగా విధివశంబున నల్పునిచేతనైనఁ దా

జిక్కి యవస్థలం బొరలుఁ జెప్పగరాని మహాబలాఢ్యుడున్

మిక్కిలి సత్త్వసంపదలు మీరిన గంధగజంబు మావటీ

డెక్కి యదల్చి కొట్టి కుదియించిన నుండదె యోర్చి భాస్కరా!

**శా: అల్పస్యా ప్యసమో వశో విధివశాత్ భూత్వా బలీ క్లిశ్యతే**
**శక్తో ౽ ప్యప్రతికార ఏవ సహతే తత్ప్రాపితాం దుర్దశాం,**
**ఆరూఢస్య వశే స్థితో గిరిసమో౽ప్యాధోరణస్యాసకృత్**
**తస్యైవాంకుశతాడనాని సహతే మత్తో గజో భాస్కర!**

టీక:

అ-సమః,బలీ,విధివశాత్,అల్పస్య,అపి,వశః,భూత్వా,క్లిశ్యతే = సాటిలేని బలవంతుడు, దైవవశాత్తు, (తనకంటె) తక్కువవాడికి కూడ వశుడై, కష్టపడుతాడు.

తత్-ప్రాపితాం,దుః-దశామ్,శక్తః,అపి,అ-ప్రతికారః,ఏవ,సహతే = వాడు పొందించిన దుర్దశను, తాను శక్తుడైనప్పటికీ, ఎదురు చేయకుండనే సహిస్తాడు.

మత్తః,గజః,గిరి-సమః,అపి = మదించిన ఏనుగు, కొండంతది ఐనప్పటికీ, ఆరూఢస్య,ఆధోరణస్య,వశే,స్థితః=తనపైన ఎక్కిన మావటికి లోబడి ఉండి, తస్య,ఏవ,అంకుశ-తాడనాని,అసకృత్,సహతే = ఆ మావటివాని అంకుశపు తాపులనే పెక్కుసార్లు భరిస్తుంది.

**42. చదువది యెంత గల్గిన రసజ్ఞత యించుక చాలకున్న నా**
**చదువు నిరర్థకంబు గుణసంయుతు లెవ్వరు మెచ్చరెచ్చటస్,**
**బదనుగ మంచి కూర నలపాకము జేసిననైన నందు నిం**

**పొదవెడు నుప్పు లేక రుచి పుట్టగ నేర్చునటయ్య భాస్కరా!**

**శా: విద్యా సా మహితా ఒ్తువా రసికతాహీనస్య విద్యావతో**

**విద్వద్భి ర్గుణవద్భి రీషదపివా నైవాదృతా క్వాపి వా**

**శాకం స్యా న్నలభీమతుల్యనిపుణై ర్వా సంస్కృతం పాచకైః ,**

**హీనం చే ల్లవణేన తస్య తు రసో నో జాయతే భాస్కర!**

టీక:

రసికతా-హీనస్య,విద్యావతః,విద్యా,మహితా,అస్తు,వా = రసికత లేని విద్వాంసుడి చదువు, ఎంతో గొప్పది కావచ్చు గాక!

గుణవద్భిః,విద్వద్భిః,సా = గుణవంతులైన విద్యావంతులచేత అలాంటి విద్య, క్వ,అపి,వా,ఈషత్,అపి,వా, న,ఆదృతా,ఏవ = ఎక్కడగూడ కొంచెం గూడ, ఆదరింపబడదు.

శాకం = కూర,

నల-భీమ-తుల్య-నిపుణైః,పాచకైః,సంస్కృతం,స్యాత్,వా = నలుడితోను భీముడితోను సాటి ఐన వంటవాళ్ళచేత వండబడ్డది కావచ్చు గాక!

లవణేన,హీనం,చేత్, తస్య,తు,రసః,నో,జాయతే = ఉప్పు తక్కువ ఐతే గనుక, దానికి రుచి మాత్రం పుట్టదు.

**43. చాల పవిత్రవంశమున సంజనితుండగునేని యెట్టి దు**

**శ్శీలునినైనఁ దత్కులవిశేషముచే నొక పుణ్యు డెంతయుస్**

**దాలిమి నుద్ధరించును,సుధానిధిఁ బుట్టగఁగాదె శంభుడా**

**హాలహలానలంబు గళమందు ధరించుట పూని భాస్కరా!**

**శా: జాతశ్చే ద్విమలే కులే పరమదుఃశీలో ఽపి నీచో ఽపి వా,**

**పూజ్యః కో ఽపి తముద్ధర త్యురుదయో దృష్ట్వా ఽపి తస్యాన్వయం,**

**లోకధ్వంససముద్యతో ఽపి దయయా క్షీరాబ్ధిజః శంభునా**

**భ్రాతేందోరితి ధార్యతే నిజగళే హాలాహలో భాస్కర!**

టీక:

పరమ-దుః-శీలః,అపి,నీచః,అపి,వా = కడు చెడు నడత వాడే కావచ్చు గాక! నీచుడే కావచ్చు గాక!

విమలే,కులే,జాతః,చేత్ = స్వచ్ఛమైన వంశంలో పుట్టినవాడైతే గనుక,

తస్య,అన్వయం,దృష్ట్వా,అపి = వాడి వంశాన్ని చూచి ఐనా

ఉరు-దయః,పూజ్యః,కః,అపి, తం,ఉద్ధరతి = బాగా దయగల ఏ మాన్యుడో వాడిని ఉద్ధరిస్తాడు.

హాలాహలః,లోక-ధ్వంస-సముద్యతః,అపి = హాలాహలం, లోకాలను నాశనం చేయటానికి ఉద్యుక్తమైనదైనప్పటికి,

క్షీర-అబ్ధి-జః, ఇందోః,భ్రాతా, ఇతి = పాలసముద్రంలో పుట్టింది అని, చంద్రుడికి తోబుట్టువు అని,

దయయా,శంభునా,నిజ-గళే,ధార్యతే - దయతో శివుడిచేత తన గొంతులో

ధరించబడుతున్నది.

**44. చేరి బలాధికుం డెరిగి చెప్పిన కార్యము జేయకుండినన్**
**బారము ముట్టలే డొక నెపంబునఁ దాఁ జెడు నెట్టి ధన్యుడున్**
**బోరక పాండుపుత్త్రులకు భూస్థలి భాగము బెట్టుమన్న కం**
**సారిని గాకు సేసి చెడడాయెనె కౌరవభర్త భాస్కరా!**

**శా: శక్తస్యాపి హితైషిణో న వచనం కార్యేషు గృహ్ణాతి యో,**
**నశ్యత్యేవ,శుభం న గచ్ఛతి,మహాన్ యావాన్ బలీ వాఽపి సః,**
**మా యుధ్యస్వ పృథాసుతార్ధధరణీం దేహీతి వాక్యం హరేః**
**అశ్రుత్వా క్షయమాప, తద్గ్రహణధీ ర్దుర్యోధనో భాస్కర!**

టీక:

కార్యేషు, హితైషిణః,శక్తస్య,అపి,వచనం,యః,న,గృహ్ణాతి,సః = పనులపట్ల, తన మేలు గోరే శక్తిమంతుడి మాటను సైతం ఎవడైతే పట్టించుకోడో,వాడు,

యావాన్,బలీ,వా,అపి, శుభం,న,గచ్ఛతి,నశ్యతి,ఏవ = ఎంత బలవంతుడైనా కాని, మేలును పొందడు, తప్పక నశిస్తాడు.

'మా,యుధ్యస్వ,పృథాస్సుత-అర్ధ-ధరణీం,దేహి' = ' యుద్ధం చేయకు. కుంతి కొడుకుల అర్ధరాజ్యం ఇవ్వు.'

ఇతి,హరేః,వాక్యం,అశ్రుత్వా = అని అన్న కృష్ణుడి మాటను వినక,

తత్-గ్రహణ-ధీః,దుర్యోధనః,హతః = ఆ కృష్ణుడిని బంధించే ఆలోచన తాల్చిన

దుర్యోధనుడు, హతుడైనాడు.

**45. చేసిన దుష్టచేష్ట నది చెప్పక నేర్పునఁ గప్పిపుచ్చి తా**
**మూసిన యంతటన్ బయలు ముట్టక యుండ, దదెట్లు, రాగిపై**
**బూసిన బంగరున్ జెదరిపోవఁ గడంగిన నాడునాటికిన్**
**దాసిన రాగి గానఁబడదా జనులెల్ల నెరుంగ భాస్కరా!**

**శా: దుష్కార్యం కృత మప్రకాశ్య కుశలః ప్రచ్ఛాద్య దుష్టోఽస్తి చేత్,**
**ఆవిర్భూయ బహిః కథంచిదపి త ల్లోకైః స్వయం జ్ఞాస్యతే**
**తామ్రస్యోపరి హేమ లిప్త మపి తద్గోపాయితుం, దృశ్యతే**
**కాలే గచ్ఛతి తామ్రమేవ హి బహిర్లేపే గతే భాస్కర!**

టీక:

దుష్టః,కృతం,దుః-కార్యం,అ-ప్రకాశ్య = చెడ్డవాడు, చేసిన తప్పు పనిని వెలిబుచ్చక,

కుశలః, ప్రచ్ఛాద్య,అస్తి,చేత్ = నేర్పరి ఐ కప్పిపుచ్చి ఉంచితే గనుక,

తత్, కథం చిత్ అపి, స్వయం, బహిః,ఆవిర్భూయ,లోకైః,జ్ఞాస్యతే = అది,ఏదో ఒక రకంగా దానికదే బయటకు వెల్లడి ఐ, జనానికి తెలుస్తుంది

(లోకైః,జ్ఞాస్యతే = జనులచేత తెలిసికొనబడును)

తామ్రస్య,ఉపరి,తత్,గోపాయితుం,హేమ,లిప్తం,అపి = రాగిమీద, దానిని కప్పిపుచ్చటానికి బంగారం పూయబడ్డప్పటికి,

కాలే,గచ్ఛతి,బహిః-లేపే,గతే,తామ్రం,ఏవ,దృశ్యతే,హి= కాలం గడుస్తుండగా (సతి సప్తమి),పై పూత పోగా (సతి సప్తమి), రాగే కనబడుతుంది కదా!

**46.** **తగిలి మదంబుచే నెదిరిఁ దన్ను నెరుంగక దొడ్డవానితోఁ**
**బగఁగొని పోరుటెల్ల నతి పామరుడై చెడుటింతెకాక, తా**
**నెగడి జయింపనేరడది నిక్కము తప్పదు ధాత్రిలోపలన్**
**దెగి యొక కొండతోఁ దగరు దీకొని తాకిన నేమి భాస్కరా!**

**శా:** **అజ్ఞాత్వా ప్రథమం పరాత్మబలయో ర్భేదం తు, వైరం వహన్**
**ఔద్ధత్యా ద్యది యుధ్యతే బలవతా, జేతైవ నో, నశ్యతి.**
**మేషః కేవలనైజరోషణతయా మత్వా గిరిం వైరిణం**
**మూర్ధ్నా ఘ్నన్ స్వయ మేవ యాతి నిధనం,శైలస్య కిం భాస్కర!**

**టీక:**

**పర-ఆత్మ-బలయోః,భేదం,ప్రథమం,అ-జ్ఞాత్వాతు= తన బలానికి, ఇతరుల బలానికి ఉన్న వారను ముందుగా తెలుసుకోకుండ,**

**వైరం,వహన్ = పగ బూనుతూ ( పూనుతున్నవాడై) ,**

**ఔద్ధత్యాత్. బలవతా,యుధ్యతే,యది=మిడిసిపాటుకొద్దీ బలవంతుడితో పోరాడితే గనుక,**

**జేతా,నో,ఏవ,నశ్యతి = గెలవనే గెలవడు. నశిస్తాడు.**

**మేషః,కేవల-నైజ-రోషణతయా, గిరిం,వైరిణం,మత్వా = గొర్రె, తన స్వభావమైన**

**పౌరుషంకొద్దీ, కొండను తన శత్రువని తలచి,**

**మూర్ధ్నా,ఘ్నన్,స్వయం,ఏవ,నిధనం,యాతి = తలతో ఢీకొట్టుతూ**

**( =కొట్టుతున్నదై), తానే మరణాన్ని పొందుతుంది.**

**శైలస్య,కిం? = కొండకు ఏమౌతుంది?**

**47. తడవగరాదు దుష్టగుణుఁ దత్త్వమెరుంగక యెవ్వరైన నా**
**చెడు గుణ మిట్లు వల్వదని చెప్పిన గ్రక్కునఁ గోపచిత్తుడై**
**కడుఁ దెగఁజూచుగా, మరుగఁ గాగిన తైలము నీటిబొట్టు పైఁ**
**బడునెడ నా క్షణం బెగసి భగ్గున మండక యున్నె భాస్కరా!**

**శా: దుష్టం నైవ పరామృశే దవిదితే తస్యస్వభావే జనః,**
**దౌష్ట్యం న త్యజతి త్యజేతి కథితే, హంతి క్రుధా ప్రత్యుత**
**సంతప్తే యది వారి సంపతతి చేత్ తైలే, న శైత్యం తత-**
**స్తైలం యాతి, పునః సముజ్జ్వలతి, తన్నష్టం జలం భాస్కర !**

టీక:

దుష్టం,తస్య,స్వభావే,అవిదితే,న ఏవ,పరామృశేత్ = చెడ్డవాడిని, వాడి స్వభావం తెలియకుండ (సతి సప్తమి) కదలించుకోనే కూడదు.

త్యజ,ఇతి,కథితే,దౌష్ట్యం,న త్యజతి = 'వదలు' అని చెప్పితే ( =చెప్పబడగా, సతి సప్తమి), దుష్టత్వాన్ని వదలడు.

ప్రత్యుత,క్రుధా,హంతి = పైపెచ్చు,కోపంతో చంపుతాడు.

సంతప్తే,తైలే,యది వారి,సంపతతి,చేత్ = బాగా క్రాగిన నూనెలో,ఒక వేళ నీరు పడినట్లైతే,

తతః,తైలం,శైత్యం,న యాతి = దానివలన, నూనె చల్లదనాన్ని పొందదు.

పునః,సముజ్జ్వలతి.తత్,జలం,నష్టం = మరీ ఎగసి మండుతుంది. ఆ పడ్డ నీరు కనబడకుండ పోతుంది.

**48. తనకు ఫలంబు లేదని యెదం దలపోయడు కీర్తిఁ గోరు నా**
**ఘనగుణశాలి, లోకహితకార్యము మిక్కిలి భారమైన మే**
**లనుకొని పూను, శేషుడు సహస్రముఖంబుల గాలిఁ గ్రోలి తా**
**ననిశము మోవడే మరి మహాభరమైన ధరిత్రి భాస్కరా!**

**శా: కీర్త్యర్థీ యతతే పరార్థ మనిశం వాంఛన్ ఫలం నాత్మనే,**
**సర్వైః స్వైః రపి సాధనైః పరహితం రక్తో హి కర్తుం మహత్,**
**శేషో నాగపతిః సహస్రవదనై ర్వాయుం పిబన్, దుర్భరం**
**బిభ్రత్యేవ సహస్రమూర్ధభి రహో భారం భువో భాస్కర!**

టీక:

కీర్తి-అర్థీ,ఆత్మనే,ఫలం,న, వాంఛన్= కీర్తినికోరేవాడు, తనకొరకు ఫలితాన్ని కోరకుండ,

అనిశ్సం,పర-అర్థం,యతతే ఎప్పుడూ ఇతరులకోసం ప్రయత్నిస్తాడు.

స్వైః,సర్వైః,సాధనైః,అపి, మహత్,పర-హితం,కర్తుం,రక్తః = తన సర్వసాధనాలతోటి, గొప్ప పరోపకారం చేయటానికి ఇష్టపడుతాడు,

నాగ-పతిః,శేషః,సహస్ర-వదనైః,వాయుం,పిబన్ = నాగరాజు శేషుడు, వేయి మొగాలతో గాలిని పీలుస్తూ,

సహస్ర-మూర్ధభిః,దుర్భరం,భువః,భారం,బిభ్రతి,ఏవ అహో! = వేయి తలలతో, దుర్భరమైన భూభారాన్ని మోస్తూనే ఉన్నాడు. ఆశ్చర్యం!

**49. తనకు నదృష్టరేఖ విశదంబుగఁ గల్గినఁగాని లేనిచో**
**జనునకు నెయ్యెడన్ బరుల సంపద వల్ల ఫలంబు లేదుగా,**
**కనుగవ లెస్సగాఁ దెలివి గల్గినవారికిఁ గాక గ్రుడ్డికిన్**
**గనుపడు నెట్లు వెన్నెలలు గాయగ నందొక రూపు భాస్కరా!**

**శా: అన్యేషా మపి సంపదాం ఫలముపైత్యుచ్చై ర్జనో భాగ్యవాన్,**
**భాగ్యం యస్య న తస్య నేషదపివా కస్యాపి వా సంపదః,**
**జ్యోత్స్నాయాం స బహూని పశ్యతి జనో వస్తూని యస్యాస్తి దృక్,**
**కిం రూపం? కిము వస్తు? దృగ్విరహితః కిం వీక్షతే? భాస్కర!**

టీక:

ఉచ్చైః,భాగ్యవాన్,జనః = బాగా అదృష్టవంతుడైన వాడు,

అన్యేషాం,సంపదాం,ఫలం,అపి ఉపైతి = ఇతరుల సంపదల ఫలితాన్ని కూడ పొందుతాడు.

యస్య, భాగ్యం,న,తస్య = ఎవడికైతే అదృష్టం లేదో వాడికి,

కస్య,అపి,సంపదః, వా,ఈషత్,ఫలం,అపి,న = ఎవరి సంపదయొక్క ఫలితం కూడ రవ్వంత ఐనా ఉండదు.

యస్య,దృక్,అస్తి,సః,జనః,జ్యోత్స్నా యాం,బహూని,వస్తూని,పశ్యతి = ఎవడికైతే చూపు ఉంటుందో వాడు, వెన్నెలలో ఎన్నో వస్తువులను చూస్తాడు.

దృక్-విరహితః, రూపం కిం? వస్తు కిము? కిం వీక్షతే? = చూపు లేనివాడు, రూపాన్ని చూస్తాడా! వస్తువును చూస్తాడా! ఏమి చూస్తాడు!

**50.** **తాలిమి తోడుతన్ దగవు తప్పక నేర్పరి యొప్పుతప్పులన్**
**బాలన సేయుఁగా కట నుపాయవిహీనుడు సేయనేర్చునే,**
**పాలును నీరు వేరుపరుపంగ మరాళమెరుంగుఁగాక మా**
**ర్జాలమెరుంగునే తదురుచారురసజ్ఞతఁ బూన భాస్కరా!**

**శా:** **శక్తో,ఽయం గుణ, ఏష దోష,ఇతి నిర్ణేతుం వివేక్తుం సుధీః,**
**సామర్థ్యం నతు యస్య కస్యచన తన్మూఢాత్మనో వర్తతే.**
**హంసః స్యాత్, పయసా జలే చ మిళితే శక్తో విభక్తౌ తయోః**
**మార్జాలస్య రసజ్ఞభాజి పటుతా నాస్యాం కృతౌ భాస్కర!**

టీక:

అయం,గుణః,ఏషః,దోషః,ఇతి,వివేక్తుం,నిర్ణేతుం,సుధీః,శక్తః = ఇది మంచి ఇది తప్పు, అని వేరుపరచటానికి,నిర్ణయించటానికి, పండితుడు సమర్థుడౌతాడు.

మూఢ-ఆత్మనః, యస్య,కస్యచన,తత్,సామర్థ్యం,నతు,వర్తతే = మూఢుడైన ఎవడికి పట్టితే వాడికి ఆ శక్తి మాత్రం ఉండనే ఉండదు.

పయసా,జలే,చ,మిళితే = పాలతో నీరుకూడ కలిసిపోగా ( సతి సప్తమి),

తయోః,విభక్తౌ,హంసః,శక్తః,స్యాత్ = ఆ రెండిటిని వేరుపరచటంలో హంస సమర్థమౌతుంది.

రసజ్ఞ-భాజి,అస్యాం,కృతౌ,మార్జాలస్య,పటుతా,న = రసమెరిగినవారు/ రసమెరిగినవి చేసే ఈ పనిలో,పిల్లికి పాటవం ఉండదు.

**51.** **తాలిమితోడఁ గూరిమిఁ గృతఘ్నున కెయ్యెడ నుత్తమోత్తముల్**
**మేలొనరించినన్ గుణము మిక్కిలి కీడగుఁ బాముపిల్లకున్**
**బాలిడి పెంచినన్ విషము బాయగ నేర్చునె దాని కోరలన్**
**జాలగ నంతకంత కొక చాయను హెచ్చునుగాక భాస్కరా!**

**శా:** **సానుక్రోశహృదః క్షమాగుణయుతాః సంతః కృతఘ్నస్య చేత్**
**కర్తారో మహతీం కదా ప్యుపకృతిం, కాలేన సా హానయే**
**క్షీరేణైవ వివర్ధితో ఽప్యహిశిశు ర్దంష్ట్రాసు ఘోరం విషం**
**ధత్తే ప్రాణహృ, ద్దేధతే తదనిశం న క్షీయతే భాస్కర!**

టీక:

స-అనుక్రోశ-హృదః,క్షమా-గుణ-యుతాః,సంతః,కదాపి = దయగల మనసు ఉన్నవాళ్ళు, క్షమించే లక్షణమున్నవాళ్ళు ఐన సజ్జనులు, ఎప్పుడైనాగాని,

కృతఘ్నస్య,కదా అపి, మహతీం,ఉపకృతిం,కర్తారః,చేత్ = మేలు ఎరుగనివాడికి
గొప్ప ఉపకారాన్ని చేస్తే గనుక ( = చేసేవాళ్ళైతేగనుక),
సా,కాలేన, హానయే = ఆ ఉపకారం, పోను పోను హాని కలిగించటానికే.
అహి-శిశుః,క్షీరేణ,సంవర్ధితః,అపి = పాము పిల్ల, పాలతో పెంచబడ్డదైనగాని,
దంష్ట్రాసు, ప్రాణ-హృత్,ఘోరం,విషం,ఏవ,ధత్తే = కోరలలో ప్రాణాలను పోగొట్టే ఘోరమైన విషాన్నే ధరిస్తుంది.
తత్,అనిశం,ఏధతే,న,క్షీయతే = ఆ విషం, ఎప్పుడూ పెరుగుతూ ఉంటుంది కాని తగ్గదు.

**52.** **తెలియని కార్యమెల్లఁ గడతేర్చుట కొక్క వివేకిఁ జేకొనన్**
**వలయు నటైన దిద్దుకొనవచ్చుఁ,బ్రయోజనమాంద్యమేమియున్**
**గలుగదు, ఫాలమందుఁ దిలకంబిడు నప్పుడు చేత నద్దమున్**
**గలిగినఁ జక్కఁజేసికొనుఁగాదె నరుండది చూచి భాస్కరా!**

**శా:** **సాహాయ్యార్థ మశక్యకార్యకరణే దక్షం కమప్యర్థయేత్,**
**కార్యం సిద్ధ్యతి తేన సంస్కరణతో, నైవార్థహాని స్తతః**
**లోకో య స్తిలకం స్వయం రచయతి స్వీయే లలాటే, ముహుః**
**సమ్యక్ తత్ కురుతే స వీక్ష్య ముకురే పాణిస్థితే భాస్కర!**

టీక:

అ-శక్య-కార్య-కరణే,సాహాయ్య-అర్థం,కం,అపి,దక్షం,అర్థయేత్ = వల్లగాని పనులను చేయటంలో సాయంకోసం చేతనైన వాడిని ఎవడినైన కోరాలి.
తేన,సంస్కరణతః,కార్యం,సిద్ధ్యతి = వాడివలన, సరిచేసుకోవటం ద్వారా పని సిద్ధిస్తుంది.
తతః,అర్థ-హానిః,న ఏవ = దానివలన ప్రయోజనానికి హాని ఉండనే ఉండదు.
యః,లోకః,స్వీయే,లలాటే,స్వయం,తిలకం,రచయతి,సః = ఎవడైతే తన నుదుట తానే బొట్టును తీర్చుకొంటాడో వాడు,
పాణి-స్థితే,ముకురే,వీక్ష్య, తత్,ముహుః,సమ్యక్,కురుతే = చేతిలో ఉన్న అద్దంలో చూచుకొని, ఆ బొట్టును మళ్ళి మళ్ళి సరిదిద్దుకొంటాడు.

**53.** **దక్షుడు లేని యింటికిఁ బదార్థము వేరొక చోటినుండి వే**
**లక్షలు వచ్చుచుండినఁ బలాయనమై చనుఁ గల్లగాదు, ప్ర**
**త్యక్షము , వాగులున్ వరద లన్నియు వచ్చిన నీరు నిల్చునే**
**యక్షయమైన గండి తెగినట్టి తటాకములోన భాస్కరా!**

**శా:** **యస్మిన్ నిర్వహణక్షమో వహతి నో గేహే ఽధికారం జనః,**
**తస్మిన్ యాతి వృథా కుతశ్చిదపి సంప్రాప్తం ధనం లక్షశః,**
**కాసారే విపులే ఽపి భిన్నతటకే ప్రాప్తం జలం సర్వతః**
**స్రోతోభ్యోఽప్యనిశం,న తిష్ఠతి,వృథా యాత్యేవ తద్భాస్కర!**

**టీక:**

యస్మిన్,గేహే,నిర్వహణ-క్షమః,జనః,అధికారం,న,వహతి,తస్మిన్ = ఏ ఇంటిలో ఐతే, అన్నిటిని చక్కబెట్టగలవాడు ఒకడు పెత్తనం పూని ఉండడో,ఆ ఇంటిలో

కుత చిత్ అపి,లక్షశః,ప్రాప్తం,ధనం,వృథా,యాతి = ఎక్కడినుండైన లక్షలకొద్ది వచ్చిన ధనమైన వ్యర్థమై పోతుంది.

విపులే,అపి,భిన్న-తటకే,కాసారే =పెద్దదే ఐనప్పటికి,గట్టు తెగి ఉన్న చెరువులో,

జలం,సర్వతః,స్రోతోభ్యః,అపి, అనిశం,ప్రాప్తం,న,తిష్ఠతి = నీరు, అన్ని వైపుల ప్రవాహాలనుండి సదా వచ్చి చేరినదైనా కూడ నిలువనే నిలువదు.

వృథా,యాతి,ఏవ = వ్యర్థంగా పోతూనే ఉంటుంది.

54. దానపరోపకారగుణధన్యత చిత్తములోన నెప్పుడుస్
లేని వివేకశూన్యునకు లేములు వచ్చిన వేళ సంపదల్
బూనిన వేళ నొక్క సరి పోలును;, జీకున కర్ధరాత్రి యం
దైన నదేమి పట్టపగలైన నదేమియు లేదు భాస్కరా!

శా: యస్యాల్పస్య న విద్యతే వితరణం లోకోపకారాదరః,
తస్య శ్రీషు నిరర్థకాసు కిము సంవృద్ధాసు నష్టాసు కిం?
పుష్టాంగస్య జనస్య నాస్తి యదిచే న్నేత్రం, నిశీథో ఽస్తు వా
మధ్యాహ్నో ఽస్తు,తయో ర్ద్వయోరపి పునర్భేదో ఽస్తి కిం భాస్కర!

టీక:

యస్య,అల్పస్య,వితరణం,న,విద్యతే,లోక-ఉపకార-ఆదరః, న,విద్యతే = ఏ అల్పుడికైతే దానగుణం ఉండదో, పరోపకారంమీద శ్రద్ధ ఉండదో,

తస్య,నిరర్థకాసు,శ్రీషు,సంవృద్ధాసు,కిం? నష్టాసు,కిం? = వాడి నిష్ప్రయోజనమైన సంపదలు తెగ పెరిగితే ఏమి, నశించిపోతే ఏమి?

పుష్ట-అంగస్య,జనస్య,యది,నేత్రం,న,అస్తి,చేత్ = అన్ని అవయవాలు పుష్టితో ఉన్నవాడికి, కన్ను లేకపోతేగనుక,

నిశీథః,అస్తు,వా,మధ్యాహ్నః,అస్తు,వా, పునః,తయోః,భేదః,అస్తి,కిం? = అర్ధరాత్రి కావచ్చు గాక, మధ్యాహ్నం కావచ్చు గాక! ఆ రెండిటికీ తేడా ఉంటుందా మరి!

55. దానము సేయఁగోరిన వదాన్యున కీయగ శక్తి లేనిచో
నైనఁ బరోపకారమునకై యొక దిక్కునఁ దెచ్చి యైన నీఁ
బూనును, మేఘు డంబుధికిఁ బోయి జలంబులఁ దెచ్చి యీయడే
వాన సమస్తజీవులకు వాంఛిత మింపెసలార భాస్కరా!

శా: దానే యస్య మతిః పరోపకృతయే, దాతుం న శక్తో ఽపి సన్,
ఆనీయాఽపి కుతశ్చి దన్యపదతో దత్తే వదాన్య స్తు సః,
ఆదాయాంబునిధే ర్జలం జలధరో ధృత్వా జనప్రీతయే
కాలే వర్షతి సర్వదేశజనతాసస్యప్రదో భాస్కర!

టీక:

పర-ఉపకృతయే,దానే,యస్య, మతిః,సః,వదాన్యః,తు = పరుల మేలుకొరకు

దానం చేయటంలో ఎవడికైతే బుద్ధి ఉంటుందో ఆ దానశీలి,

దాతుం,శక్తః,న, సస్.అపి = ఈయజాలనివాడై ఉన్నప్పటికీ,

కుతః చిత్,అన్య-పదతః,ఆనీయ,అపి దత్తే = ఎక్కడనుండి ఐన వేరే చోటునుండి తెచ్చి ఐనా ఇస్తాడు.

జలధరః,అంబునిధేః,జలం,ఆదాయ,ధృత్వా = మేఘము, సముద్రంనుండి నీటిని తీసుకొని, మోసి ఉండి,

కాలే,జన-ప్రీతయే,సర్వ-జనతా-సస్య-ప్రదః,వర్షతి = తగిన వేళలో, జనులకు సంతోషం కలిగించటానికి, ప్రజలకందరకు పంటలను ఇస్తూ, వాన కురుస్తాడు.

56. దానము సేయనేరని యధార్మికు సంపద యుండియుండియున్
దానె పలాయనంబగుట తథ్యము, బూరుగు మాను గాచినన్
దాని ఫలంబు లూరక వృథా పడిపోవవె యెండి గాలిచేఁ
గానలలోన నేమిటికిఁ గాక యభోజ్యములౌట భాస్కరా!

శా: దానం నామ న జానతః కిము ఫలం లుబ్ధస్య భూరిశ్రియా?
కస్మిన్చి త్సమయే పరిత్యజతి తం సైవ స్వయం, నిష్ఫలా.
శుష్కాని ప్రపతంతి వాతచలితా న్యత్తుం న యోగ్యాని చ
వ్యర్థా న్యేవ ఫలాని శాల్మలితరోః, కిం తైః ఫలై ర్భాస్కర!

టీక:

దానం నామ, న,జానతః,లుబ్ధస్య,భూరి-శ్రియా, కిం, ఫలం? = దానం అనేది

ఎరుగని పిసినారి వాడి గొప్ప సంపదవలన ఏమి ఫలితం?

నిష్ఫలా,సా,ఏవ,స్వయం, కస్మిన్ చిత్,సమయే,తం,పరిత్యజతి= నిష్ఫలమైన ఆ సంపదే తనకు తానుగా ఏదో ఒక సమయంలో వాడిని వదలివేస్తుంది.

శాల్మలి-తరోః,ఫలాని,అత్తుం,యోగ్యాని,న చ = బూరుగు చెట్టు కాయలు, తినటానికి పనికిరానివి.

శుష్కాని,వాత-చలితాని,వ్యర్థాని,ఏవ,ప్రపతంతి = ఎండిపోయి, గాలికి కదలి, నిరర్థకంగానే రాలి పడుతాయి.

తైః,ఫలైః,కిం? = ఆ బూరుగుకాయలతో ఏమి ప్రయోజనం?

57. నడవక చిక్కి లేమియగునాడు నిజోదరపోషణార్థమై
యడిగి భుజించుటల్ నరుల కారయ వ్యంగ్యము కాదు,పాండవుల్
గడు బలశాలు లేవురు నఖండవిభూతిఁ దొలంగి భిక్షముల్
గుడువరె యేకచక్రపురిఁ గుంతియుఁ దా మొకచోట భాస్కరా!

శా: రిక్తస్యోపగతస్య దైన్య మధికస్యాపద్యమార్గాంతరే
యాచ్ఞా చోదరపోషణార్థ ముచితా, కో నామ దోష స్తతః ?
తావంతో బలినోఽపి నష్టవిభవాః స్థిత్వైకచక్రే పురే
భిక్షాన్నం జననీయుతా బుభుజిరే పాణ్డోః సుతా భాస్కర!

టీక:

రిక్తస్య,దైన్యం,ఉపగతస్య,అధికస్య = సంపద పోయి, బీదరికాన్ని పొందిన

సంపన్నుడికి,

ఆపది,అ-మార్గ-అంతరే = ఆపదలో, మరే వేరు దారి లేకున్నప్పుడు,

ఉదర-పోషణ-అర్థం,యాచ్ఞా,చ,ఉచితా=పొట్ట పోసుకోవటానికి యాచనకూడ తగినదే.

తతః,దోషః,కః నామ = దానివలన తప్పు అంటూ ఏమి ఉంది?

పాణ్డోః,సుతాః,తావంతః,బలినః,అపి = పాండవులు, అంత బలవంతులై కూడ,

నష్ట-విభవాః,ఏకచక్రే,పురే,స్థిత్వా = సంపదను కోలుపోయినవాళ్ళై, ఏకచక్రపురంలో ఉండి,

జననీ-యుతాః,భిక్షా-అన్నం,బుభుజిరే=తల్లితోసహ బిచ్చపుటన్నం తిన్నారు.

58. నుడువుల నేర్పు చాలని మనుష్యు డెరుంగక తప్పనాడినన్
గడుఁ గృపతోఁ జెలంగుదుర కాని యదల్పరు తద్ జ్ఞులెల్లఁ, ద
ప్పడుగులు బెట్టుచున్ నడచునప్పుడు బాలుని ముద్దుసేయగాఁ
దొడగుదు రింతె కాని పడఁద్రోయుదురే యెవరైన భాస్కరా!

శా: యద్వ్యక్తిం వికృతాం వదత్యకుశలో వాక్యే, న నిందంతి తం,
తస్యాజ్ఞాన ముపేక్షయా న గణయంతీషచ్చ వా తద్విదః,
గచ్ఛంతం పతితోత్థితం శిశు మసున్యస్తైః స్థలద్భిః క్రమైః,
ప్రేమ్ణా లాలయతే, నిపాతయతి కిం,కోవా జనో భాస్కర !

టీక:

వాక్యే,అ-కుశలః,యది,ఉక్తిం,వికృతాం,వదతి = మాటలాడటంలో నేర్పరి కానివాడు, మాటను తప్పుగా అంటే గనుక,

తత్-విదః,తం,నిందంతి, న = అది తెలిసినవాళ్ళు వాడిని నిందించరు.

ఉపేక్షయా, తస్య,అజ్ఞానం,ఈషత్, చ, గణయంతి,న =పట్టించుకోక, వాడి అజ్ఞానాన్ని రవ్వంత కూడ  లెక్క వేసుకోరు.

అ-సు-న్యస్తైః,స్ఖలద్భిః,క్రమైః =సరిగా పెట్ట(బడ)క, తడబడుతున్న అడుగులతో,

పతిత-ఉత్థితం,గచ్ఛంతం,శిశుం = పడి, లేచి, నడుస్తున్న శిశువును,

జనః, కః,వా, ప్రేమ్ణా,లాలయతే = మనిషి ఎవడైనా, ప్రేమగా ముద్దు చేస్తాడు.

నిపాతయతి,కిం ? = పడ దోస్తాడా?

59. నేరిచి బుద్ధిమంతు డతినీతివివేకముఁ దెల్పినన్ జెడన్
గారణ మున్నవాని కది కైకొనఁగూడదు నిక్కమే, దురా
చారుడు రావణాసురు డసహ్యాము నొందడె చేటుకాలమున్
జేరువ యైననాడు నిరసించి విభీషణు బుద్ధి భాస్కరా!

శా: కార్యాకార్యమవేక్ష్య నీతినిపుణై ర్యుక్తోపదేశాన్ కృతాన్
ఆత్మక్షేమకృతే ఽ పి, నైవ గణయత్యాసన్ననాశో జనః,
విజ్ఞస్యాపి విభీషణస్య వచనం నాకర్ణయన్ రావణః
సంప్రాప్తే నిజవంశనాశసమయే దుష్టో హతో భాస్కర!

టీక:

కార్య-అకార్యం,అవేక్ష్య,నీతి-నిపుణైః = చేయదగ్గది చేయదగనిది అని ఆలోచించి, నీతిలో నిపుణులైనవాళ్ళు ( =వారిచేత),

ఆత్మ-క్షేమ-కృతే,కృతాన్,యుక్త-ఉపదేశాన్, అపి = తన క్షేమంకొరకే చేసిన (=చేయబడిన) తగిన ఉపదేశాలనుకూడ,

ఆసన్న-నాశః,జనః,గణయతి,న ఏవ = చేటు మూడిన వాడు లెక్కే చేయడు.

దుష్టః, రావణః,నిజ-వంశ-నాశ-సమయే,సంప్రాప్తే = దుష్టుడైన రావణుడు, తన కులానికి చేటు వచ్చి పడ్డ కాలంలో,

విజ్ఞస్య,విభీషణస్య,వచనం,అపి,న,ఆకర్ణయన్,హతః= ఎరుకగల విభీషణుడి మాటను సైతం వినిపించుకోక, హతుడైనాడు.

60. నొగిలిన వేళ నెంతటి ఘనుండును దన్నొక రొక్క నేర్పుతో
నగపడి ప్రోదిసేయక తనంతట బల్మికి రాడు, నిక్కమే,
జగమున నగ్నియైనఁ గడు సన్నగిలంబడి యున్న నింధనం
బెగసనఁద్రోచి యూదక మరెట్లు రవుల్కొన నేర్చు భాస్కరా

శా: నైజప్రాభవతో మహానపి బలీ భ్రష్టో ఽవసీదన్ జనః
సాహాయ్యేన వినైవ కస్యచన న ప్రాప్నోతి శక్తిం స్వయం .
కేనాప్యేవ శనై ర్నిధాయ సమిధః ప్రాధ్మాయ సంధుక్షితః
క్షీణో ఽగ్నిశ్చ సమేధతే ఖలు పున,ర్నాత్మా స్వయం భాస్కర!

టీక:

మహాన్,బలీ,అపి,నైజ-ప్రాభవతః,భ్రష్టః,అవసీదన్,జనః = గొప్ప బలవంతుడైనా,
తన గొప్పదనంనుండి భ్రష్టుడై చిక్కిపోతున్నవాడు,
కస్య చన,సాహాయ్యేన,వినా,ఏవ, స్వయం,శక్తిం,న,ప్రాప్నోతి = ఎవడో ఒకడి
సాయం లేకుండనే తనకు తానే శక్తిని పొందడు.
క్షీణః,అగ్నిః,చ = సన్నగిల్లిన అగ్ని కూడ,
కేన అపి,శనైః, సమిధః,నిధాయ,ప్రాధ్మాయ,సంధుక్షితః,ఏవ, సమేధతే,ఖలు=
ఎవడైనా నెమ్మదిగా పుల్లలు ఉంచి,సరిగా ఊది,రగులుకొలిపితేనే( =ఎవడిచేత
నైన రగిలించబడ్డది) పెద్దదిగా ఔతుంది సుమా!
పునః,ఆత్మా,స్వయం,న = మరి, తనకు తానే కాదు.

61. పండితులైనవారు దిగువన్ దగనుండగ నల్పు డొక్క డు
ద్దండతఁ బీఠమెక్కిన బుధప్రకరంబున కేమి యెగ్గగున్,
కొండిక కోతి చెట్టు కొనకొమ్మల నుండగఁ గ్రింద గండభే
రుండ మదేభ సింహ నికురుంబము లుండవె చేరి భాస్కరా!

శా: ఆసీనో విదుషాం పురో ఒ_స్తు లఘుధీ రగ్రాసనే గర్వతః,
తస్మా న్నో పరిహీయతే శ్రుతవతాం తేషాం జగత్పూజ్యతా,
వృక్షాగ్రే సతి నామ మర్కటశిశౌ, భూమౌ స్థితానాం మహా-
సత్త్వానాం హరిపుండరీకకరిణాం న న్యూనతా భాస్కర !

టీక:

విదుషాం,పురః,అల్ప-ధీః,గర్వతః,అగ్ర-ఆసనే,ఆసీనః,అస్తు = పందితుల ఎదుట ,బుద్ధి తక్కువ వాడు గర్వంతో పెద్ద పీటమీద కూర్చుంటాడు గాక!

తస్మాత్, తేషాం,శ్రుతవతామ్,జగత్-పూజ్యతా,నో,పరిహీయతే = దానివలన ఆ పండితుల లోకమాన్యత తగ్గిపోదు.

మర్కట-శిశౌ,వృక్ష-అగ్రే,సతి నామ = కోతి పిల్ల చెట్టు కొనమీద ఉంటున్నా (సతి సప్తమి),

భూమౌ,స్థితానాం, మహా-సత్వానాం, హరి-పుండరీక-కరిణాం,న్యూనతా,న = నేల మిద ఉన్న మహాజంతువులైన సింహాలు,పెద్దపులులు,ఏనుగులకు, తక్కువతనం ఉండదు.

62. పట్టుగ నిక్కుచున్ మదముబట్టి మహాత్ముల౯ దూలనాడినన్
బట్టిన కార్యముల్ జెడును బ్రాణము౯ బోవు, నిరర్థదోషముల్
బుట్టు, మహేశు౯ గాదని కుబుద్ధి నొనర్చిన యజ్ఞతంత్రముల్
ముట్టకపోయి దక్షునికి మోసము వచ్చె౯ గదయ్య భాస్కరా!

శా: మాన్యానా మవగర్వణా దనుచితాత్ గర్వాతిరేకాత్ కృతాత్,
కార్యం నశ్యతి, దుర్దశా భవతి చ, ప్రాణాపదాయాతి చ,
ద్విష్ట్వా శంభు, మశంకరం హతధియా దక్షో యియక్షు స్తథా
యష్టుం నైవ శశాక, ఘోర మయశో లబ్ధ్వా హతో భాస్కర!

టీక:

గర్వ-అతిరేకాత్,కృతాత్,న-ఉచితాత్,మాన్యానాం,అవగర్హణాత్= గర్వం పెచ్చరిల్లటంతో చేసిన అనుచితమైన పూజ్యుల నిందవలన,

కార్యం,నశ్యతి,దుః-దశా,భవతి, చ, ప్రాణ-ఆపత్,ఆయాతి,చ = పని చెడుతుంది, కష్టపరిస్థితి వస్తుంది, ప్రాణాలకు ఆపద కూడ వస్తుంది.

హత-ధియా,శంభుం,ద్విష్ట్వా,అ-శంకరం,యియక్షుః,దక్షః = పాడైన బుద్ధితో శివుడిని ద్వేషించి, శివుడులేకుండ యజ్ఞం చేయగోరిన దక్షుడు,

తథా,యష్టుం,శశాక,న ఏవ = అలా యాగం చేయనే చాలకపోయినాడు.

ఘోరం,అ-యశః,లబ్ధ్వా,హతః = దారుణమైన అపకీర్తిని తెచ్చుకొని, చంపబడ్డాడు కూడ.

63. పరహితమైన కార్య మతిభారముతోడిది యైనఁ బూను స
త్పురుషుడు లోకముల్ వొగడఁ, బూర్వమునందొక రాల వర్షముల్
గురియగఁ జొచ్చినన్ గదిసి గొబ్బున గోజనరక్షణార్థమై
గిరి నొక కేల నెత్తెనట కృష్ణుడు ఛత్రముభాతి భాస్కరా!

శా: ఇచ్ఛన్ లోకహితం సదైవ సుజనః కార్యం మహాదుష్కరం
కర్తుం చ వ్యవసాయవా నచలధీః స్తుత్యో జనై స్తిష్ఠతి,
ఇంద్రే వర్షతి గోగణేషు దృషదో, గోగోపరక్షై గిరిం
కృష్ణ శ్ఛత్రవదేకదోష్ణి ధృతవాన్ గోవర్ధనం భాస్కర!

టీక:

సదా,ఏవ,లోక-హితం,ఇచ్ఛన్,సుజనః =ఎప్పుడూ లోకులకు మేలు కోరుతూ ఉండే మంచివాడు,

మహా-దుష్కరం,కార్యం,కర్తుం,చ,వ్యయసాయవాన్ = ఎంతో కష్టసాధ్యమైన పనిని చేయటానికైనా ప్రయత్నం కలిగి,

అ-చల-ధీః,జనైః,స్తుత్యః,జనైః,తిష్ఠతి = చెదరని మనసు గలవాడై,జనంచేత పొగడదగ్గవాడై ఉంటాడు.

ఇంద్రే,గో-గణేషు,దృషదః,వర్షతి = ఇంద్రుడు ఆవుల మందల మీద రాళ్ళు కురుస్తూ ఉంటే ( సతి సప్తమి),

గో-గోప-రక్షీ,కృష్ణః = గోవులను,గోపకులను కాపాడటానికి కృష్ణుడు,

ఏక-దోష్ణి,గోవర్ధనం,గిరిం,ఛత్రవత్,ధృతవాన్ = ఒక్క చేతిమీద గోవర్ధన పర్వతాన్ని గొడుగులాగా పట్టుకొన్నాడు.

64. పలుచని నీచమానవుడు పాటి దలంపక నిష్ఠురోక్తులన్
బలుకుచు నుండుఁగాని మతిభాసురుడైన గుణప్రపూర్ణు డ
ప్పలుకులఁ బల్కఁబోవడు నిబద్ధిగ, నెట్లన, వెల్తికుండ దాఁ
దొలకుచునుండుగాని మరి దొల్కునె నిండు ఘటంబు భాస్కరా!

శా: ఔచిత్యం న సమీక్ష్య నిష్ఠురవచో నీచో జనో భాషతే,
విజ్ఞః సద్గుణవాన్ కదాపి న సుధీ ర్వక్త్యేవ తాదృగ్వచః,

అర్ధాపూర్ణఘటే ధృతే శిరసి, తన్నీరం భృశం స్పందతే,
వోఢు స్తస్య గతే, స్తథోచ్ఛలతి నో పూర్ణే ఘటే భాస్కర!

టీక:

నీచః,జనః,ఔచిత్యం,న,సమీక్ష్య,నిష్ఠుర-వచః,భాషతే = నీచుడైనవాడు, తగు పాటిని చూడక, పెళుసు మాటలు అంటాడు.

విజ్ఞః,సత్-గుణవాన్,సుధీః,తాదృక్-వచః,కదా, అపి, న, ఏవ,వక్తి = తెలిసిన వాడు,గుణవంతుడు ఐన పండితుడు,అలాంటి మాటను అననే అనడు.

అర్ధ-ఆపూర్ణ-ఘటే,శిరసి,ధృతే=సగం నిండిన కుండను నెత్తిన పెట్టుకొన్నట్లైతే, (ఘటే ధృతే - సతి సప్తమి. )

తస్య,వోఢుః,గతేః,తత్-నీరం,భృశం,స్పందతే = దానిని మోసే వాడి నడకవలన దానిలోని నీరు తెగ తొణకుతుంది.

పూర్ణే,ఘటే,తథా, న,ఉచ్ఛలతి = నిండు కుండను పెట్టుకొంటే ( సతి సప్తమి) అలా చిందదు.

65. పలుమరు సజ్జనుండు ప్రియభాషలు బల్కుఁ, గఠోరవాక్యముల్
పలుక డొకానొకప్పుడవి పల్కినఁ గీడునుఁ గాదు, నిక్కమే,
చలువకు వచ్చి మేఘుడొక జాడను దా వడగండ్లు రాల్చినన్
శిలలగునోటు వేగిరమె శీతలనీరముగాక భాస్కరా!

శా: ప్రాయేణ ప్రియ మేవ, నాతిపరుషం బ్రూతే వచః సజ్జనః,

పారుష్యం చ కదాచిదేత్య చ, పున ర్యాతి క్షణా న్మార్దవం,

అంభోదేన సహాంబునా చ కరకాః వృష్టాః  కదాచిత్ క్షితౌ.

కాఠిన్యం తు విహాయ తే పరిణమం త్యంభః క్షణాద్భాస్కర!

టీక:

సజ్జనః,ప్రాయేణ,ప్రియం,వచనం,ఏవ,బ్రూతే,అతికఠినం, న = మంచివాడు, సాధారణంగా, ప్రియమైన మాటనే పలుకుతాడు. మరీ బిట్టైన మాట పలుకడు.

కదాచిత్,పారుష్యం,చ,ఏత్య,చ, పునః,క్షణాత్,మార్దవం,యాతి = ఎప్పుడైన పరుషత్వాన్ని కూడ పొంది కూడ, మరల క్షణంలో మృదుత్వాన్ని పొందుతాడు.

అంభోదేన, కదాచిత్, అంబునా,చ,సహ,కరకాః,క్షితౌ,వృష్టాః = మేఘుంచేత ఒక్కొక్కసారి, నీటితోపాటు వడగళ్ళు కూడ నేలమీద వర్షించబడుతాయి.

తే,క్షణాత్,కాఠిన్యం,తు,విహాయ, అంభః,పరిణమంతి = ఆ వడగళ్ళు, క్షణంలో గట్టిదనాన్ని వదలి నీటిగా మారుతాయి.

66. పాపపుఁద్రోవ వాని కొక పట్టున మేను వికాస మొందినన్
లోపల దుర్గుణంబె ప్రబలుం గద నమ్మగఁ గూడ దాతనిన్
బాపరకాయకున్ నునుపు పైపయిఁ గల్గినఁ గల్గుఁగాక నే
రూపున దానిలోఁ గల విరుద్ధపుఁ జేదు నశించు భాస్కరా!

శా: రూపం తస్య మనోహరం భవతు వా యస్తు స్వభావాత్ ఖలః,
దౌష్ట్యం వర్తత ఏవ తస్య హృది విశ్వాసార్హతా తస్య న,

స్నిగ్ధా రాజతి వారుణీఫలబహిస్త్వక్, ప్రీతికృ న్నేత్రయోః,
అంతస్త్వస్తి కటుత్వమేవ, సుతరాం న త్యజ్యతే భాస్కర!

టీక:

యః,తు,స్వభావాత్,ఖలః,తస్య,రూపం,మనోహరం,భవతు,వా = ఎవడైతే తన సహజగుణాన్ని బట్టి చెడ్డవాడో, వాడి రూపం చక్కగా ఉండవచ్చు గాక!
తస్య,హృది,దౌష్ట్యం,వర్తతే,ఏవ =వాడి మనసులో చెడ్డతనం ఉండనే ఉంటుంది.
తస్య,విశ్వాస-అర్హతా,న = ఆ చెడ్డ వాడికి, నమ్మకకు యోగ్యత లేదు.
వారుణీ-ఫల-బహిః,త్వక్,స్నిగ్ధా,రాజతి = పాపర కాయ పై తొక్క నున్నగా ఉంటుంది, నిగనిగలాడుతుంది.
అంతః,తు,కటుత్వం,ఏవ,అస్తి, సుతరాం,న,త్యజ్యతే = లోపల మాత్రం, చేదే ఉంటుంది. ఆ చేదు ఏ మాత్రం పోదు ( = వదలబడదు.).

67. పూనిన భాగ్యరేఖ చెడిపోయిన పిమ్మట నెట్టి మానవుం
డైనను వాని నెవ్వరుఁ బ్రియంబునఁ బల్కరు పిల్వ రెచ్చటస్,
దానది యెట్లొకో యనినఁ, దథ్యము పుష్పము వాడి వాసనా
హీనత నొందియున్న యెడ నెవ్వరు ముట్టుదురయ్య భాస్కరా!

శా: లోకో భాతి జనాదరేణ మహితే భాగ్యే తు, తస్మిన్ గతే
ప్రేమ్ణా కోఽపి న తం పరామృశతి వా యావంత మప్యుత్తమం,
పుష్పం గంధవదస్తి యావదమలం తావత్తదిష్టం జనైః,

ఘ్లానం గంధవిహీనమస్తి యది చేత్, కైః స్పృశ్యతే భాస్కర!

టీక:

భాగ్యే,మహితే,తు,లోకః,జన-ఆదరేణ,భాతి = అదృష్టం గొప్పగా ఉంటే గనుక ,

( సతి సప్తమి) మనిషి జనం ఆదరణతో వెలిగిపోతాడు.

తస్మిన్,గతే = ఆ భాగ్యం పోతే ( సతి సప్తమి ),

యావంతం,ఉత్తమం,అపి,తం,కః,అపి, ప్రేమ్ణా,పరామృశతి,న వా = ఎంత

ఉత్తముడైనప్పటికీ, వాడిని ఎవడుగూడ ప్రేమతో పట్టించుకోనైన పట్టించుకోడు.

పుష్పం, యావత్,అమలం,గంధవత్,అస్తి,తావత్ = పువ్వు, ఎంతవరకైతే

స్వచ్ఛంగా,వాసనగలిగి ఉంటుందో అంతవరకు

తత్, జనైః.ఇష్టం = అది జనంచేత కోరబడుతుంది.

యది,ఘ్లానం,గంధ-విహీనం,అస్తి,చేత్ = వాడినది, వాసన లెనిది ఐతే గనుక,

కైః,స్పృశ్యతే? = ఎవరిచేత తాకబడుతుంది? ( ఎవరూ తాకనైన తాకరు.)

68. పూరితసద్గుణంబు గల పుణ్యున కించుక రూపసంపదల్
దూరములైన వానియెడ దొడ్డగఁ జూతురు బుద్ధిమంతు, లె
ట్లారయ, గొగ్గులైన మరి యందుల మాధురిఁ జూచికాదె ఖ
ర్జూరఫలంబులన్ బ్రియము జొప్పడ లోకులు గొంట భాస్కరా!

శా: లోకారాధనరాజితస్య గుణినో బాహ్యేన రూపేణ కిం?
సంతః సత్త్వవిదో విరూపమపి తం సంమానయం త్యాదరాత్,

ఖర్జూరం న మృదుత్వగస్తి, వికృతం నిమ్నొన్నతైః సర్వతో,
మోణీభూతమపి ప్రకృష్టరసతో లోకప్రియం భాస్కర!

టీక:

లోక-ఆరాధన-రాజితస్య, గుణినః,బాహ్యేన,రూపేణ,కిం? = జనుల పూజలతో వెలుగొందినవాడియొక్క పై పై రూపంతో ఏమి పని?

సత్త్వ-విదః,సంతః,విరూపం,అపి,తం,ఆదరాత్,సంమానయంతి = మూలతత్వం తెలిసిన సజ్జనులు అతడిని, వికారరూపుడిసైనా, ఆదరంతో మన్నిస్తారు.

ఖర్జూరం, మృదు-త్వక్,న,అస్తి = ఖర్జూరపు పండు, మెత్తని తొక్క గలది కాదు.

సర్వతః,నిమ్న-ఉన్నతైః, వికృతం,మోణీభూతం,అపి = అంతటా ఎగుడు దిగుడులతో వికారంగా ఉంటుంది. ఎండి గొగ్గుగా ఐనప్పటికీ,

ప్రకృష్ట-రసతః,లోక-ప్రియం = మిక్కుటమైన రుచివలన జనులకు ఇష్టమైనది.

69. ప్రల్లదనంబుచే నెరుకపాటొకయింతయు లేక యెచ్చటస్
బల్లిదుడైన సత్ప్రభు నబద్ధము లాడినఁ ద్రుంగిపోదు రె
ట్లల్ల సభాస్థలిం గుమతులై శిశుపాలుడు దంతవక్త్రుడుస్
గల్లలు కృష్ణునిం బలికి కాదె హతంబగుటెల్ల భాస్కరా!

శా: ఆజ్ఞానాచ్చ మదాచ్చ యే పరివదంతీర్ష్యాళవో దుర్ధియః
పూజార్హం ప్రబలం చ దక్ష మసకృత్ , తేషామపాయో ధ్రువం.
చేదీశః శిశుపాల ఉద్ధతరుషా ఽసౌ దంతవక్త్రో ఽప్యుభౌ

నిందిత్వా వచనైః సద స్యనుచితైః కృష్ణం హతౌ భాస్కర!

టీక:

యే,అజ్ఞానాత్,చ,మదాత్,చ,దుః-ధియః,ఈర్ష్యాళవః = ఎవరైతే, తెలియక గాని, పొగరుతో గాని, బుద్ధిమాలినవాళ్ళై, ఈసు పడే వాళ్ళై,

పూజా-అర్హం,ప్రబలం,దక్షం,చ,అసకృత్,పరివదంతి = మన్ననకు తగ్గవాడు, ఎంతో శక్తిమంతుడు,సమర్థుడు,ఐన వాడిని, పలుమార్లు నిందిస్తారో,

తేషాం,అపాయః,ధ్రువం = వాళ్ళకు హాని కలుగుతుంది. తప్పదు.

చేది-ఈశః,శిశుపాలః, అసౌ,దంతవక్త్రః,అపి ,ఉభౌ = చేదిరాజు శిశుపాలుడు, ఆ దంతవక్త్రుడు, ఇరువురు గూడ,

ఉద్ధత-రుషా,సదసి,అనుచితైః,వచనైః,కృష్ణం,నిందిత్వా,హతౌ= చెలరేగిన కోపంతో సభలో తగని మాటలతో కృష్ణుడిని నిందించి, చంపబడ్డారు.

70. ప్రేమనుగూర్చి యల్పునకుఁ బెద్దతనంబును దొడ్డవానికిన్
దా మతి తుచ్ఛపుం బని నెదం బరికింపక యీయరాదుగా,
వామకరంబుతోడఁ గుడువం గుడిచేత నపానమార్గమున్
దోమగ వచ్చునే మిగులఁ దోచని చేతలుగాక భాస్కరా!

శా: శ్రేష్ఠే కర్మణి చాల్ప మల్పవిషయే శ్రేష్ఠం చ న స్థాపయేత్,
మౌఢ్యం నామ పరం, తథా యది కృతం రాగాదిభిర్హేతుభిః,
భోక్తుం వామకరేణ కో ऽభిలషతి భ్రష్టం తు చిత్తం న చేత్,

పాయుం మార్ష్టి చ దక్షిణేన తు జనః కః పాణినా భాస్కరః

టీక:

శ్రేష్ఠే,కర్మణి,అల్పం,చ,అల్ప-విషయే,శ్రేష్ఠం,చ, న,స్థాపయేత్ = గొప్ప పనిలో అల్పుడిని, తక్కువ పనిలో శ్రేష్ఠుడిని, నిలుపరాదు.

రాగ-ఆదిభిః,హేతుభిః,తథా,కృతం,యది, పరం,మౌఢ్యం నామ = అనురాగం మొదలైన కారణాలతో అలా చేస్తే గనుక, మిక్కిలి మూఢత్వం అన్నమాట.

చిత్తం,భ్రష్టం,న చేత్ = బుద్ధి భ్రష్టం కాకపోతే గనుక,

కః,జనః, వామ-కరేణ,భోక్తుం,అభిలషతి=ఎవడు ఎడమచేతితో తినగోరుతాడు?

కః జనః,దక్షిణేన,పాణినా,తు,పాయుం,మార్ష్టి,చ ?= ఎవడు కుడి చేతితోనేమో గుదం కడుగుకొంటాడు?

71. ఫల మతిసూక్ష్మమైనను నృపాలుడు మంచి గుణాఢ్యుడైనచో
నెలమి వివేకులాతని కపేక్ష యొనర్తు, రదెట్లు, చంద్రికా
విలసనమైనఁ దా మనుభవింపఁ జకోరము లాసఁ జేరవే
చలువ గలట్టివాడగుటఁ జందురు నెంతయుఁ గోరి భాస్కరా!

శా: రాజా చేద్గుణవాన్ తదాశ్రయణతః ప్రాప్యం ఫలం స్వల్పమ-
ప్యాయాంత్యేవ గుణప్రియాః సుమనస స్తం సేవితుం స్వేచ్ఛయా,
తన్వానం దివి చంద్రికాం హిమకరం భూయ, శ్చకోరద్విజాః,
సేవంతే ఖలు తత్కరామృతలవప్రాప్త్యాశయా భాస్కర!

టీక:

రాజా, గుణవాన్,చేత్,తత్-ఆశ్రయణతః,ప్రాప్యం,ఫలం,స్వల్పం,అపి = రాజు గుణవంతుడైతేగనుక, అతడి ఆశ్రయంవలన పొందదగ్గ ఫలం కొద్ది ఐనప్పటికి,

గుణ-ప్రియాః,సుమనసః = గుణాలను ఇష్టపడే పండితులు,

తం,సేవితుం.స్వ-ఇచ్ఛయా,ఆయాంతి,ఏవ = అతడిని కొలవటానికి తమ కోరిక చొప్పున తామే వస్తూనే ఉంటారు.

దివి,చంద్రికాం,తన్వానం,హిమకరం,చకోర-ద్విజాః =ఆకసంలో వెన్నెలను నెరపుతున్న చంద్రుడిని, చకోరపక్షులు,

తత్-కర-అమృత-లవ-ప్రాప్తి-ఆశయా = అతడి కిరణాలలోని అమృతపు లేశం దొరకటం మీది ఆశతో,

భూయః,సేవంతే,ఖలు= మరల మరల సేవిస్తాయి గదా!

72. బంధురసద్గుణాఢ్యు డొక పట్టున లంపట మొందియైన దు
స్సంధి దలంప డన్యులకుఁ జాల హితం బొనరించుఁగాక శ్రీ
గంధపుఁ జెక్క రాగిలుచుఁ గాదె శరీరుల కుత్సవార్థమై
గంధము లాత్మఁ బుట్టఁ దరుగంబడి యుండుట యెల్ల భాస్కరా!

శా: అన్యై ర్నిర్దయమర్దితో ఽపి బహుశః ,సాధుః సుశీలో జనః,
హానిం నేచ్ఛతి కర్తుమేవ, కురుతే తేషాం ప్రియం ప్రత్యుత,
ఛేదం ఖండన మశ్మపేషణమపి ప్రాప్యాపి లోకప్రియం

గంధం శీతలమేవ చందనతరోః కాష్ఠం దదత్ భాస్కర!

టీక:

సుశీలః,సాధుః,జనః = మంచి శీలంగల సాధువైన వాడు,

అన్యైః,నిః-దయం,బహుశః,అర్దితః,అపి = ఇతరులచేత, జాలిమాలి రకరకాలుగా బాధింపపడ్డాగాని,

తేషాం,హానిం,కర్తుం,ఏవ,న,ఇచ్ఛతి = వాళ్ళకు కీడు చేయాలని కోరనే కోరడు.

ప్రత్యుత, తేషాం,ప్రియం,కురుతే = దానికి మారుగా, వాళ్ళకు మేలు చేస్తాడు.

చందన-తరోః,కాష్ఠం = గంధపు చెట్టు కర్ర,

చేదం,ఖండనం,అశ్మ-పేషణం,అపి,ప్రాప్య,అపి = నరకటాన్ని, త్రుంచటాన్ని, రాతిమీద రుద్దటాన్ని సైతం పొంది కూడ,

లోక-ప్రియం, శీతలం,గంధం,ఏవ,దదత్ = జనులకు ఇష్టమైన చల్లని గంధాన్నే ఇస్తూ ఉంటుంది.

73. బలము దొలంగు కాలమునఁ బ్రాభవసంపద లెంత ధన్యుడుస్
నిలుపుకొనంగ నోప డది నిశ్చయ మర్జును డీశ్వరాదులస్
గెలిచినవాడు బోయలకుఁ గీడ్పడి చూచుచుఁ గృష్ణుభార్యలస్
బలువుర నీయడే నిలువఁబట్ట సమర్థుడు గాక భాస్కరా!

శా: యః కార్యాణి సుదుష్కరాణి కృతవాన్ పూర్వం,స కాలాంతరే
స్వార్థప్రాభవరక్షణే ఽపి న పటుః, క్షీణే బలే దైవతః,

గాణ్డీవీ త్రిదృశా ౭ ప్యయుధ్యత పురా, పశ్చా త్సమక్షం హృతాః

ఆభీరై ర్న శశాక కృష్ణవనితాః సంరక్షితుం భాస్కర!

టీక:

యః,పూర్వం, సు-దు ష్కరాణి,కార్యాణి,కృతవాస్,సః ,కాల-అంతరే= ఎవడైతే ఒకప్పుడు ఎంతో కష్టమైన పనులను చేసాడో, అతడు, తరువాతి కాలంలో

దైవతః,బలే,క్షీణే = దైవవశాత్ బలం క్షీణించగా ( సతి సప్తమి)

స్వ-అర్థ-ప్రాభవ-రక్షణే,అపి,పటుః,న = తన సంపదను తన గొప్పదనాన్ని కాచుకోవటాఅనికి కూడ శక్తుడు కాక ఉంటాడు.

గాణ్డీవీ,పురా,త్రిదృశా,అపి,అయుధ్యత = అర్జునుడు, మునుపు శివుడితో కూడ పోరాడాడు.

పశ్చాత్ = తరువాత,

సమక్షం,ఆభీరైః,హృతాస్,కృష్ణ-వనితాః, సంరక్షితుం, న, శశాక = తన కళ్ళ ఎదుట ఆభీరులచేత హరింపబడ్డ కృష్ణభార్యలను కాపాడ జాలలేదు.

74. బలయుతుడైన వేళ నిజబంధుడు తోడ్పడుఁగాని యాతడే

బలము దొలంగెనేని తన పాలిటి శత్రు, వదెట్లు, పూర్ణుడై

జ్వలనుడు కానఁ గాల్చు తరి సఖ్యముఁ జూపును వాయుదేవు డా

బలియుడు సూక్ష్మదీప మగు పట్టున నార్పదె గాలి భాస్కరా!

శా: శక్తస్య స్వబలాధికస్య మహతః సాహాయ్యకృ ద్బాంధవః,

ప్రక్షీణాత్మ బలస్య తస్య తు పున ర్బంధుః స ఏవాహితః
దావాగ్నే ర్మహతో వనాని దహతో వాయుః సహాయః సఖా,
దీపాగ్నిం శ్వసనః స ఏవ హరతి స్వల్పాకృతిం భాస్కర!

టీక:

స్వ-బల-అధికస్య,శక్తస్య,బాంధవః,సాహాయ్య-కృత్ = తన సొంత బలంతో అధికుడై శక్తిగలవాడికి, తన చుట్టం తనకు సాయం చేసేవాడౌతాడు.

ప్రక్షీణ-ఆత్మ-బలస్య , తస్య,తు ,పునః = తన బలం క్షీణించి ఉన్న వాడికైతే మరి ( =క్షీణించిన తన బలం గగలవాడు),

సః,బంధుః,ఏవ,అహితః = ఆ చుట్టమే పగవాడుగా ఔతాడు.

వనాని,దహతః,మహతః,దావ-అగ్నేః,వాయుః,సఖా,సహాయః = అడవులను కాల్చే పెను కారుచిచ్చైనఅగ్నికి,గాలి మిత్రుడౌతాడు,సాయం చేసేవాడౌతాడు.

స్వల్ప-ఆకృతిం,దీప-అగ్నిం,సః,శ్వసనః,ఏవ,హరతి = చిన్న రూపంతో ఉన్న దీపపు అగ్నిని మాత్రం , ఆ వాయువే పోగొట్టుతాడు.

76. బల్లిదుడైన సత్ప్రభువు పాయక యుండినఁగాని రచ్చలోఁ
జిల్లరవారు నూరుగురు జేరినఁ దేజము గల్గ దెయ్యెడస్
జల్లని చందురుం డెడసి సన్నపుఁ జుక్కలు కోటి యున్న రం
జిల్లునె వెన్నెలల్ జగము చీకటులన్నియుఁ బాయ భాస్కరా!

శా: వక్తుం సంసది సంతు నామ శతశః క్షుద్రా జనా దుర్ధియః

స్వల్పం చాపి నతు ప్రయోజన మతో, దక్షః ప్రభు ర్నాస్తి చేత్,

తారాః సంతు సహస్రశో ౭పి దివి, తాః శక్తా నతు జ్యోత్స్నయా

లోకాన్ రంజయితుం తమః శమయితుం చంద్రో న చేత్,భాస్కర!

టీక:

సదసి,వక్తుం,దుర్ధియః,క్షుద్రాః,జనాః,శతశః,సంతు,నామ= సభలో చెప్పటానికి,

తెలివి తక్కువ అల్పులైన వాళ్ళు నూరుల కొద్దీ ఉంటారు గాక!

దక్షః,ప్రాభుః,న,అస్తి,చేత్ = సమర్థుడైన రాజు లేకపోతే కనుక,

అతః,స్వల్పం,చ,అపి,ప్రయోజనం,న తు = దానివలన రవ్వంత కూడ

ఉపయోగం ఉండనే ఉండదు.

దివి,తారాః,సహస్రశః,అపి,సంతు = ఆకాశంలో చుక్కలు వేలకొలదిగానైన

ఉండవచ్చు గాక!

చంద్రః,న,చేత్ = చంద్రుడు లేకపోతే గనుక,

తమః,శమయితుం,జ్యోత్స్నయా, లోకాన్, రంజయితుం = చీకటిని

అణగించటానికి, వెన్నెలతో జనులను రంజింపజేయటానికి,తాః,న,తు,శక్తాః =

ఆ చుక్కలు మాత్రం సమర్థాలు కావు.

76. భుజబలశౌర్యవంతులగు పుత్రులఁ గాంచినవారికెయ్యెడన్

నిజహృదయేప్సితార్థములు నిక్కము చేకురుఁ గుంతిదేవికిన్

విజయబలాఢ్యు డర్జునుడు వీరపరాక్రమమొప్ప దేవతా

గజమునుఁ దెచ్చి తల్లి వ్రతకార్యము దీర్పడె తొల్లి భాస్కరా!

శా: యేషా మాఢ్య తరాః మతౌ భుజబలే శౌర్యే పరేభ్యః సుతాః,

తేషాం దుర్లభకామితాన్యపి సదా సిద్ధ్యంతి సర్వాణి చ,

ఆనీయామరవారణం సురపతే ర్వీరాగ్రణీః శౌర్యవాన్

సంపన్నం విజయ శ్చకార మహితం కుంత్యా వ్రతం భాస్కర!

( అస్మిన్ పద్యే ప్రసక్తా కథా వ్యాసభారతే న విద్యతే.)

టీక:

యేషాం,సుతాః = ఎవరి కొడుకులైతే-

మతౌ,భుజ-బలే, శౌర్యే,పరేభ్యః,ఆఢ్యతరాః,తేషాం = తెలివిలో, బాహుబలంలో, పరాక్రమంలో, శత్రువులకంటే అధికులో, వాళ్ళకు,

దుర్లభ-కామితాని,అపి,సర్వాణి,చ,సదా,సిద్ధ్యంతి= అందరానట్టి కోరికలైనా సరే, అన్ని ఎల్లప్పుడూ సిద్ధిస్తూనే ఉంటాయి.

వీర-అగ్రణీః,శౌర్యవాన్,విజయః=వీరాగ్రేసరుడు,శూరుడు, ఐన అర్జునుడు,

సురపతేః,అమర-వారణం,ఆనీయ = ఇంద్రుడినుండి ఐరావతాన్ని తెచ్చి,

కుంత్యాః,మహితం,వ్రతం,సంపన్నం,చకార = కుంతియొక్క గొప్ప నోమును పూర్తి చేసాడు.

ఈ పద్యంలో చెప్పిన కథ వ్యాసభారతంలో లేదు. 1975-76 లో మాకు ఆరవ తరగతిలో 'కుంతి నోము' అని ఒక పాఠం ఉండేది. ఐరావతాన్ని అర్చించే విధానం ఉన్న ఒక వ్రతాన్ని చేయుమని నారదుడు గాంధారితో చెప్పాడని,

స్వర్గంలోని ఐరావతం తనకు దొరకదు గనుక గాంధారి మట్టితో ఒక ఏనుగు బొమ్మను చేయించి దానినే ఐరావతంగా భావించి నోము చేసుకొన్నదని, కుంతిని అవమానించే ఉద్దేశంతో ఆ నోముకు ఆమె కుంతిని పిలువలేదని, దానికి కోపించిన అర్జునుడు సాక్షాత్తు ఐరావతాన్ని రప్పించి తల్లిచేత ఆ నోమును నోమిస్తానని ప్రతిన చేసి ఐరావతాన్ని భూమిమీదకు పంపుమని ఇంద్రుడికి ఒక 'బాణం టపా' పంపాడని, ఆ 'లేఖాస్త్రానికి' ఇంద్రుడు తొలుత కోపపడ్డా, తరువాత నారదుడి మాట విని భయపడి భక్తితో ఐరావతాన్ని అర్జునుడి దగ్గరకు పంపాడని, ఆ ఏనుగు దివినుండి భువికి అవతరించటానికి అర్జునుడే తన బాణాలతో ఒక దారిని ఏర్పరచాడని, ప్రత్యక్షంగా ఐరావతాన్ని అర్చించి కుంతి నోము నోచిందని, గాంధారిలాగా కాక ఆమె మాత్రం తన నోముకు రమ్మని గాంధారిని స్వయంగా వెళ్ళి పిలచిందని, గాంధారి సిగ్గుపడి రాలేదని, ఆ పాఠంలోని కథ. 'బాలభారతం' అనే ఒక తలతిక్క సినిమాలో ఈ కథలోని కల్పనను మరికొంత వికారంతో కలిపి చూపించారు. తరువాత తెలిసిందేమిటంటే, పాఠంకంటె సినిమాయే నాలుగేళ్ళు ముందుగా వచ్చిందని. పాఠం చదివిన ఐదారేళ్ళకు నేను ఆ సినిమాను చూచాను.

77. భూనుతులైన దేవతలు పూర్వము కొందరు వావివర్తనల్
మాని చరింపరో యనుచు మానవు లట్ల చరింపఁబోల దం
భోనిధులన్నియుస్ దనదు పుక్కిటఁ బట్టే నగస్త్యు డంచు నా
పూనిక కెవ్వడోపు నది పూర్వమహత్త్వము సుమ్ము భాస్కరా!

శా: దివ్యై రాచరితా న్యభావచరితా న్యర్హో న కర్తుం జన-

స్తేషాం వృత్తముదాహరన్ నరజని స్తేజఃస్వరూపాత్మనామ్,

ఆచాంతో ఘటసంభవేన చుళుకే సంగృహ్య పాథోనిధిః

కర్తుం కః స ఇవ ప్రభుః, స మహిమా తత్తాదృశాం భాస్కర!

టీక:

దివ్యైః,ఆచరితాని,అ-భావ-చరితాని = దివ్యులు చేస్సిన వావి కాని పనులను,

తేజః-స్వరూప-ఆత్మనామ్,తేషామ్, వృత్తం, ఉదాహరన్= తేజః స్వరూపులైన వాళ్ళ చేష్టను ఉదాహరిస్తూ,

నర-జనిః,జనః,కర్తుం,అర్హః,న = మానవజన్మ గల వాడు చేయటానికి అర్హుడు కాడు.

ఘటసంభవేన, పాథస్-నిధిః,చుళుకే.సంగృహ్య,ఆచాంతః = అగస్త్యుడిచేత సముద్రం పుడిసిట కూర్చిపట్టబడి,ఆచమించబడ్డది.

సః,ఇవ,కర్తుం,ప్రభుః,కః = అతడు చేసినట్లు చేయటానికి సమర్థుడు ఎవడు?

సః, తత్తాదృశాం,మహిమా = అది, వాళ్ళకు వాళ్ళే సాటి ఐన, వాళ్ళ మహిమ.

78. భూపతి కాత్మబుద్ధి మదిఁ బుట్టని చోటఁ బ్రధాను లెంత ప్ర

జ్ఞాపరిపూర్ణులైనఁ గొనసాగదు కార్యము, కార్యదక్షులై

యోపిన ద్రోణభీష్మకృపయోధు లనేకులు గూడి కౌరవ

క్ష్మాపతికార్య మేమయినఁ జాలిరె చేయగ వారు భాస్కరా!

శా: రాజ్ఞః కార్యవిచారణే నిజమతిః సమ్యక్ న చేద్వర్తతే,
సాచివ్యా న్మహతాం చ నాస్తి ఫలితం ప్రజ్ఞావతాం మంత్రిణాం;
భీష్మద్రోణకృపాదిభిః కురుపతే ర్యోద్ధైః ప్రచణ్డై రణే ,
కార్యం సాధయితుం న శక్య మభవత్,మూఢాత్మనో భాస్కర!

టీక:

కార్య-విచారణే,రాజ్ఞః,నిజ-మతిః,సమ్యక్,న,వర్తతే,చేత్ = పనులనుగూర్చిన చర్చలో రాజుకుగనుక తన బుద్ధి సరిగా నడవకపోతే,

ప్రజ్ఞావతాం,మహతాం,మంత్రిణాం,సాచివ్యాత్,చ,ఫలితం,న,అస్తి = తెలివిగల గొప్ప మంత్రుల మంత్రాంగంవలన కూడ ఫలితం ఉండదు.

మూఢాత్మనః,కురుపతేః,కార్యం, సాధయితుం = మూఢుడైన దుర్యోధనుడి పని సాధించటం,

రణే,ప్రచణ్డైః, భీష్మ-ద్రోణ-కృప-ఆదిభిః,యోద్ధైః,శక్యం,న,అభవత్ = యుద్ధంలో ప్రచండులైన భీష్మద్రోణకృపులు మొదలైన పోటరుల వల్లగాకపోయింది

79. భూరిబలాఢ్యుడైనఁ దలపోయక విక్రమశక్తిచే నహం
కారము నొందుటల్ దగవు గా దతడొక్కెడ మోసపోవుఁగా
వీరవరేణ్యు డర్జునుడు వింటికి నేనధికుండనంచుఁ దా
నూరక వింటి కెక్కిడగ నోపడు కృష్ణుడు లేమి భాస్కరా!

శా: సర్వాఢ్యో ఽపి పరాక్రమేణ న జనో మా ఽహంధియా దృప్యతు;

క్షీణే దైవబలే క్వచిత్స చ మహాన్ నిష్పాటవో వర్తతే.

వీరో విశ్వధనుష్మదగ్రగణితోఽస్మీత్యర్జునో భావయన్

సంధాతుం స్వధను శ్చ శక్తిరహితః కృష్ణే గతే భాస్కర!

టీక:

పరాక్రమేణ,సర్వ-ఆఢ్యః,అపి,జనః,అహం-ధియా,మా,దృప్యతు = పరాక్రమాన్ని బట్టి అందరకంటె అధికుడైనప్పటికి, మనిషి అహంకారంతో గర్వపడగూడదు.

దైవ-బలే,క్షీణే,సః,మహాన్,క్వచిత్,నిః-పాటవః,వర్తతే = దైవబలం తగ్గితే (సతి సప్తమి), ఆ గొప్పవాడు ఒక్కొక్కసారి బలిమి లేనివాడైపోతాడు.

'విశ్వ-ధనుష్మత్-అగ్ర-గణితః,వీరః,అస్మి' ఇతి,భావయన్, అర్జునః= విలుకాళ్ళ అందరిలోను తొలి ఎన్నికగన్న మొనగాడను నేను.' అని తలచే అర్జునుడు, కృష్ణే,గతే,స్వ-ధనుః,సంధాతుం,చ,శక్తి-రహితః = కృష్ణుడు లేకపోగా (సతి సప్తమి), తన వింటిని ఎక్కు పెట్టటానికి కూడ బలిమి లేని వాడైనాడు.

80. భ్రష్టున కర్థవంతులగు బాంధవు లెందరు కల్గినన్ నిజా
దృష్టము లేదు గావున దరిద్రతఁ బాపగలేరు సత్కృపా
దృష్టిని నిల్పి లోకుల కతిస్థిరసంపద లిచ్చు లక్ష్మి యా
జెష్ట కదేటికిన్ గలుగఁ జేయదు తోడనె పుట్టి భాస్కరా!

శా: దుర్భాగ్యస్య భవంతు నామ బహవో ఽప్యర్థాధికా బంధవో
దైన్యం తస్య మహత్ స్వభాగ్యవిహితం హర్తుం న తైః శక్యతే.

సర్వేభ్యః స్వకృపావలోకనభవాః  లక్ష్మీ ర్దదాతి శ్రియః,

జ్యేష్ఠాయా నతు దీనతాం హృతవతీ సాక్షాత్ స్వసు ర్భాస్కర!

టీక:

దుర్భాగ్యస్య,అర్థ-అధికాః,బంధవః,బహవః,భవంతు,నామ=దురదృష్టవంతుడికి సంపన్నులైన చుట్టాలు ఎందరో ఉండవచ్చు గాక!

స్వ-భాగ్య-విహితం,తస్య,దైన్యం,హర్తుం,తైః,న,శక్యతే = తన భాగ్యం తనకు కలిగించిన లేమిని పోగొట్టటం, వాళ్ళ వల్లగాదు. (విహితం=చేయబడ్డది)

లక్ష్మీః,స్వ-కృపా-అవలోకన-భవాః,శ్రియః,సర్వేభ్యః, దదాతి = లక్ష్మీదేవి, తన దయగల చూపులనుండి కలిగిన సంపదలను అందరకూ ఇస్తుంది.

సాక్షాత్,స్వసుః,జ్యేష్ఠాయాః,దీనతాం,నతు,హృతవతీ =  స్వయాన తన తోబుట్టువు ఐన జ్యేష్ఠాదేవి దారిద్ర్యాన్ని మాత్రం పోగొట్టలేదు.

81. మదిఁ దను నాసపడ్డ యెడ మంచి గుణోన్నతు డెట్టి హీనునిన్
వదలడు మేలుపట్టున నవశ్యము మున్నుగ నాదరించుగా,
త్రిదశవిమానమధ్యమునఁ దెచ్చి కృపామతి సారమేయమున్
మొదల నిడండె ధర్మజుడు మూగి సురావళి చూడ భాస్కరా!

శా: ధర్మాత్మా సుగుణో నిజాశ్రితజనం నాల్పీయసం చోజ్ఝతి,
ప్రాప్తే శ్రేయసి తస్య యచ్ఛతి ఫలం తస్యాశ్రితస్యాదితః
దత్తే స్వర్గమనాయ ధర్మతనయో దేవై ర్విమానే,శునః

స్వీయాధ్వన్య నుగామినః ప్రథమతః స్థానం దదౌ భాస్కర!

టీక:

ధర్మ-ఆత్మా,సుగుణః = ధర్మాత్ము డైన సద్గుణవంతుడు,

నిజ-ఆశ్రిత-జనం,అల్పీయసం,చ,న,ఉజ్ఝతి = తనకు ఆశ్రితుడైన కడు తక్కువ వాడినైన గూడ  వదలివేయడు.

శ్రేయసి,ప్రాప్తే = మేలు కలిగితే ( =మేలు పొందబడితే - సతి సప్తమి)

తస్య,ఫలం,ఆదితః,తస్య,ఆశ్రితస్య,యచ్ఛతి = ఆ మేలుయొక్క ఫలితాన్ని ముందుగా ఆ ఆశ్రితుడికి ఇస్తాడు.

ధర్మతనయః,స్వః-గమనాయ,దేవైః,విమానే,దత్తే = ధర్మరాజు, స్వర్గానికి పోవటానికి దేవతలచేత ఈయబడ్డ విమానంలో,

స్వీయ-అధ్వని,అనుగామినః,శునః,ప్రథమతః,స్థానం,దదౌ =  తన దారిలో తనను అనుసరించిన కుక్కకు ముందుగా చోటు ఇచ్చాడు.

82. మాటల కోర్వఁజాల డభిమానసమగ్రుడు ప్రాణహాని యౌ
చోటుల నైనఁ, దా నెదురు చూచుచునుండు గొలంకులోపలన్
నీటమునింగినప్పు డతి నీచము లాడిన రాజరాజు పో
రాట మొనర్చి నేలఁ బడడాయెను భీముని చేత భాస్కరా!

శా: క్లేశార్తో ఽ ప్యభిమానవా నుపగతో ఽప్యత్యంతదీనస్థితిం.
సంప్రాప్తో ఽప్యసుసంశయం, న సహతే శత్రో ర్వచోధర్షణం

స్వాధిక్షేప మమర్షయస్ కురుపతి ర్లీనో ప్రాదేఽ పి క్రుధా
నిష్క్రమ్యానిలజేన భీకరగదాయుద్ధే హతో భాస్కర!

టీక:

అభిమానవాస్,క్లేశ-ఆర్తః,అపి = అభిమానవంతుడు, కష్టాలతో బాధపడ్డ వాడైనాగాని,

అత్యంత-దీన-స్థితిం,ఉపగతః,అపి = మిక్కిలి దీనస్థితిని పొందినవాడైనాగాని,

అసు-సంశయం, సంప్రాప్తః,అపి = ప్రాణభయం పొందిన వాడైనా గాని,

శత్రోః,వచః-ధర్షణం,న,సహతే = శత్రువువలన మాటలతో బెదరింపును/ధిక్కారాన్ని సైచలేడు.

కురుపతిః,ప్రాదే,లీనః,అపి = దుర్యోధనుడు మడుగులో దాగుకొన్న వాడైనప్పటికి,

స్వ-అధిక్షేపం,అమర్షయస్,క్రుధా,నిష్క్రమ్య = తననుగురించిన ఎత్తిపొడుపును సహించలేక,కోపంతో బయటకు వచ్చి,

భీకర-గదా-యుద్ధే,అనిలజేన,హతః = భయంకరమైన గదాయుద్ధంలో భీమునిచేత చంపబడ్డాడు.

83. మానవనాథు డాత్మరిపుమర్మ మెరింగినవాని నేలినం
గాక జయింపలే డరులఁ, గార్ముకదక్షుడు రామభద్రు డా
దానవనాయకుస్ గెలువఁ దా నెటు లోపుఁ దదీయనాభికా
స్థానసుధస్ విభీషణుడు తార్కొని చెప్పక యున్న భాస్కరా!

శా: స్వద్విణ్మర్మవిదో జనాన్ నరపతిః కుర్యా జ్జిగీషుః ప్రియాన్,
నో చే జ్జేతు మరీన్ సుఖం బలవతా రాజ్ఞాపి నో శక్యతే.
లంకేశస్య చ కుక్షిసంస్థితసుధాం జ్ఞాత్వైవ తద్భ్రాతృతో
రామో ధన్వివరోఽపి తస్య హననే శక్తో ఽభవత్ భాస్కర!
( అస్మిన్ పద్యే ప్రసక్తో విషయః అవాల్మీకీయః.)

టీక:

జిగీషుః,నరపతిః = గెలవాలని కోరుకొనే రాజు,

స్వ-ద్విట్-మర్మ-విదః,జనాన్,ప్రియాన్,కుర్యాత్ = తన శత్రువులయొక్క రహస్యాలను తెలిసినవారిని తనకు ఇష్టులుగా చేసుకోవాలి.

నో,చేత్, అరీన్,సుఖం,జేతుం,బలవతా,రాజ్ఞా,అపి,నో,శక్యతే = లేకపోతే, శత్రువులను తేలికగా గెలవటం, బలవంతుడైన రాజుచేతగూడ శక్యం కాదు.

లంకేశస్య,చ,కుక్షి-సంస్థిత-సుధాం = రావణుడియొక్క పొట్టలో ఉన్న అమృతాన్నిగురించి

తత్-భ్రాతృతః,జ్ఞాత్వా,ఏవ = అతడి తమ్ముడివలన తెలుసుకొని మాత్రమే

ధన్వి-వరః,రామః,అపి,అస్య,హననే,శక్తః,అభవత్ = మేటి విలుకాడైన రాముడుకూడ, రావణుడిని చంపగలిగిన వాడైనాడు.

ఈ పద్యంలో చెప్పిన విషయం వాల్మికీయం కాదు. రావణుడి తలలు ఎన్ని నరకినా కొత్తవి మొలుస్తూ ఉండడంతో- అతడి పొట్టలో అమృతం ఉన్నదని, దానిని కొట్టితేకాని ఆ తలలు మొలవటం ఆగదని, విభీషణుడు రాముడికి

చెప్పాడట,అప్పుడు రాముడు రావణుడి 'పొట్టకొట్టి' చంపాడట. ఇక, మన తలతిక్క చలచిత్రాలలో దీనికి ఇంక కొంత వింత కల్పన కలుస్తుంది.

84. మానవు డాత్మకిష్టమగు మంచి ప్రయోజన మాచరించుచోఁ
గానక యల్పు డొక్క డది గాదని పల్కిన వాని పల్కుకై
మానగఁ జూడడా పని సమంచితభోజనవేళ నీగ కా
లూనిన వంటకంబుఁ దినకుండగ నేర్పగునోటు భాస్కరా!

శా: ఇష్టార్థానుభవానుషక్తమనసో లోకస్య నైవాదరః
కేనాప్యల్పధియా నిషేధవచనేషూక్తేషు సంజాయతే,
భుంజానో మధురాన్న మిష్ట మసకృత్ దంశైః పతద్భిః పద్భిః
స్పృష్టం న త్యజతి ప్రదుష్ట మితి తత్ విజ్ఞో నరో భాస్కర!

టీక:

ఇష్ట-అర్థ-అనుభవ-అనుషక్త-మనసః,లోకస్య= కోరుకొన్న విషయాలను అనుభవించటంలో మనసు పెట్టుకొన్న వాడికి,

కేన,అపి,అల్ప,ధియా,ఉక్తేషు,నిషేధ-వచనేషు = ఎవడైన తెలివి తక్కువ వాడిచేత చెప్పబడ్డ నిషేధపు మాటలపట్ల ( = వద్దు అని చెపుతూ ఉంటే)

ఆదరః,సంజాయతే,న,ఏవ = ఆదరమే కలుగదు. ( = పట్టించుకోడు)

ఇష్టం,మధుర-అన్నం,భుంజానః,నరః = నచ్చిన, రుచిగల, ఆహారాన్ని తింటూ ఉన్న వాడు,

పతద్భిః,దంశైః,అసకృత్,పద్భిః,స్పృష్టం,ప్రదుష్టం,ఇతి= వాలుతున్న ఈగలచేత పలుమార్లు పాదాలతో తాకబడ్డది కాబటి,చెడ్డదై పోయింది అని,

తత్,విజ్ఞః,న,త్యజతి = దానిని ( అన్నాన్ని ), తెలిసినవాడు వదలి పెట్టడు.

85. మానిని చెప్పు నె ట్లెరుకమాలినవాడటు సేసినన్ మహా
హాని ఘటించు నే ఘనునికైన నసంశయ ముర్విపైఁ, గృపా
హీనతఁ బల్కినన్ దశరథేశ్వరు డంగన మాటకై గుణాం
భోనిధి రాముఁ బాసి చనిపోవడె శోకముతోడ భాస్కరా!

శా: మూఢాత్మా యది దుష్టదారవచనాన్యాకర్ణ్య కర్తా తథా,
హానిం గచ్ఛతి కీదృశో ఽ పి మహితో లోకస్తు నిఃసంశయం,
కైకేయ్యాః అదయాత్మనో దశరథః శ్రుత్వా వచః సద్గుణం
రామం ప్రాణసమం ప్రవాస్య తనయం, నష్టః శుచా భాస్కర!

టీక:

లోకః,తు,మూఢ-ఆత్మా = మనిషి గనుక, బుద్ధిమాలినవాడై

దుష్ట-దార-వచనాని,ఆకర్ణ్య,తథా,కర్తా,యది = చెడ్డదైన తన భార్యయొక్క మాటలను చెవిన బెట్టి, అలా చేస్తే,

కీదృశః,మహితః,అపి,హానిం,గచ్ఛతి = ఎటువంటి గొప్పవాడైనా గాని, కీడును పొందుతాడు.

అ-దయా-ఆత్మనః,కైకేయ్యాః,వచః,శ్రుత్వా,దశరథః = జాలి లేని కైకేయి

మాటను విని,దశరథుడు,

సత్-గుణం,ప్రాణ-సమం,తనయం,రామం,ప్రవాస్య = గుణవంతుడు,తనకు ప్రాణసమానుడు, ఐన కొడుకు రాముడిని ప్రవాసం పంపి,

శుచా,నష్టః = దుఃఖంతో మరణించాడు.

**86. మునుపొనరించు పాతక మమోఘము జీవులకెల్లఁ బూని యా**
**వెనుకటి జన్మమం దనుభవింపక తీరదు, రాఘవుండు వా**
**లినిఁ బడనేసి తా మగుడ లీల యదూద్భవుడై కిరాతుచే**
**వినిశితబాణపాతమున వీడ్కొనడే తనమేను భాస్కరా!**

**శా: ప్రాగ్జన్మాచరితాఘ మీషదపి వా భూర్యేవ వా, జీవినాం**
**వ్యర్థం నైవ భవ, త్యనంతరభవే భోగ్యం ధ్రువం తత్ఫలం,**
**ఛన్నో వాలిన మాశుగేన హతవాన్ రామో,ఽపరస్మిన్ భవే**
**కృష్ణో వ్యాధశరాహతో నిజశరీరాంతం గతో భాస్కర!**

టీక:

జీవినాం,ప్రాక్-జన్మ-ఆచరిత,అఘం,ఈషత్,అపి,వా,భూరి,ఏవ,వా = జీవుల యొక్క ముందటి జన్మాలలో చేసుకొన్న పాపం, చిన్నది గాని, పెద్దదే కాని,

వ్యర్థం,న,ఏవ,భవతి = నిష్ఫలం కానే కాదు.

అనంతర-భవే,తత్-ఫలం, ధ్రువం,భోగ్యం్ = తరువాతి జన్మలో దానిఫలితం తప్పక అనుభవించ వలసినదే.

ఛన్నః,ఆశుగేన, వాలినం, హతవాన్,రామః = చాటున డాగి బాణంతో వాలిని చంపిన రాముడు,

అపరస్మిన్,భవే,కృష్ణః = మారొక జన్మలో కృష్ణుడై,

వ్యాధ-శర-ఆహతః,మిజ-శరీర-అంతం,గతః = వేటగాడి బాణంచేత కొట్టబడి, తన శరీరపు అవసానాన్ని పొందాడు.

**87.** **రాకొమరుల్ రసజ్ఞునిఁ దిరంబుగ మన్నన నుంచినట్లు భూ**
**లోకమునందు మూఢుఁ దమలోపల నుంపరు నిక్కమే కదా,**
**చేకొని ముద్దుగాఁ జదువు చిల్కను బెంతురుగాక పెంతురే**
**కాకము నెవ్వరైన శుభకారణ సన్మునిసేవ్య భాస్కరా!**

**శా:** **విద్వాంసం సరసం మనోజ్ఞవచనం ప్రేమ్ణా ఉఊద్రియంతే నృపాః**
**న త్వజ్ఞం విరసం కఠోరవచనం వాంఛంతి నీచం జనం,**
**వాంఛంత్యేవ జనాః యథోక్తవచనాలాపం మనోజ్ఞాకృతిం**
**కీరం పాలయితుం, సుదుఃశ్రవరుతం నో వాయసం భాస్కర!**

టీక:

విద్వాంసం,సరసం,మనోజ్ఞ-వచనం = విద్వాంసుడు, సరసుడు, మనోహరంగా మాటాడేవాడు,ఐన వాడిని,

నృపాః,ప్రేమ్ణా,ఆద్రియంతే =రాజులు ప్రేమతో ఆదరిస్తారు.

అజ్ఞం,విరసం,కఠోర-వచనం,నీచం,జనం,తు న = ఏమీ తెలియనివాడు,మోటు వాడు,పెళుసు మాటల వాడు, ఐన అల్పుడిని మాత్రం ఆదరించరు.

మనోజ్ఞ-ఆకృతిం,యథా-ఉక్త-వచన-ఆలాపం = అందమైన రూపం గలది, చెప్పిన మాటలను చెప్పినట్లు పలికేది,ఐన,

కీరం,పాలయితుం,ఏవ,జనాః, వాంఛంతి = చిలుకను పెంచుకోవటనికే జనులు కోరుకొంటారు.

సు-దుఃశ్రవ-రుతం,వాయసం,పాలయితుం,నో,వాంఛంతి= ఏ మాత్రం వినజాలని అరపులు అరచే కాకిని పెంచుకో గోరరు.

**88. లోకములోన దుర్జనుల లోతు నెరుంగక చేరరాదు సు**
**శ్లోకుడు చేరినం గవయఁ జూతురు చేయుదు రెక్కసక్కెముల్ ,**
**కోకిలఁ గన్నచోట గుమిగూడి యసహ్యపుఁ గూతలార్చుచున్**
**గాకులు తన్నవే తరిమి కాయము తల్లడమంద భాస్కరా!**

**శా: సాధు ర్గచ్ఛతు నాంతికం ఖలహృదాం, తేషా మజానన్ విధం,**
**గత్వా గచ్ఛతి కేవలం నిరసనం నిందాం భృశం హేళనం,**
**దృష్ట స్తోటిపదాహతః , శ్రుతికఠోరోచ్చైరుతై ర్ధావ్యతే**
**కాకానాం నిచయం గతః పరభృతః, కిం పూజ్యతే భాస్కర!**

టీక:

ఖల-హృదాం,విధం,అ-జానన్ = చెడ్డ మనసు గలవాళ్ళ పద్ధతిని తెలియక,

తేషాం,అంతికం,సాధుః,న,గచ్ఛతు = వాళ్ళ దగ్గరకు మంచివాడు పోరాదు.
గత్వా, నిరసనం,నిందాం,భృశం,హేళనం,కేవలం,గచ్ఛతి=పోయి, తిరస్కారాన్ని నిందను మిక్కిలి హేళనను మాత్రమే పొందుతాడు.
కాకానాం,నిచయం,గతః,పరభృతః = కాకుల గుంపును చేరిన కోకిల,
దృష్టః,త్రోటి-పద-ఆహతః= కనబడగనే,ముక్కులతో కాళ్ళతో తన్నబడుతుంద.
శ్రుతి-కఠోర-ఉచ్చైః-రుతైః,ధావ్యతే = చెవులకు బెట్టిదమైన పెద్ద పెద్ద అరపులతో తరుమబడుతుంది.
పూజ్యతే,కిం ? = పూజించబడుతుందా ఏమి!

**89. లోను దృఢంబుగాని పెను లోభిని నమ్మి యసాధ్యకార్యముల్**
**గానక పూనునే నతడు గ్రక్కునఁ గూలును, నోటిపుట్టిపై**
**మానవు డెక్కిపోవ నొకమాటు బుటుక్కున ముంపకుండునే**
**తానొక లోతునం గెడసి దానిఁ దరింపగలేక భాస్కరా!**

**శా: కార్యం సాధయితుం ధనైకకరణం, విశ్వస్య యో లోభినః**
**సాహాయ్యం యతతే జనః, స భవతి క్లేశాకులః కేవలం,**
**గంభీరాం తటినీం జనేన తరితుం ప్రాప్తః ప్లవో దుర్బలః,**
**వార్వేగస్ఫుటితో నిమజ్జయతి తం మధ్యేజలం భాస్కర!**

టీక:
లోభినః,సాహాయ్యం,విశ్వస్య,యః,జనః = పిసినారి వాడి సాయాన్ని

నమ్ముకొని, ఎవడైతే

ధన-ఏక-కరణం,కార్యం,సాధయితుం,యతతే = డబ్బు మాత్రమే సాధనంగా ఉండే పనిని సాధించటానికి ప్రయత్నిస్తాడో,

సః,కేవలం, క్లేశ-ఆకులః,భవతి = వాడు, కేవలం కష్టాలతో చిక్కులు పడేవాడు మాత్రమే ఔతాడు.

గంభీరాం,తటినీం,తరితుం,జనేన,ప్రాప్తః,దుర్బలః,ప్లవః = లోతైన నదిని దాటటానికి,మనిషిచేత పొందబడిన ఓటి తెప్ప,

వాః-వేగ-స్ఫుటితః,తం,మధ్యేజలం,నిమజ్జయతి = నీటి దెబ్బకు పగిలి, వాడిని నీళ్ళ నట్టనడుమ ముంచుతుంది.

**90.** **వంచన యింతలేక యెటువంటి మహాత్ముల నాశ్రయించినన్**
**గొంచెమె కాని మేలు సమకూర దదృష్టము లేనివారికిన్**
**సంచితబుద్ధి బ్రహ్మ ననిశంబును వీపున మోచునట్టి రా**
**యంచకు దుంపతూండ్లు దిననాయెఁ గదా ఫలమేమి భాస్కరా!**

**శా:** **భాగ్యాత్ యస్య యదస్తి తత్స లభతే భోగ్యం, తతో నాధికం,**
**మాహాత్మ్యస్య కథైవ నాస్తి మహతో ఽప్యత్రాశ్రయస్య ప్రభోః**
**స్రష్టారం జగతాం వహంతి వపుషా హంసా విధేయాః సదా,**
**భుక్త్యర్థం బిసతంతవో హి విధినా తేషాం కృతా భాస్కర!**

టీక:

భాగ్యాత్,యస్య,యత్,భోగ్యం,అస్తి, తత్,సః,లభతే = అదృష్టాన్నిబట్టి, ఎవడికి ఏది అనుభవించదగ్గది ఉన్నదో వాడు దానిని పొందుతాడు.

తతః,అధికం,న = అంతకంటే ఎక్కువ ఉండదు.

ఆశ్రయస్య,ప్రభోః,మహతః,అపి, = తనకు ఆశ్రయమైన ప్రభువు గొప్ప వాడైనప్పటికి,

మాహాత్మ్యస్య,కథా,ఏవ,అత్ర,న,అస్తి =ఆ గొప్పదనపు మాటే ఈ విషయంలో ఉండదు.

హంసాః,సదా,విధేయాః,జగతాం,స్రష్టారం,వపుషా,వహంతి = హంసలు ఎల్లప్పుడు విధేయాలై, లోకాల సృష్టికర్తను తమ దేహంతో మోస్తాయి.

తేషాం, భుక్తి-అర్థం,విధినా,బిస-తంతవః,విహితాః,హి = వాటికి తిండికోసం, బ్రహ్మచేత తామరతూడులు విధించబడ్డాయి కదా!

**91.** **వట్టుచుఁ దండ్రి యత్యధమవర్తను డైననుగాని వానికిం**
**బుట్టిన పుత్రకుండు తన పుణ్యవశంబున దొడ్డ ధన్యుడౌ,**
**నెట్టన, మర్రి విత్తు మును పెంతయుఁ గొంచెము దానఁబుట్టు నా**
**చెట్టు మహోన్నతత్త్వమునుఁ జెందదె శాఖల నిండి భాస్కరా!**

**శా:** **నీచో దుర్మతిరస్తునామ జనకో దుష్టప్రవృత్తిః, క్వచిత్**
**జాత స్తస్య సుతస్తు పుణ్యవశతః పూజ్యో మహాన్ వర్తతే**
**బీజం స్వల్పమపి స్థితం వటఫలే, వృక్షస్తు జాత స్తతః**

**శాఖాభి ర్వితతః సమున్నతతను శ్ఛాయాప్రదో భాస్కర!**

టీక:

జనకః,నీచః,దుర్మతిః,దుష్ట-ప్రవృత్తిః,అస్తు,నామ = తండ్రి నీచుడు,చెడు బుద్ధి ఉన్నవాడు, చెడ్డ ప్రవర్తన గలవాడు కావచ్చు గాక!

క్వచిత్ = ఒక్కొక్కసారి,

తస్య,జాతః, సుతః,తు = వాడికి పుట్టిన కొడుకు మాత్రం,

పుణ్య-వశతః,మహాన్,పూజ్యః,వర్తతే = పుణ్యంకొద్ది, గొప్పవాడిగా, మాన్యుడిగా ఉంటూ ఉంటాడు. ( తండ్రి పుణ్యం కొద్ది గాని,కొడుకు పుణ్యం కొద్ది గాని)

వట-ఫలే,స్థితం,బీజం,స్వల్పం,అపి = మర్రిపండులో ఉన్న గించ చాల చిన్నదే ఐనప్పటికి,

తతః,జాతః,వృక్షః,తు = దానివలన పుట్టిన చెట్టు మాత్రం,

శాఖాభిః,వితతః,సమున్నత-తనుః,ఛాయాప్రదః = కొమ్మలతో విస్తృతమైనది, ఎత్తైన మూర్తి గలది, నీడను ఇచ్చేది.

**92. వలనుగఁ గానలందు బ్రతివర్షమునన్ బులి నాలుగైదు పి**
**ల్లలఁ గను దూడ నొక్కటి నిలన్ గను ధేనువు రెండు మూడు నే**
**డుల కటులైన బెబ్బులి కుటుంబము లల్పము లాయె, నాల మం**
**దలు గడు వృద్ధి జెందవె యధర్మము ధర్మముఁ దెల్ప భాస్కరా!**

**శా: గౌ ర్వత్సం పర మేక మేకశరదా ద్విత్రై శ్చవా వత్సరైః,**

**అబ్దే ఽ బ్దే విపినేషు పంచ షడపి వ్యాఘ్రీ ప్రసూతే శిశూన్,**

**వ్యాఘ్రీభ్యస్తు తథాపి సంతి నితరాం గావస్తు సంఖ్యాధికాః**

**ధర్మాధర్మవివర్ధనక్షయణయో రేవం స్థితి ర్భాస్కర!**

టీక:

గౌః,ఏక-శరదా,ద్వి-త్రైః,వత్సరైః,చ,వా,పరం,ఏకం,వత్సం,ఏవ,ప్రసూతే = ఆవు, ఒక ఏటికి గాని, రెండు మూడేళ్ళకుగాని, ఒక్క దూడనే ఈనుతుంది.

విపినేషు,వ్యాఘ్రీ, అబ్దే,అబ్దే, పంచ,షట్,అపి,శిశూన్,ప్రసూతే = అడవులలో పులి, ప్రతి ఏట, ఐదిటిని ఆరిటిని కూడ పిల్లలను ఈనుతుంది.

తథా,అపి,గావః,తు,వ్యాఘ్రీభ్యః,నితరాం,సంఖ్యా-అధికాః,సంతి = అలా ఐనా కాని, ఆవులు మాత్రం పులులకంటే మిక్కిలి ఎక్కువ సంఖ్యలో ఉంటాయి.

ధర్మ-అధర్మ-వివర్ధన-క్షయణయోః,స్థితిః,ఏవం = ధర్మము మరియు అధర్మములయొక్క వృద్ధి మరియు నాశనాల స్థితి ఈ రకంగా ఉంటుంది.

**93.** **వలవదు క్రూరసంగతి యవశ్య మొకప్పుడు సేయఁబడ్డచోఁ**

**గొలదియ కాక యెక్కువలు గూడవు, తమ్ములపాకు లోపలన్**

**గలసిన సున్న మించుకయ కాక మరించుక యెక్కువైనచో**

**నలుగడఁ జుర్రు చుర్రు మని నాలుక పొక్కక యున్నె భాస్కరా!**

**శా:** **క్రూరై ర్బుద్ధిమతా మయోగ్యచరితై ర్నైవోచితం మేళనం,**

**కర్తవ్యం యది చేత్తు, యావ దుచితం తావత్, తతో నాధికం,**

**తాంబూలం సుధయైవ రజ్యతి, తతో గ్రాహ్య ప్రమాణోచితా,**

**యుక్తా చేదధికా, రసో న, రసనా విస్ఫోటతే భాస్కర!**

టీక:

అ-యోగ్య-చరిత్రైః,క్రూరైః,మేళనం,బుద్ధిమతాం,ఉచితం,న,ఏవ = తగని నడవడి గల క్రూరులతో కలవటం బుద్ధిమంతులకు తగినది కానే కాదు.

యది,కర్తవ్యం,చేత్,తు,యావత్,ఉచితం,తావత్,తతః,అధికం,న = ఒకవేళ చేయవలసి వచ్చినట్లైతే గనుక,ఎంత తగునో అంతే. అంతకంటె ఎక్కువ వద్దు.

తాంబూలం, సుధయా,ఏవ,రజ్యతి.తతః,ప్రమాణ-ఉచితా,గ్రాహ్య = తాంబూలం సున్నంవలననే ఎర్రబడుతుంది. కాబట్టి కొలతకు తగినంత తీసుకోదగ్గది.

అధికా,యుక్తా,చేత్, రసః,న, రసనా,విస్ఫోటతే = ఎక్కువగా కలపబడితే గనుక, రుచి ఉండటం కాదు, నాలుక పొక్కిపోతుంది.

**94.** **వానికి విద్యచేత సిరి వచ్చె నటంచును విద్య నేర్వఁగాఁ**
**బూనినఁ బూనుఁగాక తన పుణ్యము చాలక భాగ్యరేఖకుం**
**బూనగ నెవ్వ డోపు, సరిపో, చెవి పెంచును గా కదృష్టతా**
**హీనుడు కర్ణభూషణము లెట్లు గణింపగ నోపు భాస్కరా!**

**శా:** **దృష్ట్వా విత్తముపార్జితం మతిమతా విద్యావతా విద్యయా,**
**విద్యాం కోప్యపరశ్చ సాధయతు వా,భాగ్యం తు కో యచ్ఛతి?**
**కర్ణౌ స్వౌ పరిపాల్య వేధయతు వా స్వాధీనతాయా జనః,**

**ప్రాప్తుం తేన కథం ను కుండలయుగం భాగ్యం నచేత్ భాస్కర!**

టీక:

మతిమతా,విద్యావతా,విద్యయా,ఉపార్జితం,విత్తం,దృష్ట్వా = తెలివిగల విద్యావంతునిచేత, విద్యతో సంపాదింపబడ్డ ధనాన్ని చూచి,

అపరః,కః,అపి,విద్యాం,సాధయతు,వా = మరొకడు ఎవడైనా విద్యను సాధించవచ్చు గాక!

భాగ్యం, తు,కః,యచ్ఛతి ? = మరి, అదృష్టాన్ని ఎవడు ఇస్తాడు?

స్వ-అధీనతాయాః = తన వశంలోని పని గాబట్టి,

జనః,స్వౌ,కర్ణౌ,పరిపాల్య,వేధయతు,వా = మనిషి, తన రెండు చెవులను బాగా చూచుకొని, కుట్టించుకోవచ్చు గాక!

భాగ్యం,న,చేత్, తేన,కుండల-యుగం,కథం,ప్రాప్యం,ను = అదృష్టం లేకపోతే, వాడిచేత కుండలాల జత ఎలా పొందబడుతుంది మరి ?

**95.** **సంతతపుణ్యశాలి నొక జాడను సంపద వాసిపోయి తా**
**నంతటఁ బోక నెట్టుకొని యెప్పటియట్ల వసించి యుండు, మా**
**సాంతమునందుఁ జందురుని నన్ని కళల్ పెడఁబాసి పోయినన్**
**గాంతి వహింప డోటు తిరుగంబడి దేహము నిండ భాస్కరా!**

**శా:** **హానిం పుణ్యయుతో జనో వ్రజతి నో సంపత్సు నష్టాస్వపి,**
**ప్రాప్నోతి శ్రియ మాత్మనః పునరపి క్లేశాన్ స నోద్వాస్థితః,**

**మాసాంతే క్షయమేత్య తిష్ఠతి కలాహీనో విధు ర్నిష్ప్రభో,**

**భూయః పూర్ణకలో విభాతి రుచిభిః శుక్లే దళే భాస్కర!**

టీక:

పుణ్య-యుతః,జనః,సంపత్సు,నష్టాసు,అపి,హానిం,నో,వ్రజతి = పుణ్యం గల వాడు, సంపదలు పోయినపప్పటికి, (సతి సప్తమి),కీడును పొందడు.

క్లేశాన్ సోఢ్వా,స్థితః,సః,ఆత్మనః,శ్రియం,పునః,ప్రాప్నోతి = కష్టాలను తట్టుకొని నిలచి,అతడు,తన సంపదను మరల పొందుతాడు.

విధుః,క్షయం,ఏత్య,మాస-అంతే,కళా-హీనః,నిః-ప్రభః,తిష్ఠతి = చంద్రుడు తగ్గుదలను పొంది, నెల చివరలో కళలు లేకుండ, వెలుగు పోయి ఉంటాడు.

శుక్ల-దళే,భూయః,పూర్ణ-కలః,రుచిభిః,విభాతి = శుక్లపక్షంలో,మరల నిండిన కళలతో ఉండి వెలుగులతో మెరుస్తాడు.

**96.** **సకలజనప్రియత్వము నిజంబుగఁ గల్గిన పుణ్యశాలి కొ**

**క్కొకయెడ నాపదైనఁ దడవుండదు వేగమె పాసిపోవుగా,**

**యకలుషమూర్తియైన యమృతాంశుడు,రాహువు తన్ను మ్రింగినన్**

**డకటక మాని యుండడె దృఢస్థితి నెప్పటియట్ల భాస్కరా!**

**శా:** **లోకాభీష్టమహాత్మనః సుకృతినో నైవాపదః ప్రాయశః,**

**సంప్రాప్తా యదివా క్వచిత్,తమచిరా న్ముక్త్వాఽపయాంతి ధ్రువం,**

**కాలాధీనతయా విధుంతుదముఖగ్రస్తోఽపి చంద్రః క్షణా-**

**న్నిర్ముక్తో రుచిభి ర్విభాతి హి యథాపూర్వం స్థితో భాస్కర!**

టీక:

లోక-అభీష్ట-మహాత్మనః,సుకృతినః,ప్రాయశః,ఆపదః,న,ఏవ = జనులకు ఇష్టుడైన పుణ్యశాలికి, ఆపదలు దాదాపు కలుగనే కలుగవు.

క్వచిత్,యది,సంప్రాప్తాః,వా, అచిరాత్,తం,ముక్త్వా,అపయాంతి = ఒక్కొక్కసారి వచ్చినా గాని,కొద్ది కాలంలోనే అతడిని వదలి తొలగిపోతాయి.

కాల-అధీనతయా, చంద్రః,విధుంతుద-ముఖ-గ్రస్తః,అపి = కాలానికి లోబడి ఉండటంచేత, చంద్రుడు రాహువు నోటికి చిక్కుబడ్డా గాని,

క్షణాత్,నిర్ముక్తః,యథా-పూర్వం,స్థితః,రుచిభిః,విభాతి,హి = క్షణకాలంలో విడువబడి, మునుపటిలాగే ఉండి, కాంతులతో వెలిగిపోతాడు గదా!

**97. సన్నుతకార్యదక్షుడొక చాయ నిజప్రభ యప్రకాశమై**
**యున్నపుడైన లోకులకు నొండొకమే లొనరించు సత్త్వసం**
**పన్నుడు భీము డా ద్విజుల ప్రాణము కావడె యేకచక్రమం**
**దెన్నికగా బకాసురుని నేపున రూపడగించి భాస్కరా!**

**శా: ప్రచ్ఛన్నో జగదప్రకాశితబలః స్థిత్వా ఒపి లోకప్రియం**
**సత్కార్యక్షమశక్తిమాన్ జనహితాసక్తః కరోత్యుత్తమః**
**విప్రాకారతయైకచక్రనగరే భీమో నిగూఢో వసన్**
**లోకాన్ తత్ర రరక్ష మానుషభుజం హత్వా బకం భాస్కర!**

టీక:

జన-హిత-ఆసక్తః,సత్-కార్య-క్షమ-శక్తిమాన్,ఉత్తమః = జనుల మేలు మీద ఆసక్తి ఉన్నవాడు,మంచి పనికి తగిన శక్తి ఉన్నవాడు,ఐన ఉత్తముడు,

జగత్-అప్రకాశిత-బలః,ప్రచ్ఛన్నః,స్థిత్వా,అపి = లోకానికి వెల్లడి చేయబడని బలం గలవాడై నిగూఢంగా ఉన్నా గాని,

లోక-ప్రియం,కరోతి = జనులకు మేలును చేస్తాడు.

ఏకచక్రనగరే,విప్ర-ఆకారతయా, నిగూఢః,వసన్,భీమః = ఏకచక్రపురంలో, బ్రాహ్మణవేషంతో కడు గుట్టుగా ఉంటున్న భీముడు,

మానుష-భుజం,బకం,హత్వా,తత్ర,లోకాన్,రరక్ష = మనుష్యులను తినే రాక్షసుడైన బకుడిని చంపి, అక్కడి జనులను కాపాడాడు.

మూలంలో 'ద్విజుల' అన్నాడు కాబట్టి,'లోకాన్' కు మారు 'విప్రాన్' అని ఐనా.

**98.** **సరసగుణప్రపూర్ణునకు సన్నపు దుర్గుణ మొక్క వేళ యం**
**దొరసిన నిట్లు నీకుఁ దగునో యని చెప్పిన మాననేర్చుఁగా,**
**బురద యొకించుకంత తముఁ బొందిన వేళలఁ జిల్ల విత్తుపై**
**నొరసిన నిర్మలత్వమున నుండవె నీరము లెల్ల భాస్కరా!**

**శా:** **జాత శ్చే ద్గుణశాలినో విధివశా దల్పః క్వచిద్దుర్గుణః,**
**'యుక్తోఽయం తవ నే'తి బోధనవశాత్ త్యక్తుం స శక్నోతి తం,**
**కించిత్పంకసమాగమేన మలినం భూత్వాఽ ప్యపేయం జలం,**

**సంయోగా త్కతకేన నిర్మలతయా పానోచితం భాస్కర!**

టీక:

గుణ-శాలినః,విధివశాత్,క్వచిత్,అల్పః,దుర్గుణః,జాతః,చేత్ = గుణశాలి ఐనవాడికి, విధివశన ఎప్పుడైన చిన్న దుర్గుణం కలిగితే గనుక ,

' అయం,తవ,యుక్తః,న' ఇతి,బోధనవశాత్ = ' ఇది నీకు తగినది కాదు.' అని బోధించటంతో

సః,తం,త్యక్తుం,శక్తః,అస్తి = అతడు దానిని వదలటానికి సమర్ధుడౌతాడు.

జలం,కించిత్-పంక-సమాగమాత్,మలినం,అపేయం,భూత్వా = నీరు, కొంచెం బురద తగలటంవలన మురికి ఐ, త్రాగరానిదిగా ఉండి,

కతకేన,సంయోగాత్,నిర్మలతయా,పాన-ఉచితం = చిల్ల గింజతో కలవటంవలన స్వచ్ఛతకలగటంతో త్రాగదగ్గది ఔతుంది.

**99. సరసదయాగుణంబు గల జాణ మహింగడు నొచ్చి యుండియున్**
**దరుచుగ వాని కాసపడి డాయగ వత్తురు లోకు లెట్లనన్**
**జెరకు రసంబు గానుగనుఁ జిప్పిలిపోయినమీదఁ బిప్పియై**
**ధరఁ బడి యున్నఁ జేరవె ముదంబునఁ జీమలు పెక్కు భాస్కరా!**

**శా: త్యాగీ నిత్యదయాగుణో వితరణాత్ క్లిష్టోఽపి దీనః స్వయం,**
**సాకాంక్షా స్తముపాశ్రయంతి హి జనా స్తస్యాం దశాయా మపి,**
**ఇక్షౌ యంత్రనిపేషణోజ్ఝితరసే నిస్సారపిష్టే స్థితే**

**తస్మిన్నప్యనిశం పతంతి బహవో దంశా ముదా భాస్కర!**

టీక:

నిత్య-దయా-గుణః,త్యాగీ = ఎప్పుడూ దయాగుణం గల త్యాగి ఐనవాడు,

వితరణాత్,దీనః,స్వయం,క్లిష్టః,అపి =దానంవలన సంపదలెనివాడై, తానే కష్టాలపాలై ఉన్నప్పటికి,

తస్యాం,దశాయాం,అపి = ఆ దశలో కూడ,

స-ఆకాంక్షాః,జనాః,తం,సముపాశ్రయంతి,హి = కోరికలతో ఉన్న జనులు అతడిని చేరవస్తారు గదా!

ఇక్షౌ,యంత్ర-నిపేషణ-ఉజ్ఝిత-రసే,నిః-సార-పిష్టే,స్థితే = చెరకు, గానుగలో నలగటంతో రసాన్ని వదలుకొని, సారం లేని పిప్పిగా ఉన్నప్పుడు (సతి సప్తమి)

తస్మిన్, అపి,అనిశం, బహవః,దంశాః,ముదా,పతంతి = దానిమీదకూడ, ఎప్పుడూ ఎన్నో ఈగలు సంతోషంతో వాలుతూ ఉంటాయి.

**100.** **సారవివేకవర్తనల సన్నుతి కెక్కినవారిలోపలన్**
**జేరినయంత మూఢులకుఁ జేపడ దా నడ, యెట్టులన్నఁ, గా**
**సారములోన హంసముల సంగతి నుండెడు కొంగపిట్ట కే**
**తీరునఁ గల్గనేర్చును దదీయగతుల్ దలపోయ భాస్కరా!**

**శా:** **విద్యాజ్ఞానవివేకవృత్తమహితైః ఖ్యాతై ర్వృద్ధైః సంయుతే**

**మూఢే, కేవలసంగత స్తు సుగుణ స్తేషాం న సంక్రామతి.**

**కాసారే నివసంతు నామ నిరతం హంసై ర్బకాః సంగతాః,**

**హంసానాం గమనం కదాపిచ బకై ర్న ప్రాప్యతే భాస్కర!**

టీక:

విద్యా-జ్ఞాన-వివేక-వృత్త-మహితైః,ఖ్యాతైః = చదువు,జ్ఞానం,వివేకము, నడవడికలతో గొప్పవారై పేరుగన్న

బుద్ధైః,సంయుతే,మూఢే = పండితులతో కలసి ఉన్న మూఢునియందు,

కేవల-సంగతః,తు,తేషాం,సుగుణః,న,సంక్రామతి = ఆ కలసి ఉన్నంత మాత్రాననే, వాళ్ళ మంచి లక్షణం చొరబడదు.

కాసారే,బకాః,నిరతం,హంసైః,సంగతాః,నివసంతు నామ = సరస్సులో కొంగలు, ఎప్పుడూ హంసలతో కూడకొని నివసించవచ్చు గాక!

హంసానాం,గమనం,కదా అపి చ, బకైః,న,ప్రాప్యతే = హంసల నడక, ఎప్పటికికూడ కొంగలచేత పొందబడదు. ( కొంగలకు రాదు.)

**101.** **స్థానము తప్పి వచ్చునెడఁ దా నెటువంటి బలాఢ్యుడున్ నిజ**
**స్థానకుడైన యల్పుని కతంబున నైనను మోసపోవుగా**
**కానలలోపల న్వెడలి గంధగజం బొకనాడు నీటిలోఁ**
**గానక చొచ్చినన్ మొసలి కాటుకు లోబడకున్నె భాస్కరా!**

**శా:** **త్యక్త్వా స్వస్థల మేతిచే త్ప్రరభువం లోకో బలాఢ్యో ౽పి వా**

**తత్రత్యాల్పజనేన కేనచిదపి స్వైరం పరాభూయతే,**

**కాంతారే గిరికందరా న్మదకరీ గత్వా సయూథః సరః,**

**తన్నీరస్థితనక్రనిగ్రహవశః సంక్లిశ్యతే భాస్కర!**

టీక:

లోకః,బల-ఆఢ్యః,అపి,వా = మనిషి, బలవంతుడైతే కావచ్చు గాక!

స్వ-స్థలం,త్యక్త్వా,పర-భువం,ఏతి,చేత్ = తన తావును విడచి వేరు చోటికి పోతే గనుక,

తత్ర,కేన చిత్,అల్ప-జనేన,చ,స్వైరం,పరాభూయతే = అక్కడ, ఏ అల్పుడిచేతనైన కూడ, వాడి ఇష్టం వచ్చినట్లు, అవమానింపబడుతాడు.

కాంతారే,మద-కరీ, స-యూథః,గిరి-కందరాత్, సరః,గత్వా = అడవిలో మదగజం,తన మందతోపాటు కొండ గుహనుండి సరస్సుకు పోయి,

తత్-నీర-గ్రహ-నక్ర-నిగ్రహ-వశః,సంక్లిశ్యతే = ఆ సరస్సు నీటిలోని మొసలియొక్క పట్టుకు చిక్కి, బాధించబడుతుంది.

**102.** **సిరిగలవాని కెయ్యెడలఁ జేసిన మేలది(దానము?)నిష్ఫలంబగుస్**

**నెరిగురి గాదు పేదలకుఁ జేసిన సత్ఫలంబగుస్**

**వరపున వచ్చి మేఘుడొక వర్షము వాడిన చేలమీదటస్**

**గురిసినఁగాక యంబుధులఁ గుర్వగ నేమి ఫలంబు భాస్కరా!**

**శా:** **వ్యర్థం విత్తవతే కృతం వితరణం, దాతు శ్చ లబ్ధు శ్చ వా;**

**దీనేభ్యో యది దత్త ముత్తమఫలం యచ్ఛత్యుభాభ్యామపి**

**మేఘో వర్షతి చేత్పయోధిషు, ఫలం కిం తేన? భూయః ఫలం**

**శుష్యత్సస్యయుతేషు వర్షతి యది క్షేత్రేషు చేద్భాస్కర!**

**( మూలంలో, ఉపకారం అని అర్థం వచ్చే ' మేలు' అన్న పదం వాడాడుగాని, నాకు అది సరి ఐనదని అనిపించలేదు. కనుక, 'దానము' అని భావించాను. కాని, మూలం చెప్పుననే ఉండాలి,అని అనుకొంటే, ' వ్యర్థా విత్తవతః కృతా ఉ ప్యుపకృతి ర్దాతుశ్చ లబ్ధుశ్చ వా, సా దీనస్య కృతా సదోత్తమఫలం యచ్ఛత్యుభాభ్యామపి' అంటే సరిపోతుంది.)**

టీక:

విత్తవతే,కృతం,వితరణం = సంపద ఉన్నవాడికోసం చేసిన దానం, దాతుః,చ,లబ్ధుః,చ,వా, వ్యర్థం = ఇచ్చిన వాడికి గాని,పొందిన వాడికి గాని, నిరుపయోగమే.

యది,దీనేభ్యః,దత్తం = దీనులకొరకు గనుక దానం చేసినట్లైతే, ఉభాభ్యాం,అపి,ఉత్తమ-ఫలం,యచ్ఛతి = (ఇచ్చినవాడికి,పుచ్చుకొన్నవాడికి) ఇద్దరకూ మంచి ఫలితాన్ని ఇస్తుంది.

మేఘః,పయోధిషు,వర్షతి,చేత్,తేన,కిం,ఫలం? = మేఘం, సముద్రాలలో కురిస్తే గనుక, దానివలన ఏమి ఉపయోగం?

శుష్యత్-సస్య-యుతేషు,క్షేత్రేషు,వర్షతి,యది,భూయః,ఫలం = ఎండి పోతున్న పంటలుగల పొలాలలో కురిస్తే గనుక, ఎంతో ఫలితం.

**103. సిరి వలెనేని సింహగుహ చెంత వసించినఁ జాలు సింహముల్**
**కరులవధింపగా నచటఁ గల్గును దంతచయంబు ముత్యముల్**
**హరువుగ నక్క బొక్క కడ నాశ్రయమందిన నేమి గల్గెడుస్**
**గొరిసెలు దూడతోకలునుఁ గొమ్ములు నెమ్ములు గాక భాస్కరా!**

**శా: సింహాగారగుహాశ్రయాత్ ఘనతరశ్రీకామినా యత్నతః,**
**ప్రాప్యాః, సింహహతేభదంతనిచయా ముక్తాశ్చ కుంభచ్యుతాః**
**క్రోష్టుక్ష్మావివరాశ్రయాత్ బహుచిరం కేనాపి కిం లభ్యతే**
**గోవత్సాంఘ్రిఖురాస్థిశృంగదశనవ్రాతం వినా భాస్కర!**

**( పూర్వోత్తరవాక్యార్థపర్యాలోచనేన , అన్యోన్యసమర్థనరాహిత్యాత్ , ఇదం పద్యం అన్యపద్యేభ్యో భిన్నమివ దృశ్యతే.)**

టీక:

ఘనతర-శ్రీ-కామినా = గొప్ప సంపదలను కోరేవాడిచేత,

సింహ-అగార-గుహా-ఆశ్రయాత్,యత్నతః = సింహాల నివాసమైన గుహను ఆశ్రయించటం వలన, ప్రయత్నం కొద్ది,

సింహ-హత-ఇభ-దంత-నిచయాః= సింహాలచేత చంపబడ్డ ఏనుగుల దంతాలు,

కుంభ-చ్యుతాః,ముక్తాః,చ,ప్రాప్యాః = కుంభాలనుండి జారిన ముత్యాలు, దొరుకుతాయి.

క్రోష్టు-క్ష్మా-వివర-ఆశ్రయాత్= నక్కయొక్క నేల బొరియను ఆశ్రయించటం వలన,

గోవత్స-అంఘ్రి-ఖుర-అస్థి-శృంగ-దశన-వ్రాతం,వినా = ఆవు దూడల కాలిగిట్టలు, ఎముకలు,కొమ్ములు,పళ్ళు - ఇవి తప్ప,

బహుచిరం,కేన,అపి,కిం లభ్యతే? =ఎంత పెద్ద కాలానికైనా, ఎవడికిమాత్రం ఏమి దొరకుతుంది?

**104. స్థిరతరధర్మవర్తనఁ బ్రసిద్ధికి నెక్కినవాని నొక్క ము**
**ష్కరు డతినీచవాక్యములఁ గాదని పల్కిన నమ్మహాత్ముడుస్**
**గొరత వహింప డయ్యెడ, నకుంఠితపూర్ణసుధాపయోధిలో**
**నరుగుచుఁ గాకి రెట్ట యిడినందున నేమి కొరంత భాస్కరా!**

**శా: క్షుద్రః కోఽపి సధర్మవర్తనజగద్విఖ్యాతిమంతం జనం**
**వ్యర్థం నిందతి చే న్నికృష్టవచనై, స్తస్యాస్తి న న్యూనతా.**
**యాదోరత్నగృహే నదీనదపతౌ గచ్ఛన్నుపర్యండజో**
**విష్ఠాం ముంచతి చే, దగాధజలధేః కిం క్షీయతే భాస్కర!**

టీక:

కః,అపి,క్షుద్రః = ఎవడైన అల్పుడు,

స-ధర్మ-వర్తన-జగత్-విఖ్యాతిమంతం,జనం = ధర్మంగల నడవడితో లోకంలో పేరుగన్న మనిషిని,

నికృష్ట-వచనైః,నిందతి,చేత్ = నీచపు మాటలతో దూషిస్తే గనుక,

తస్య,న్యూనతా,న,అస్తి =ఆయనకు తక్కువదనం కలుగదు.

యాదస్-రత్న-గృహే,నదీ-నద-పతౌ = జలజంతువులకు రత్నాలకు

నిలయము, అన్ని నదీనదాలకు పతి, ఐన సముద్రంలో

ఉపరి-గచ్ఛన్,అండజః,విష్ఠాం,ముంచతి,చేత్ = పైన పోతూ ఉన్న పక్షి రెట్ట

వేస్తే గనుక,

అగాధ-జలధేః,కిం,క్షీయతే? = అగాధమైన సముద్రానికి ఏమి

తక్కువౌతుంది?

**105.** **స్ఫురతరకీర్తిమంతులగు పుత్రులఁ గాంచినఁగాక మూఢము**

**ష్కరులఁ గనంగఁ దేజములు గల్గవుగా మణికీలితాంగులా**

**భరణము లంగుళంబుల శుభస్థితిఁ బెట్టిన గాక , గాజుటుం**

**గరములు పెట్టినందున వికాసము గల్గునటయ్య భాస్కరా!**

**శా:** **ఔన్నత్యం తముపైతి యస్య మహితాః పుత్రా యశఃశాలినః,**

**మాన్యత్వం నతు తస్య,యస్య తనయా మూఢాత్మనో ముష్కరాః**

**అంగుళ్యాభరణై స్తు రత్నఖచితైః పాణిః పరం శోభతే**

**నాల్పైః కాచమయాంగుళీయకగణై ర్యేగ్యేతరై ర్భాస్కర!**

టీక:

యస్య,పుత్రాః, యశః,శాలినః,మహితాః,తం,ఔన్నత్యం,ఉపైతి = ఎవని

కొడుకులైతే కీర్తిమంతులై పూజితులౌతారో, అతడికి ఔన్నత్యం వస్తుంది.

యస్య,తనయాః,మూఢ-ఆత్మనః,ముష్కరాః,తస్య,తు, మాన్యతా,న = ఎవని కొడుకులైతే మూఢులు,మూర్ఖులునో,వానికి మాత్రం గౌరవం ఉండదు.

రత్న-ఖచితైః,అంగులీ-ఆభరణైః,తు,పాణిః,పరం,శోభతే = రత్నాలు పొదిగిన ఉంగరాలతోనైతే,చేయి బాగా శోభిస్తుంది.

అల్పైః,యోగ్య-ఇతరైః,కాచమయ-అంగుళీయక-గణైః,న = తక్కువ రకానివి, పనికిరానివి,ఐన పెక్కు గాజుటుంగారాలతో శోభించదు.

**106. సేనగ వాంఛితాన్నము భుజింపఁ గలప్పుడు గాక లేనిచో**
**మేనులు డస్సి యుంట నిజమేకద దేహుల, కగ్నిహోత్రుడా**
**నే నిజభోజ్యముల్ గుడుచు నేనియుఁ బుష్టి వహించు లేనినా**
**డూని విభూతిలో నడగి యుండడె తేజము దప్పి భాస్కరా!**

**శా: దేహః పుష్యతి మానుషస్య నితరా మిష్టాన్నభుక్తేః సదా,**
**తేజః స్వల్ప మనశ్నతో, నచ బలం, దేహస్య వృద్ధి ర్న చ;**
**పుష్టోఽగ్ని ర్హవిషేంధనేన సతతం జాజ్వల్యమానో భృశం;**
**నో చేత్, కేవలభస్మరూపమయతే తేజఃక్షయా ద్భాస్కర!**

టీక:

మానుషస్య,దేహః, సదా,నితరాం,ఇష్ట-అన్న-భుక్తేః,పుష్యతి = మనిషి శరీరం, ఎప్పుడూ బాగా కోరిన తిండిని తినటంవలన పెరుగుతుంది.

న-అశ్నతః,మానుషస్య,తేజః,స్వల్పం,బలం,న, చ,దేహస్య,వృద్ధిః,న,చ =
తినని మనిషికి, మెరుగు తక్కువ, బలం ఉండదు,మేని పెరుగుదల ఉండదు.
హవిషా,ఇంధనేన,సతతం,పుష్టః,అగ్నిః,భృశం,జాజ్వల్యమానః = హవిస్సుతో,
పుల్లలతో తెంపులేకుండ పెరిగిన అగ్ని, తెగ భగభగలాడుతుంది.
నో,చేత్,తేజః-క్షయాత్,కేవల-భస్మ-రూపం, అయతే = ( అలా పుష్టం)
కాకపోతే గనుక, తేజస్సు నశించటంతో,వట్టి బూడిద రూపాన్ని పొందుతాడు.

**107.** **హాళినిఁ బుట్టు బుద్ధి తిరమైన విధంబునఁ బెట్టు బుద్ధు లా**
**వేళల కంతె కాని మరి వెన్కకు నిల్వవు. హేమకాంతియె**
**న్నాళులకుండుగాని యొకనాడు పదంపడి సానఁబట్టినస్**
**దాళుక యుండునే యినుప తాటకుఁ జాయలు వోక భాస్కరా!**

**శా:** **నిత్య స్తిష్ఠతి జన్మనా సహ గుణో జాతో నరాణాం, పున-**
**స్తత్కాలీన ఉపై త్యపైతి చ బలా దభ్యాసిత శ్చే త్పరైః,**
**హేమ్నో నైకవిధైశ్చ శాణకషణై ర్నాపైతి వర్ణో నిజః**
**హేమ్నా లిప్త మయః సకృన్నికషణాత్ వ్యక్తం నకిం భాస్కర!**

టీక:

నరాణాం,జన్మనా,సహ,జాతః,గుణః,నిత్యః,తిష్ఠతి = మనుషులకు జన్మతో
పుట్టిన గుణం ఎప్పటికీ స్థిరమై ఉంటుంది.
పునః,పరైః,బలాత్,అభ్యాసితః,చేత్ = మరి, ఇతరులచేత బలవంతంగా

నేర్పించబడ్డదైతే,

తత్-కాలీనః,ఉపైతి,అపైతి,చ = ఆ సమయానికి ఉండేది మాత్రమై, వస్తుంది, పోతుంది గూడ.

హేమ్నః,నైజః,వర్ణః,న-ఏక-విధైః,చ,శాణ-కషణైః,చ,న,అపైతి = బంగారుయొక్క సహజమైన వన్నె, రకరకాల సాన ఒరపిడులకు కూడ పోదు. నిలుస్తుంది.

హేమ్నా.లిప్తం,అయః,సకృత్-నికషణాత్,వ్యక్తం,న,కిం? = బంగరుతో పూత పూయబడ్డ ఇనుము, ఒక సారి ఒరపిడివలననే బయటపడదా!

**108. హీనకులంబునందుఁ జనియించినవారికి సద్గుణంబు లె**
**న్నేనియుఁ గల్గియున్న నొక వేరము జెందకపోదు పద్మముల్**
**భూనుతిఁ గాంచియుం బురదఁ బుట్టుటవల్ల సుధాకరోదయం**
**బైన నసహ్య మొందవె ప్రియంబునఁ జూడగ లేక భాస్కరా!**

**శా: జాతానా మవరేషు జాతిషు గుణాఢ్యానాం జనానాం క్వచిత్**
**చంద్రేఽప్యంక ఇవేక్ష్యతే విధివశా ద్యః కోఽప్యమాన్యో గుణః**
**పూజార్హాణ్యపి, పంకసంభవతయా పద్మాని చంద్రోదయే**
**మ్లాయంతీందు మమిత్ర మున్నతగతిం దృష్ట్వే ర్ష్యయా భాస్కర!**

**(అస్మిన్ పద్యే పూర్వార్థోక్తం వా తస్య ఉత్తరార్థేన కృతం సమర్థనం వా న సుష్ఠు)**

టీక:

అవరేషు,జాతిషు,జాతానాం,గుణాఢ్యానాం,జనానాం,క్వచిత్ = తక్కువ

జాతులలో పుట్టిన గుణవంతులైన వాళ్ళకు, ఒక్కొక్కచోట,
చంద్రే,అపి,ఇంకః,ఇవ = చంద్రుడిలో గూడ మచ్చలాగ,
విధివశాత్,యః,కః,అపి,అ-మాన్యః,గుణః,దృశ్యతే= దైవవశాత్తు, ఏదో ఒక
మెచ్చరాని గుణం ఒకటి కనబడుతుంది.
పద్మాని,పూజా-అర్హాణి,అపి = తామరలు, పూజలకు తగ్గవి ఐనప్పటికీ,
పంక-సంభవతయా = బురదలో పుట్టుక గల కారణం చేత,
చంద్ర-ఉదయే = చంద్రోదయం సమయంలో ( చంద్రుడు పైకి వస్తే),
అమిత్రం,ఇందుం,ఉన్నత-గతిం,దృష్ట్వా,ఈర్ష్యయా,మ్లాయంతి = శత్రువైన
చంద్రుడిని ఉన్నతమైన దశ గలవాడినిగా చూచి, ఈసుతో వాడిపోతాయి.
( అ-మిత్రః= సూర్యుడు కానివాడు, అమిత్రః =శత్రువు.)

**109.** **ఇంచుక సేర్పు చాలక విహీనతఁ జెందిన నా కవిత్వముస్**
**మించు వహించె నీకతన మిక్కిలి, యెట్లనఁ దోలుబొమ్మలస్**
**మంచి వివేకి వానిఁ దెరమాటుననుండి ప్రశస్తరీతి నా**
**డించిన నాడవే జనుల డెందము నింపవె ప్రీతి భాస్కరా!**

**శా:** **కించిద్జ్ఞస్య మమాప్యశక్తవచనో వాక్యాని కావ్యాకృతీ-**
**న్యేవంనామ లసంతి తావకకృపాలేశప్రసారాద్విభో!**
**లోకప్రీతికరం బహి స్తు చలనం పాంచాలికానాం, పరం**
**మూలం సూత్రభృదేవ తత్ర ప్రతిసీరాంతర్హితో భాస్కర!**

టీక:

విభో!భాస్కర!తావక-కృపా-లేశ-ప్రసారాత్ = స్వామీ! భాస్కరా! నీ దయ రవ్వంత ప్రసరించటంతో,

కించిత్-జ్ఞస్య,అ-శక్త-వచసః,మమ,అపి,వాక్యాని = కొంచెమే తెలిసినవాడను, అసమర్ధమైన వాక్కులు గలవాడను, ఐన నా వాక్యాలు కూడ,

ఏవం,కావ్య-ఆకృతీని, లసంతి నామ = ఈ రకంగా కావ్యరూపాల్లై వెలుగుతూ ఉన్నవి.

పాంచాలికానాం,చలనం,బహిః,తు,లోక-ప్రీతి-కరం= చేతబొమ్మలయొక్క కదలిక, బయటకు జనానికి ఆనందం కలిగించేది కావచ్చు గాక!

తత్ర,పరం,మూలం,ప్రతిసీరా-అంతర్హితః,సూత్రభృత్,ఏవ = ఆ విషయంలో పరమాధారం మాత్రం, తెర చాటున కనబడక ఉండి, దారాలు పట్టుకొన్న వాడే ( సూత్రధారుడే).

**110. సిరిగలనాడు లభ్యమగు చిత్తమునందుఁ దలంచినంతనే**
**నరులకు నెట్టి కార్యమయినన్, జతకాదు బహుప్రయత్నముల్**
**జరిపినసైన లేమి యెడ, సత్యము సుమ్మిది, చేతికందు పం**
**డరయగ నోటికందదు గదా యను సామ్యము వోల్కి భాస్కరా!**

**శా: సర్వం వాంఛితమాత్రమేవ లభతే లోకో యదా శ్రీయుతో,**
**దైన్యే నాస్తి తథా, కృతైరపి మహాయత్నై రనేకై ర్ముహుః,**

**లభ్యం హస్తగతం చ యత్ఫల మహో తత్భాగ్యహైన్యాత్ఫలం**

**గంతుం వక్త్ర మపారయత్ కరతలాత్ భ్రశ్యత్ క్వచిద్భాస్కర!**

**( ఇదం పద్యం 1954 తమ వర్షస్య పూర్వముద్రితపుస్తకే నాస్తి. నవీనముద్రితే పుస్తకే విద్యతే. కించ, సారూప్య దృశ్యమానాత్ వైషమ్యాత్, ఇదం పద్యమపి అన్యపద్యేభ్యో భిన్నమివ దృశ్యతే. తతో మన్యే ఇదం కేనాపి యోజిత మస్మిన్నితి. )**

టీక:

యదా,శ్రీయుతః,లోకః = ఎప్పుడైతే సంపద గలవాడో అప్పుడు,మనిషి,

సర్వం,వాంఛిత-మాత్రం,ఏవ,లభతే = ప్రతిదానిని,అకొన్నంతమాత్రాననే పొందుతాడు.

దైన్యే,న-ఏకైః,మహత్-యత్నైః,ముహుః,కృతైః,అపి = దారిద్ర్యంలో, ఎన్నెన్నో పెద్ద ప్రయత్నాలు మళ్ళీ మళ్ళీ చేసినాగూడ,

తథా,న,లభతే = అలా,పొందడు.

లభ్యం,యత్,ఫలం,హస్త-గతం,చ,తత్,ఫలం,అహో! = అందదగ్గద ఏ పండైతే చేతికి కూడ చేరిందో, ఆ ఫలం, ఆశ్చర్యం!

క్వచిత్, భాగ్య-హైన్యాత్,వక్త్రం,గంతుం,అపారయత్ = ఒక్కొక్కసారి, అదృష్టం చాలకపోవటంతో, నోటిని చేరజాలనిదై,

కర-తలాత్,భ్రశ్యత్=చేతినుండి జారిపోతుంది(=జారిపోయేది ఔతుంది).

- *** శ్రీః *** -

## ఉపసంహారః

**ఆంధ్రః కవి ర్మారద వేంకయాఖ్యః**

**దృష్టాంతవత్పద్యశతాధికాన్వితాం**

**చక్రే కృతిం భాస్కరశబ్దలాంఛితాం,**

**తస్యా  మయా ఽయం రచితోఽనువాదః.**

తెలుగు కవి ఐన మారద వెంకయ్య అనే ఆయన, దృష్టాంతాలు ఉన్న,  నూటికి పైబడ్డ, పద్యాలతో 'భాస్కరా' అనే పదాన్ని మకుటలాంఛనంగా గల కావ్యాన్ని వ్రాసాడు. దానికి, నా చేత, ఈ అనువాదం చేయబడింది.

**శాకశరవేదనిధిశశి (1945)**

**శోభకృదాశ్వయుజపరతృతీయాయాం,**

**హూణే శిఖినయనగగన**

నయనే (2023) వర్షే కృతిః సమాప్తేయం        (ఆర్యాగీతి)

శాలివాహన శకం ప్రకారం, 1945 వ ఏట, శోభకృత్ సంవత్సరంలో, ఆశ్వయుజమాసంలో, బహుళతృతీయనాడు ; హూణశకం ప్రకారం 2023 వ సంవత్సరంలోను, (31-10-2023 నాడు)ఈ రచనం పూర్తి ఐంది.

- ***-ఇతి శ్రీః *** -